అనుదినం... జనస్వరం

జగిత్యాల - పెద్దపల్లి

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ ప్రత్యేక సంచిక

08 పేజీలు | ఆదివారం 02 జూన్ 2024 | www.navatelangana.com

పదేండ్ల స్వపరిపాలన... ముందున్న సవాళ్లు..

- 2014 ముందుకంటే మెరుగైన అనేక రంగాలు
- ప్రధానంగా సాగు, తాగునీటి రంగాల రక్షణే ముందున్న ధ్యేయం
- పదేండ్ల పాలనలో మిగిలిన ప్రాజెక్టులనూ పూర్తి చేయాల్సిన అవశ్యం
- మరిన్ని నిధులూ అవసరంగా ఉన్న కరీంనగర్ 'స్మార్ట్'సిటీ
- ఐటీ మరింత వృద్ధిలోకి వస్తేనే.. కరీంనగర్ ఐటీకి మరింత సొబగులు

3లో..

దశాబ్ది వేడుకలకు సర్వం సిద్ధం

- జిల్లాల్లో కలెక్టర్లు, పల్లెల్లో ప్రత్యేకాధికారులతోనే జెండా ఆవిష్కరణలు
- ప్రజాప్రతినిధుల్లేకుండా తొలిసారి అధికారిక కార్యక్రమాలు



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

పది వసంతాల తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలు ముస్తాబయ్యాయి. లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అవతరణ దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించి ఆదివారం (జూన్ 2) ఉదయం జాతీయ జెండాలను ఆవిష్కరించాలని కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. గతేడాది మాదిరిగా కాకుండా ఈసారి ఒక్కరోజులోనే ఆవిర్భావ వేడుకలను ముగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉమ్మడి జిల్లాల్లోని అన్ని కార్యాలయాల్లో ఎలాంటి ఆర్భాటాలు లేకుండానే ఉత్సవాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర సాధన క్రతువులో అసువులు బాసిన అమరవీరులకు తొలుత నివాళి అర్పించనున్నారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొనేలా ఏర్పాటు చేస్తున్నారు. అనంతరం సంబంధిత కలెక్టరేట్‌లో జాతీయ జెండాను కలెక్టర్ ఆవిష్కరించి ప్రసంగించనున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను సింగరేణి పరిధిలోని అన్ని ఏరియాల్లో ఘనంగా నిర్వహించాలని యాజమాన్యం నిర్ణయించింది. ఇందులో భాగంగా అనేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటలకు అన్ని రీజియన్లలో జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు.

ఈసారి నేతల్లేకుండానే...

లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజాప్రతినిధుల ప్రసంగాలు లేకుండానే రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ముగియనున్నాయి. నాలుగు జిల్లాల పరిధిలో కలెక్టర్ల ఆధ్వర్యంలో వేడుకలు జరగనున్నాయి. గ్రామపంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన సాగుతున్న నేపథ్యంలో అన్ని గ్రామాల్లో వారే జాతీయ జెండాలను ఆవిష్కరించనున్నారు. ఒక్కో ప్రత్యేకాధికారికి రెండు, మూడు పంచాయతీలు ఉంటే వారి స్థానంలో పంచాయతీ కార్యదర్శి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయనున్నారు.

అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది

కాంగ్రెస్ పార్టీ ఓదెల మండల అధ్యక్షుడు మూల ప్రేమ్‌సాగర్ రెడ్డి

ప్రభుత్వ పాలనలో అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ కంటే ప్రజలకు పలు సమస్యల్లో న్యాయం చేస్తుందనే నమ్మకంతోనే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించుకున్నారు. అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీ పై నమ్మకం ఉంచి చేతి గుర్తుకు ఓటు వేశారని, ఆ నమ్మకాని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుంటుందని, కాంగ్రెస్ పార్టీ ఓదెల మండల అధ్యక్షుడు మూల ప్రేమ్‌సాగర్ రెడ్డి నవతెలంగాణ విలేఖరితో ముఖాముఖి చర్చలో తెలిపారు.



నవతెలంగాణ విలేఖరి:కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారా?

ప్రేమ్ సాగర్ రెడ్డి: ప్రజా పాలన ద్వారా ప్రతి ఒక్కరు సమస్యలను నేరుగా ప్రభుత్వానికి చెప్పడం ద్వారా సమస్యను పరిష్కరించకోగలుగుతాడు. గత పాలకులతో చూస్తే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి న్యాయం జరుగుతుంది.ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 హామీల్లో గృహజ్యోతి,ఆరోగ్య భీమా, ఉచిత బస్సు ప్రయాణం,ఇందిరమ్మ ఇండ్లు,గ్యాస్ హామీలు అమలు చేస్తాం. ఎన్నికల కోడ్ అనంతరం మహిళలకు 2500 రూపాయలు, ఆగస్టులో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తాం

నవతెలంగాణ విలేఖరి: కాంగ్రెస్ ప్రభుత్వ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు గ్రామీణ ప్రజలకు తీసుకపోడం కోసం ఏ విధంగా కృషి చేస్తున్నారు.

ప్రేమ్ సాగర్ రెడ్డి: ప్రజాపాలనలో 6 గ్యారంటీలను నిరుపేద కుటుంబలకు అందించడం కోసమే,ఈ ప్రజాపాలన ద్వారా దరఖాస్తులు స్వీకరించడమే కాక,గ్రామాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకుల,కార్యకర్తల సహకారంతో గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబానికి సంబంధించిన సమాచారాన్ని తీసుకొని 6 గ్యారంటీలను అందజేస్తున్నాం

నవతెలంగాణ విలేఖరి :మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఏ విధంగా కృషి చేస్తున్నారు?

ప్రేమ్ సాగర్ రెడ్డి : ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడంతో పాటు,ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ,ఎన్నికల సమయంలో గ్రామస్థాయిలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా పథకాలను అందించేలా కృషి చేస్తూ ఎల్లప్పుడూ నాయకులకు,ప్రజలకు అందు బాటులో ఉండే విధంగా చర్యలు చేపడుతున్నాం.

నవతెలంగాణ విలేకరి : ఈ ప్రభుత్వంలోనైనా మండలం చెందుతుందా?

ప్రేమ్ సాగర్ రెడ్డి : ఈ ప్రభుత్వంలో మండల అభివృద్ధి జరుగుతుందని ఆశిస్తున్నాం. మండల అభివృద్ధి చెందడానికి ముఖ్యంగా ఇండ్లు నిర్మాణం చేపట్టాలి. రోడ్లు అభివృద్ధి చేయాలి. పాఠశాలల నిర్మాణం,మంచి నీటి సమస్యలు లేకుండా చూసుకోవడం,మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు మండల కేంద్రంలో అన్ని విధాలుగా సదుపాయాలు ఉండేలా ప్రభుత్వ సంస్థల రూపకల్పన చేపట్టడం, మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాల, కళాశాలలు ఉండేలా ప్రతిపాదన చేశాం.

తెలంగాణ నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించిన తెలంగాణ అమరవీరులకు, ఉద్యమకారులకు ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.

రెవెన్యూ సమస్యలు పరిష్కారిస్తాం

- ప్రజలు దళారులను నమ్మి మోసపోవద్దు..
- తహసీల్దార్ లకావత్ వీర్ సింగ్

నవతెలంగాణ-మల్లాపూర్

ప్రజలు దళాల్లో నమ్మి మోసపోవద్దని ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ లకావత్ వీర్ సింగ్ అన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా నవతెలంగాణతో ముఖముఖీ..

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఎలా కృషి చేస్తారు?

గ్రామాలలో రెవెన్యూ పరమైన సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి తమ దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం. ధరణిలో పోర్టల్‌లో చాలా సమస్యలు పరిష్కారం అయ్యేందుకు అవకాశాలు ఉన్నాయి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ధరణి ఆప్షన్‌లలో 97 సమస్యలను దరఖాస్తు చేసుకోగా రికార్డులను పరిశీలించి పరిష్కరించాం. వీఆర్వోలు లేక పోవడంతో గ్రామాలలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా.?

గ్రామాలలో వీఆర్వోలు లేకపోయినా ప్రజల సమస్యలను గ్రామస్థాయిలోనే ముందుగా గుర్తించి వారి సమస్యను పరిష్కరించేందుకు ఎప్పుడు కృషి చేస్తున్నాం. గ్రామస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేర వేసేందుకు వీఆర్వోలు కృషి చేసేవారు.

ధరణి రిజిస్ట్రేషన్ ఎలా కొనసాగుతుంది.?

ధరణి రిజిస్ట్రేషన్లు నిరంతరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు ఆయా గ్రామాలలో రిజిస్ట్రేషన్ స్లాట్ బుక్ చేసుకోగా, రిజిస్ట్రేషన్ చేశాం. మిగతా కోర్టు కేసులు ఇతర సమస్యలతో పెండింగ్‌లో ఉన్నాయి. రిజిస్ట్రేషన్ అయిన పట్టా పాస్ బుక్ అందుతుంది.

ఇసుక రవాణాకు అనుమతిస్తున్నారా?

మండలంలో ఏ గ్రామంలో అయినా ఇసుక అవసరం ఉన్న ప్రజలు తీసుకెళ్లేందుకు అనుమతి ఇస్తున్న. డీడీలు కట్టకుండా అక్రమంగా ఇసుక రవాణా చేపట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాలలో పర్యవేక్షిస్తున్నాం.

మండలంలో ఎన్ని రేషన్ షాపులు ఉన్నవి?

మండలంలో 37 రేషన్ షాపులు ఉన్నాయి. మండల వ్యాప్తంగా 16 వేల 848 రేషన్ కార్డులు ఉన్నాయి. ప్రతినెల వారి కోట ఆధారంగా బియ్యాన్ని పంపిణీ రేషన్ డీలర్లు చేపడు తున్నారు.



ఆన్‌లైన్‌లో వచ్చే సర్టిఫికెట్లను త్వరగా అందజేస్తున్నారా మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న క్యాస్ట్ ఇన్కమ్ ఇతర సర్టిఫికెట్లను త్వరగా ఇచ్చేందుకు కృషి చేస్తున్నాం. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు వేరు కాకుండా చూస్తున్నాను. రాబోయే రోజులలో మరింత తొందరగా అందించేందుకు కృషి చేస్తాం. ప్రజలకు నిరంతరాయంగా అందుబాటులో ఉంది సేవ చేయడమే నా బాధ్యత.

ఎందరో అమరవీరుల త్యాగ ఫలితం



గట్టు మహేష్ గౌడ్, గుంపుల మాజీ ఉపసర్పంచ్

ఎందరో అమరవీరుల త్యాగం ఫలితం ఈరోజు మనం సాధించుకున్న, అనుభవిస్తున్న తెలంగాణ తెలంగాణ సాధించుకోవడం వల్లనే మన నీళ్లు నియామకాలు నిధులు మన సొంతమయ్యాయి.ఈ సందర్భంగా ప్రజలకు, నాయకులకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు.

కోట్లాది ప్రజల ఆకాంక్ష



ఆకుల మహేందర్, ఓదెల మాజీ సర్పంచ్

కోట్లాది ప్రజల ఆకాంక్ష...లక్షలాది ఉద్యమకారుల పోరాటం ఫలితమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం. ఈ సందర్భంగా ప్రజలకు,నాయకులకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

నాలుగున్నర కోట్ల ప్రజల అకాంక్ష



పడాల రాజు, ఇందుర్తి మాజీ సర్పంచ్

నాలుగున్నర కోట్ల ప్రజల సుందర స్వప్నం ఫలించిన రోజు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఈ సందర్భంగా ప్రజలకు,నాయకులకు ప్రతి ఒక్కరికి రాష్ట్రవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

తెలంగాణ ప్రజల అకాంక్ష నెరవేరిన రోజు



పిట్టల రవికుమార్, మాజీ వైస్ ఎంపీపీ

నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆశల్ని ఆశయాలని నెరవేస్తూ అనితర సాధ్యమైన తెలంగాణ సాధించడంలో ముఖ్య పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమకారులకు,ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

కొట్లాడి సాధించుకున్న రోజు



బోడకుంట శంకర్, మాజీ ఎంపీటీసీ ఓదెల

కోట్లాది ప్రజలు సాధించుకున్న రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం 29వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిన రోజు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఈ సందర్భంగా ప్రజలకు,నాయకులకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు.

ప్రజల అకాంక్ష నెరవేరిన రోజు



అలేటి సంపత్ రెడ్డి, బాయమ్మపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

కోట్లాది మంది ప్రజల ఆకాంక్ష నెరవేరిన తరుణం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు.

నీళ్లు, నియమాకాల కోసం జరిగిన పోరాటం



గుండేటి ఐలయ్య యాదవ్,ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు

నాలుగు కోట్ల ప్రజల ఆశా,శ్వాస మన తెలంగాణ రాష్ట్రం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మా నీళ్ళు మా నిధులు, నియామకాలు వస్తాయని బతుకులు మారుతాయి అని జై తెలంగాణ నినాదంతో ఉద్యమకారుల అందరం కలిసి ఉవ్వెత్తున ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన రోజు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం. ఈ సందర్భంగా ఉద్యమకారులకు ప్రజలకు పేరుపేరునా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు.

ఉద్యమకారుల త్యాగ ఫలితమే తెలంగాణ



కంకణాల భాస్కర్‌రెడ్డి
నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ జనరల్ సెక్రెటరీ

ఎంతోమంది తెలంగాణ అమరవీరుల, ఉద్యమకారుల త్యాగ ఫలితమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం. ఈ సందర్భంగా ఉద్యమకారులకు ప్రజలకు నాయకులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు..

సుపరిపాలన అందించడం లక్ష్యం



మల్యాల మండల ఎంపీపీ అగాంతపు రవళి

మండల ప్రజలకు సుపరిపాలన అందించడం లక్ష్యమని మల్యాల మండల ఎంపీపీ అగాంతపు రవళి అన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో మండలాన్ని మరింతగా తీర్చి దిద్దుతానని అన్నారు.

తెలంగాణ ప్రజల స్వప్నం సాకారమైన రోజు



బండారి శ్రీనివాస్‌ఇందుర్తి యాదవ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు

తెలంగాణ అమరవీరుల, ఉద్యమకారుల ఆశయ సాధనతో తెలంగాణ ప్రజల సుందర స్వప్నం ఫలించిన రోజు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన రోజు సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర యువత దినోత్సవ శుభాకాంక్షలు.

ఉద్యమాలతో రాష్ట్రాన్ని సాధించిన ఘనత తెలంగాణ ప్రజలది



కావటి రాజు యాదవ్,
ఓదెల మండల యాదవ సంఘం అధ్యక్షుడు

బానిస సంఖ్యల నుండి విముక్తి పొంది ఆరు దశాబ్దాల ఉద్యమాలతో స్వరాష్ట్రాన్ని సాధించిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రజలది. ఈ సందర్భంగా ఉద్యమకారులకు ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.



పదేండ్ల స్వపరిపాలన... ముందున్న సవాళ్లు...

తెలంగాణ రాష్ట్ర సాకారమై పదేండ్లు గడించింది. ప్రస్తుతం పదకొండో యేట అడుగు పెడుతోన్న తరుణంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ సర్కారుకు పదేండ్ల ప్రగతిని మరింత కొనసాగిస్తూ మరింత అభివృద్ధిని అందించాల్సిన తరుణమిదే! దశాబ్దాల ఉద్యమాల ఫలితంగా పురుడుపోసుకున్న రాష్ట్రంలో పదేండ్ల కాలంలో జనం మెచ్చిన పాలనకు, కోరిన మార్పును సమన్వయం చేస్తూ సాగించాల్సిన పాలనాలక్ష్యాలు ఇప్పుడున్న సర్కారు ముందున్నవి. ఇన్నేండ్లలో సాగు, తాగునీటిరంగాలు సహా విద్యుత్, విద్య, వైద్య, వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లోని అచీవ్‌మెంట్‌ను కొనసాగిస్తూనే మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యతనూ గుర్తెరగాలి. ఈ నేపథ్యంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ సర్కారు పదేండ్ల రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పురస్కరించకుని నేడు దశాబ్ధి వేడుకలను ఆదివారం నిర్వహిస్తున్న సందర్భంగా 'నవతెలంగాణ' ప్రత్యేక కథనమిదీ...

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

- 2014 ముందుకంటే మెరుగైన అనేక రంగాలు
- ప్రధానంగా సాగు, తాగునీటి రంగాల రక్షణే ముందున్న ధ్యేయం
- పదేండ్ల పాలనలో మిగిలిన ప్రాజెక్టులనూ పూర్తి చేయాల్సిన అవశ్యం
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచే వరి పండించడంలో ఉమ్మడి జిల్లా టాప్
- యేటా రెండు సీజన్లూ కలిపి 12లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం దిగుబడి
- ప్రస్తుతం పలు ఎత్తిపోతల పథకాలు.. ఆగిపోయిన రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టు
- మరిన్ని నిధులూ అవసరంగా ఉన్న కరీంనగర్ 'స్మార్ట్'సిటీ
- అధ్యాత్మిక క్షేత్రాలకూ పదేండ్లుగా హామీలే.. ఆచరణకు అడుగులు వేయాల్సిన తరుణమిదే!
- ఐటీ మరింత వృద్ధిలోకి వస్తేనే.. కరీంనగర్ ఐటీకి మరింత సొబగులు

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం 2014 జూన్ 2న ఏర్పడింది. తొలి సర్కారును బీఆర్ఎస్ చేజిక్కించుకుని పదేండ్లు అప్రహతంగా పాలను కొనసాగించింది. స్థానిక సంస్థలు మొదలుకుని అసెంబ్లీ వరకూ అంతా అధికారాన్ని చేజిక్కిచుకుని ప్రధానంగా సాగు, తాగునీటి రంగాలపై దృష్టిసారించింది. అవేగాకుండా అనేక సంక్షేమాలను తీసుకొచ్చింది. అభివృద్ధి పనులనూ చేపట్టింది. అందులో అన్ని వర్గాల ప్రజలూ తృప్తి చెందక మరింత అభివృద్ధి మార్పును కోరుతూ పదేండ్ల తరువాత కాంగ్రెస్‌కు అధికారాన్ని కట్టబెట్టారు. అయితే మొన్నటి డిసెంబర్‌లోనే కొలువుదీరిన సర్కారు ఈ ఆర్నెళ్ల కాలంలో సగం రోజులూ పార్లమెంట్ ఎన్నికల కోడ్‌తోనే గడిచిపోగా.. అతితక్కువకాలంలో ఆ పార్టీ ఇచ్చిన ఆరుగ్యారంటీల్లో కొన్నింటిని అమలు చేసింది. మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం సహా రూ.500లకే వంటగ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే గృహాలకు ఫ్రీ కరెంటు అమలు చేసింది. మిగిలిన గ్యారంటీల్లో ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా, యువవికాస్, 18ఏండ్లు నిండిన అర్హులైన ప్రతి మహిళకూ నెలకు రూ.2500 ఇవ్వాల్సి ఉంది. ప్రధానంగా బీఆర్ఎస్ ప్రారంభించిన రైతుబంధు పథకాన్ని రైతుభరోసా కింద ఎకరానికి రూ.15వేల పెట్టుబడి ఏడాదికి రెండు సీజన్లకూ ఇవ్వాల్సి ఉంది. వరి పంటకు క్వింటాపై రూ.500బోనస్ అమలు చేయాల్సి ఉంది. ఇక ఆసరా పింఛన్లను రూ.2వేల నుంచి చేయూత పేరుతో రూ.4వేలు పెంచి ఇవ్వాల్సిన తరుణమూ ఉంది.

జిల్లాల ఏర్పాటు.. సౌలభ్యంగా పాలనా పగ్గాలు...

2016 అక్టోబరు 11 నుంచి జిల్లాల విభజన జరిగి ఉమ్మడి కరీంనగర్ కాస్త కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలుగా ఏర్పడ్డాయి.. కొత్త మండలాలు పుట్టుకొచ్చాయి. పరిపాలన ప్రజలకు చేరువవడంతోపాటు సాగునీటి ప్రాజెక్టులు.. పథకాలు నాలుగు జిల్లాల అభివద్ధికి దోహదపడ్డాయి.. సాగు పెరిగింది.. విద్యావకాశాలు పెరిగాయి.. గడిచిన ఈ దశాబ్దకాలంలో ప్రగతిని బేరీజు వేసుకుని పదేళ్ల ప్రణాళికతో అధికార యంత్రాంగం, పాలకులు సాగితేనే మరింత అభివద్ధి, సంక్షేమం సాధ్యమవుతుంది.. ఎన్నో రంగాల్లో అభివద్ధి జరుగుతున్నా.. మరింత ప్రగతి ఉమ్మడి జిల్లావాసుల దరిచేరాల్సి ఉంది.

తక్షణావసరంగా సాగునీటిరంగాల రక్షణ

ప్రస్తుతం కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో గత అనుభవాలు కాళేశ్వరం ప్రాముఖ్యతను గుర్తు చేస్తోంది. అయితే మేడిగడ్డ బ్యారేజీలో కుంగిన పిల్లర్లను వెంటనే బాగు చేసి వచ్చే వానాకాలం నుంచి ఎత్తిపోతలుప్రారంభించాల్సిన అసవరం ఎంతైనా ఉంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎల్లంపల్లి, ఎగువ, మధ్య, దిగువ మానేరు జలాశయాల్లో ఏడాది పొడవునా నీళ్లుంటేనే ఉమ్మడి జిల్లాలో సాగుకు మేలు జరగనుంది. ఈ జలాశయాల మీద ఆధారపడి దాదాపుగా 5వేలకుపైగా పెద్ద చెరువులున్నాయి. వీటిలో నీళ్ల నిండుగా ఉంటేనే వేలాది ఎకరాల ఆయకట్టు సాగవుతుంది. కాకతీయ, వరద కాలువల మరమ్మతులకు దాదాపు రూ.1500 కోట్లు అవసరమని అంచనా. వీటి రూపురేఖల్ని మారిస్తే సజావుగా నీటి ప్రవాహం చివరి పొలం వరకు చేరుతుంది.

పెరిగిన సాగులో ప్రత్యామ్నాయ పంట అవశ్యత...

రాష్ట్రం ఏర్పడ్డ తొలినాళ్లలో కరీంనగర్ జిల్లాలో సాగుకు అవసమైన నీరందక మొత్తం విస్తీర్ణంలో 60శాతం పత్తి పంట పండేది. కాళేశ్వరం ప్రాజెక్టుతో ఎల్ఎమ్‌డి సహా ఇతర రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు సీజన్‌తో సంబంధం లేకుండా అన్ని కాలాల్లోనూ జలకళనే సంతరించుకున్నాయి. ఈ పదేండ్ల కాలంలో ఏకంగా ఏడాదికి రెండు సీజన్లు కలిపి 4లక్షల ఎకరాల్లో సాగైన పంటల విస్తీర్ణం ఏకంగా 6.5లక్షల ఎకరాలకు విస్తరించింది. అందులోనూ పత్తిని వెనకునెట్టి వరి విస్తీర్ణం కూడా అదేస్థాయిలో పెరిగింది. వానాకాలం, యాసంగి కలిపి 2014లో 3లక్షల ఎకరాల్లో వరి సాగైతే.. ఏయేటికాయేడు పెరుగుతూ ఏకంగా ఏడాది మొత్తంలో 5.5లక్షల ఎకరాల్లో వరి పండిస్తున్నారు. రెండు సీజన్లు కలిపి 12లక్షల మెట్రిక్‌టన్నుల దిగుబడిని సాధిస్తున్నారు. ఈ సక్సెస్‌ను కాపాడుకుంటూనే మరింత సాగునీటి వనరులు అందించి ధాన్యం దిగుబడిలో మళ్లీ పంజాబ్‌ను తలదన్నే స్థితికి తేవాల్సిన లక్ష్యమూ ఇప్పటి సర్కారు ముందుందని చెప్పవచ్చు. అయితే ప్రత్యామ్నాయ పంటల మాట పదేండ్లలో బీఆర్ఎస్ ఎన్నడూ లేవనెత్తలేదు. సరికదా.. ఇతర పంటల సాగుకుగానీ, వాటి ప్రోత్సాహమూ చేపట్టలేదు. ఒకప్పుడు పండిన పప్పుదినుసులు, కూరగాయల సాగును అయినా పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఉమ్మడి జిల్లాలో ముందున్న అభివృద్ధి సవాళ్లు...

– కరీంనగర్ స్మార్ట్‌సిటీగా నాలుగేండ్లలోనే రూపురేఖలన్నీ మార్చుకుని సుందరీకరణ దిశగా అడుగులువేసిన ఈ నగరంలో ఇంకా పూర్తి చేయాల్సిన తుది పనులూ మిగిలే ఉన్నాయి. కనీసం మరో రూ.వందకోట్ల పనులు పూర్తికావాల్సి ఉంది.

– రూ.410కోట్లతో చేపట్టిన ప్రపంచస్థాయి మానేరురివర్ ఫ్రంట్ ఇప్పుడు ఆగిపోయింది. రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టులోని ఒక్క కేబుల్‌బ్రిడ్జి మాత్రమే రూ.215కోట్ల వ్యయంతో పూర్తయి అందుబాటులోకి వచ్చింది. కేవలం రివర్‌ఫ్రంట్ పనుల్లో మానేరు నదికి ఇరువైపులా రిటైనింగ్ వాల్ పనుల వద్దనే నిలిచిపోయింది. మిగిలిన పనులు పూర్తి చేసి ప్రపంచస్థాయి పర్యటక క్షేత్రంగా తీర్చిదిద్దుతామని బీఆర్ఎస్ చేపట్టిన ఈ ప్రాజెక్టు కరీంనగర్ ప్రజల కలగా మిగిలిపోకుండా పూర్తిచేయాల్సిన అవసరం ఉంది.

– ఎల్ఎమ్‌డి దిగువన ఉన్న ఐటీ టవర్‌లో ఇంకా కంపెనీలు వచ్చేందుకు ఆసక్తిగా లేవు. ప్రస్తుతం ఐటీ రంగాన్ని ద్వితీయశ్రేణి నగరాలకు విస్తరించేలా చర్యలు చేపడితేగానీ కరీంనగర్‌ఐటికి పూర్తిస్థాయిలో పరిపూర్ణత రాని పరిస్థితి నెలకొంది.


– ఏళ్లుగా ఊరిస్తున్న కరీంనగర్- వరంగల్, కరీంనగర్-జగిత్యాల జాతీయ రహదారుల విస్తరణకు రాబోయే రెండేళ్లు కీలకమని చెప్పవచ్చు. దాదాపు రూ.4 వేల కోట్లతో నిర్మిస్తున్న వీటితో కరీంనగర్, జగిత్యాల జిల్లాల్లో రహదారి రూపురేఖలు మారిపోనున్నాయి. ఇక పల్లె, పట్టణాల్లో ప్రస్తుతమున్న రహదారుల నిర్మాణానికి భారీగా నిధులు అవసరం. 107 కి.మీ.ల మేర ఉన్న రాజీవ్ రహదారి జాతీయ రహదారిగా మార్చాలన్న డిమాండ్ నెరవేర్చే దిశగా అడుగులు పడాలి. ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల పరిధిలో దాదాపుగా వెయ్యి కి.మీ.ల మేర బీటీ నిర్మాణం జరిగితేనే మారుమూల గ్రామాలకు రవాణా సౌకర్యాలు మెరుగవుతాయి.



రిటైనింగ్ వాల్ పనుల వరకు ఆగిపోయిన మానేరు రివర్‌ఫ్రంట్ పనులు

గులాబీ కంచుకోటను ఢీకొట్టిన హస్తం

- పదేండ్లలో రెండు పర్యాయాలూ 'కారు' పార్టీ ఎమ్మెల్యేలే!
- 2014, 2018 ఎన్నికల్లో ఒక్క సీటుకే పరిమితమైన కాంగ్రెస్
- మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో 13స్థానాల్లో తొమ్మిదింట విజయం
- ఐదు స్థానాలకే పరిమితమైన బీఆర్ఎస్
- కరీంనగర్ ఎంపీ సీటు తప్ప అసెంబ్లీకి ఇప్పటికీ ఖాతా తెరవని బీజేపీ..
- జూన్ 4న వచ్చే పార్లమెంట్ ఫలితాల్లో ప్రధానపార్టీల భవిత్వం



2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించడం.. ఆవెంటనే వచ్చిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఒక స్థానం మినహా 12సెగ్మెంట్లనూ కైవసం చేసుకుని పదేండ్లపాటు తిరుగులేని పార్టీగా బీఆర్ఎస్ ఎదిగిన పరిణామం చూసిందే. 2018 ఎన్నికల్లోనూ అదే ఒరవడిని కొనసాగిస్తూ మళ్లీ 12సీట్లను కైవసం చేసుకున్న తీరూ తెలిసిందే. ఈ పదేండ్లూ ఏకచక్రాధిపత్యంగా పాలన సాగించిన బీఆర్ఎస్‌ను గద్దెదింపడమేగాకుండా ఆ పార్టీకి కంచుకోటలా ఉమ్మడి జిల్లాలో తొమ్మింట గెలిచిన 'హస్తం' హవాను కొనగించడం తెలిసిందే. పదేండ్ల రాష్ట్ర ఆవిర్భావ కాలంలో ఉమ్మడి జిల్లాలో మారిన పొలిటికల్ జర్నీపై 'నవతెలంగాణ' ప్రత్యేక కథనం...

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

అది 2014 అసెంబ్లీ ఎన్నికలు... రాష్ట్రం సిద్ధించి కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య బీకరంగానే సాగిన ఎన్నికల పోరది. ఆ సమయంలో రాష్ట్ర ఏర్పాటు కోసం అలుపెరగని పోరాటం చేసిన బీఆర్ఎస్ పార్టీని ప్రజలు అక్కున చేరుకున్నారు. ఏకంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 13 అసెంబ్లీ స్థానాల్లో ఒక్క జగిత్యాల మినహా మిగిలిన కరీంనగర్, మానకొండూర్, హుజూరాబాద్, హుస్నాబాద్, చొప్పదండి, సిరిసిల్ల, వేములవాడ,కోరుట్ల, ధర్మపురి, రామగుండం, మంథని, పెద్దపల్లి స్థానాలను కారుపార్టీయే గెలుచుకుంది. ఆ సమయంలో ఒకే ఒక్కడు జగిత్యాల నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా జీవన్‌రెడ్డి ప్రతిపక్షంలో కూర్చున్నారు. తరువాత వచ్చిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అన్ని జిల్లా పరిషత్‌లు, మండల పరిషత్‌లను బీఆర్ఎస్ పార్టీయే కైవసం చేసుకుంది. ఇక కరీంనగర్, రామగుండం కార్పొరేషన్లు సహా 13 మున్సిపాలిటీల చైర్మెన్లు పదవులూ దక్కించుకుని ఏలింది. ఆ ఒరవడినే కొనసాగిస్తూ 2018 ఎన్నికల్లోనూ విజయబావుటాను ఎగరవేసింది. అయితే ఈ ఎన్నికల్లో జీవన్‌రెడ్డి జగిత్యాల నుంచి ఓడిపోయి బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ గెలవగా.. మంథనిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పుట్టమధుకర్ ఓటమిపాలైన అక్కడ హాట్రిక్ ఎమ్మెల్యేగా పేరున్న దుద్దిళ్ల శ్రీధర్‌బాబుగెలిచారు. తరువాతి ఐదేండ్ల కాలంలోనూ స్థానిక సంస్థల్లో బీఆర్ఎస్ పార్టీయే పాగా వేసి మొత్తంగా పదేండ్లు అప్రహతంగా పాలనను కొసాగించింది.

మొన్నటిఎన్నికల్లో బీఆర్ఎస్ కంచుకోటకు బీళ్లు...


రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా ఉన్న ఉత్తరతెలంగాణలోనే ఆ పార్టీ ఓటమిపాలై బీటలు వారేలా చేసింది. ఏకంగా ఉమ్మడి జిల్లాల్లో ఇదివరకు 12స్థానాల్లో రెండుసార్లూ గెలుస్తూ వచ్చిన బీఆర్ఎస్ పార్టీకి కరీంనగర్, హుజూరాబాద్, సిరిసిల్ల, జగిత్యాల, కోరుట్ల స్థానాలు మాత్రం పదిలమై దక్కించుకోగా.. మిగిలిన మానకొండూర్, హుస్నాబాద్, చొప్పదండి, వేములవాడ, ధర్మపురి, పెద్దపల్లి, మంథని, రామగుండం సెగ్మెంట్లలో కాంగ్రెస్ జెండా ఎగిరింది. అందులోనూ పెద్దపల్లి పార్లమెంట్ పరిధి విషయానికొస్తే ఉమ్మడి జిల్లా పరిధిలోని పెద్దపల్లి, మంథని, రామగుండం, ధర్మపురి సహా పక్కనున్న మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్‌లోనూ హస్తం పార్టీయే విజయకేతనం ఎగరవేసింది.అయితే రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి అంతకు ముందుకూడా ఇక్కడి అసెంబ్లీ ఎన్నికల్లో ఏ ఒక్కస్థానంలోనూ బీజేపీ ఖాతా తెరవలేకపోయింది. అయితే 2019 పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం కరీంనగర్, నిజామాబాద్ స్థానాలను తన ఖాతాలో వేసుకుంది.

అసెంబ్లీ ఓటమితో కారుదిగుతూ.. కాంగ్రెస్‌లో చేరుతూ...

గతేడాది డిసెంబర్ 3న వెలువడ్డ అసెంబ్లీ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి రాష్ట్రంలో అధికారం చేపట్టగానే ఈ పదేండ్ల కాలంలో పెద్దఎత్తున బీఆర్ఎస్ చేరిన స్థానిక సంస్థల నేతలఘనమంతా ఒక్కొక్కరుగా పార్టీ వీడటం ప్రారంభించారు. ఏకంగా ఆయా స్థానిక సంస్థల్లో అవిశ్వాసతీర్మానాలు పెడుతూ కాంగ్రెస్ నేతలను చైర్మెన్లుగా చేస్తున్న పరిస్థితికి వచ్చింది. ఇదే క్రమంలో వచ్చిన పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలోనూ అటు బీఆర్ఎస్, ఇటు బీజేపీ నుంచి పెద్దఎత్తున కాంగ్రెస్‌లోకి వలసలు పెరిగాయి. ప్రస్తుతం మే 13న పోలింగ్ ముగిసిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు ఈనెల 4న వెలువడనున్నాయి. ఆ ఫలితాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ భవిత్వం తేలిపోనుంది. ఈ క్రమంలో పార్టీలు వీడుతూ ఏ పార్టీలో చేరాలనే ఊగిసలాటలో ఉన్న ద్వితీయ శ్రేణి నేతలంతా రేపటి ఫలితాల అనంతరం ఓ నిర్ణయానికి రాబోనున్నారు.


జగిత్యాల జిల్లా ప్రజలకు,
ప్రజాప్రతినిధులకు, అధికారులకు,
మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు...
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి
జగిత్యాల


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
జగిత్యాల జిల్లా ప్రజలకు,
అధికారులకు, నాయకులకు,
మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు...
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
Telangana Formation Day
మీ శ్రేయోభిలాషి
రాయికల్
జగిత్యాల జిల్లా


మేడిపల్లి మండల ప్రజలకు,
అధికారులకు, ప్రజాప్రతినిధులకు
మిత్రులకు, శ్రేయోభిలాషులకు...
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
Telangana Formation Day
తహసీల్దార్ కార్యాలయం
మేడిపల్లి
జగిత్యాల జిల్లా


మంథని ప్రజలకు,
ప్రజాప్రతినిధులకు, అధికారులకు,
మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు...
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
నక్క నాగేంద్ర-శంకర్
5వ వార్డు కౌన్సిలర్ - కూచిరాజ్‌పల్లి
మంథని, పెద్దపల్లి జిల్లా


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
కథలాపూర్ మండల ప్రజలకు,
అధికారులకు, నాయకులకు,
మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు...
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
Telangana Formation Day
మండల పరిషత్ కార్యాలయం
మం॥ కథలాపూర్, జగిత్యాల జిల్లా



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
జగిత్యాల జిల్లా ప్రజలకు,
అధికారులకు, నాయకులకు,
మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు...
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
Telangana Formation Day
మీ శ్రేయోభిలాషి
పెగడపల్లి
జగిత్యాల జిల్లా



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
జగిత్యాల జిల్లా ప్రజలకు,
అధికారులకు, నాయకులకు,
మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు...
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
Telangana Formation Day
నవత ఫెర్టిలైజర్స్
గొల్లపల్లి, జగిత్యాల జిల్లా


మంథని మండల ప్రజలకు, అధికారులకు,
ప్రజాప్రతినిధులకు, నాయకులకు,
రైతులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు...
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
పాశం ఓదెలు యాదవ్
తాజా మాజీ సర్పంచ్-రాజాపూర్
మం॥ రామగిరి, పెద్దపల్లి జిల్లా


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
జగిత్యాల జిల్లా ప్రజలకు,
అధికారులకు, నాయకులకు,
మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు...
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
Telangana Formation Day
మీ శ్రేయోభిలాషి
జగిత్యాల


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
జగిత్యాల జిల్లా ప్రజలకు,
అధికారులకు, నాయకులకు,
మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు...
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
Telangana Formation Day
మీ శ్రేయోభిలాషి
మల్యాల
జగిత్యాల జిల్లా


మేడిపల్లి, భీమారం మండలాల ప్రజలకు,
అధికారులకు, ప్రజాప్రతినిధులకు
మిత్రులకు, శ్రేయోభిలాషులకు...
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
Telangana Formation Day
మండల కారోబార్ అసోసియేషన్
మేడిపల్లి, భీమారం
జగిత్యాల జిల్లా


ఓదెల మండల ప్రజలకు,
ప్రజాప్రతినిధులకు, అధికారులకు,
మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు...
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
పిట్టల రవికుమార్
మాజీ వైస్ ఎంపీపీ-ఓదెల
పెద్దపల్లి జిల్లా


పోలీసుల అరెస్టును అడ్డుకుంటున్న విద్యార్థి సంఘం నాయకులు

ఉద్యమ స్మృతులు.. చెదరని జ్ఞాపకాలు

అందరి నినాదం ఒక్కటై.. తెలంగాణ కోసం ఏకమై

పారిశ్రామిక ప్రాంతంలో హోరుగా ప్రత్యేక పోరాటం


తెలంగాణ పోరాటంలో మేము సైతం అంటున్న చిన్నారులు

ఆంధ్రాపాలనలో తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరుగుతోందని, తెలుగు భాషా ప్రాతిపదికన ఈ ప్రాంతాన్ని ఆంధ్రాప్రాంతంతో కలిపి మా గొంతు కోషారనే నినాదంతో 1969లో మొదలైన ఈ ఉద్యమం తెలంగాణ రాష్ట్ర కల సాకారం మయ్యేలా 2014 వరకు కొనసాగింది. చిన్నపిల్లాడి నుంచి పండు ముసలివాడి వరకు ఉద్యోగులు, యువకులు, మహిళలు, సబ్బండ వర్గాల ప్రజలంతా ఒక్కటే నినాదం ఎత్తుకుని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే అంతిమ ఆకాంక్ష అన్నట్లుగా వివిధ రూపాల్లో నిరసనలు, ఆందోళన చేపట్టారు. ప్రపంచంలోనే ఆదర్శమంతమైన ఉద్యమాన్ని నిర్మించారు. ఈ పరిస్థితుల్లో 2014 జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తథ్యమైంది. ఈ ప్రాంత ప్రజల కల నెరవేరి నేటి పదేళ్లు అయిన సందర్భంగా నాటి ఉద్యమ స్మృతులను స్మరించుకుంటూ నవతెలంగాణ ప్రత్యేక కథనం..

నవతెలంగాణ, కోల్‌సిటీ :

సింగరేణి కార్మికుల జంగ్..

దేశానికి వెలుగులు పంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న సింగరేణి కార్మికులు తెలంగాణ ఉద్యమంలో కీలకభూమిక పోషించారు. సుమారుగా 60 వేల మంది కార్మికులు విద్యుత్ స్తంభనే లక్ష్యంగా 22 రోజులు సమ్మె చేసి బొగ్గు ఉత్పత్తిని నిలిపివేశారు. దీంతో దేశంలో బొగ్గు నిల్వలు తగ్గి కరెంటు ఉత్పత్తి మనుగడ ప్రమాదంలో పడింది. దీంతో సింగరేణి రూ. 600 కోట్లు, కార్మికులకు రూ. 120 కోట్లు నష్టాలను భరించాల్సి వచ్చింది. కేంద్ర విద్యుత్ సంస్థలు 851 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తిని కోల్పోయాయి. అయినా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత, ప్రాధాన్యం, ఈ ప్రాంత ప్రజల వాంఛ కేంద్ర ప్రభుత్వానికి తెలిసేలా సింగరేణి కార్మికుల తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ముందుకెళ్లారు.

తలొగ్గని విద్యార్థిలోకం..

ఆంధ్ర ప్రాంత వలస దోపిడీ కారణంగా ఉద్యోగ నియామకాలు, విశ్వవిద్యాలయాల సీట్ల కేటాయింపుల్లో తెలంగాణ ప్రాంత యువతకు అన్యాయం జరుగుతోందని విద్యార్థి లోకమంతా ఏకమైంది. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఆమరణ నిరాహార దీక్షలు రోడ్లపై ఆందోళనలు రాస్తారోకోలు చేపట్టి రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను చాటడంలో కీలక పాత్ర పోషించారు. జేఏసీ పిలుపు మేరకు రామగుండం పారిశ్రామిక ప్రాంత విద్యార్థులు తమ పరీక్షలను సైతం కోల్పోయేందుకు సిద్ధపడ్డారు. తెలంగాణ కోసం విద్యా సంవత్సరాన్ని సైతం వదులుకున్నారు. అప్పటి ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇతర ప్రజాప్రతినిధులను అడ్డుకున్నారు. పలు చోట్ల చోటుచేసుకున్న అవాంఛనీయ ఘటనలకు బాధ్యులను చేస్తూ అప్పటి ప్రభుత్వం పలువురు విద్యార్థులపై క్రిమినల్ కేసులు సైతం నమోదు చేసింది.

26 రోజుల జైలు ..

ఎమ్మెల్యే వాహనం దహనం చేసిన కేసులో తెలంగాణ ఉద్యమకారులైన విద్యార్థి సంఘం నేతలు ఐదుగురు కొండపర్తి సంజీవ్ కుమార్, వీరేశం, చొప్పరి శ్రీనివాస్, అరుణ్ కిషోర్, గొర్రె రాజు ను పోలీసులు అరెస్టు చేశారు. 26 రోజుల పాటు జైలులో ఉంచా రు. నేరం ఒప్పు కోవాలని వేధి ంచారు. నానా రకాలుగా హిం సకు గురిచే శారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసి జైలు పాలైనం దుకు వారు దానిని సంతోషంగా అనుభవి ంచిన గొప్ప సందర్భం ఈ తెలంగాణ ఉద్యమం. ప్రత్యేక రాష్ట్ర కల సాకారమైన అనంతరం కూడా పదుల సంఖ్యలో వారు కేసులను ఎదుర్కొని కోర్టుల చుట్టు తిరిగారు.

ఉద్యమాన్ని నడిపించిన మల్లావర్జుల పాట..



ఉత్తర తెలంగాణలోని గోదావరి ప్రాంత గ్రామాలు అనేక విప్లవ ఉద్యమాలకు పురుడుపోశాయి. ఈ నేపథ్యంలో సామాజిక చైతన్యం, విప్లవ గీతలకు ఆదరణ ఎక్కు వ. తెలం గాణ ఉద్యమ సమ యంలో ఈ ప్రాంతానికి దక్కాల్సిన నిధులు, నీళ్లు, నియామకాలలో జరుగుతున్న దోపిడీని ప్రశ్నిస్తూ మల్లావర్జుల సదాశివ రాసిన.. తలాపున పారుతోంది గోదారి.. మన సేను మన సెలుకా ఎడారి పాట ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయడానికి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజల కళ్లకు కట్టినట్లు చూపించడానికి ఎంతో దోహదపడింది. కేసీఆర్ మొట్టమెదటి సారిగా తెలంగాణ ఏర్పాటును కాంక్షిస్తూ జలసౌధలో నిర్వహించిన మొట్టమొదటి సమావేశంలో ఈ పాటను స్ఫూర్తిగా అందరికీ వినిపించారు. ఎన్నో దూందాం సభల వేదికల వద్ద ఈ పాటను పాడుతూ ప్రజలను చైతన్యం చేశారు. రామగుండం మండలంలోని ముర్మురుకు చెందిన సదాశివ టీచర్ గా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను చాటుతూ తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించారు. ఆయన స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర పునః ని ర్మాణంలో ఆయ న కుటుంబ సభ్య లు సైతం భాగ స్వాములయ్యారు.

30 పైగా కేసులు..
9 రోజుల జైలు..



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అన్నివర్గాల ప్రజలు ఉద్యమించిన నేపథ్యంలో రామగుండం ప్రాంతానికి చెందిన కోయ అనితా చౌదరి చాలా ప్రత్యేకం. జేఏసీ నాయకుల నుంచి ఉద్యమ పిలుపు రాగానే ఎలాంటి సందేహాలు, సంకోచాలు లేకుండా, పోలీసుల నిర్బంధాలను లెక్కచేయకుండా ఉద్యమ వేదికల వద్ద ప్రత్యక్షమయ్యేది. రైలు రోకో, ధర్నాలు, ఆందోళనల్లో ముందుండేది. పోలీసులు కేసులకు సైతం భయపడేది కాదు. ఉవ్వేత్తున ఉద్యమం కొనసాగుతున్న కాలంలో గోదావరిఖని ఆర్జీ-1 పరిధిలోని సింగరేణి బొగ్గుగని వద్ద బొగ్గు రవాణా చేసే బెల్ట్ దహనానికి యత్నించారన్న కేసులో పోలీసులు అమెను అరెస్టు చేశారు. ఇలా ఉద్యమం కాలంలో ఆమె పై 30 కేసులు నమోదు అయ్యాయి. అన్ని కేసులకు గాను పలుమార్లు ఆమె 9 రోజుల జైలు జీవితాన్ని గడిపారు. మహిళ ఉద్యమకారిణిగా ఇది తనకు గొప్ప అనుభవమని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కావడమే అంతిమ లక్ష్యంగా పోరాటం చేశామని ఆమె తన ఉద్యమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

ఉద్యమాన్ని నడిపించిన జర్నలిస్టులు..

చైతన్యానికి ప్రతీకలైన జర్నలిస్టులే గోదావరిఖనిలో తెలంగాణ ఉద్యమానికి నాంది పలికారు. తెలంగాణ రాష్ట్ర ప్రాధాన్యం తెలిసి ఈ ప్రాంత విలేకరులు మొదట దీక్ష శిబిరం ఏర్పాటు చేయగా అనంతరం అన్ని పార్టీల నాయకులు జేఏసీని ఏర్పాటు చేసి ఉద్యమించారు. జర్నలిస్టుగా ఎస్.కుమార్ ఆమరణ దీక్ష చేపట్టగా వేల సంఖ్యలో ఈ దీక్షకు మద్దతు ప్రకటించారు. మూడు రోజుల పాటు సాగిన దీక్ష అనంతరం పోలీసులు అరెస్టు చేసి ఈ ఆమరణ దీక్షను భగ్నం చేశారు. మిలియన్ మార్చ్, సాగరహారం, పార్లమెంటు ముట్టడి కార్యక్రమాలను ఎన్నో నిర్భంధాలను ఎదుర్కొని ఈ ప్రాంత జర్నలిస్టులు విజయవంతం చేశారు. ఓసీ గనుల్లో సింగరేణి కార్మికులతో నిర్భందంగా ఆ సంస్థ విధులు నిర్వర్తింపజేస్తుంటే ఆ గనుల మీదకు వెళ్లి ఆ కార్మికుల ఆకాంక్షకు అనుగుణంగా వారందరిని ఉద్యమంలో భాగస్వాములను చేశారు.


రైలు పట్టాలపై వంటావార్పు


రైలు పట్టాలపై పడుకొని నిరసన తెలుపుతున్న లాయర్లు



తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల ఆటాపాట



రైలు పట్టాలపై మహిళల నిరసన

రాష్ట్ర సాధనే తప్ప వేరే లక్ష్యం లేదు

కొండపర్తి సంజీవ్ కుమార్



అప్పటి ఎమ్మెల్యే రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో ఆయనను అడ్డుకోగా ఎమ్మెల్యే వాహనం దహనమైంది. ఈ ఘటనలో పోలీసులు మమ్మల్ని బాధ్యులుగా చేసి ఐదుగురిని జైలుకు పంపించారు. 26 రోజులు జైలు జీవితం గడిపినా ఎక్కడా మేము భయపడలేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తప్ప వేరే లక్ష్యం లేదు అనుకున్నాం. జైలులో తోటి ఖైదీలు కూడా తెలం గాణ ఉద్యమ కారులుగా మమ్మల్ని గౌరవించారు. రాష్ట్రం సిద్ధించింది అనే ఆనందం ఉన్నప్పటికీ తెలంగాణ ఉద్యమకా రులకు తగిన గుర్తింపు దక్కలేదు. ఉద్యమ ద్రోహు లు పదవులు అనుభవించారు. ఉద్యమ కారులను గుర్తించి ఈ ప్రభుత్వం వారిని ఆదుకోవాలి.

మొదటి ఉద్యమ కారుడిని నేనే..

గొర్రె రాజు..



ఎన్టీపీసీ ప్రాంతంలో పోలీసులు అరెస్టు చేసిన మొదటి ఉద్యమ కారుడిని నేనే. ఉద్యమ పునాదులపై ఏర్పడిన ఈ ప్రత్యేక రాష్ట్రంలో గత ప్రభుత్వం ఉద్యమకారులను అన్ని రకాలుగా అణిచివేసింది. ఉద్యమ కారులు అనే పదం వినిపించకుండా చేశాయి. అప్పుడు ఇచ్చిన హామీలైన పెన్షన్, బస్‌పాస్ జారీ అంశాలను విస్మరించాయి. పదేళ్ల పాలనలోని బీఆర్ఎస్ తప్పుడు విధానాలకుగాను ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. బీఆర్ ఎస్ ఇప్పటికైనా క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలపై పోరాటం చేయకపోతే అతి త్వరలోని ఆ పార్టీ మనుగడ కనిపించకుండా పోతుంది. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కారులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఇళ్ల స్థలాలు కేటాయించాలి.

త్రిపుల్ మస్టర్ ఇస్తామన్నా డ్యూటీకి వెళ్లలేదు..

ఆరెపల్లి కృష్ణమూర్తి, రిటైర్డ్ సింగరేణి కార్మికుడు



సింగరేణిలో తెలంగాణ ఉద్యమం ఉధృతంగా కొనసాగుతున్న సందర్భంలో కార్మికులతో బలవంతంగా విధులు నిర్వర్తింపజేసేందుకు సంస్థ ప్రలోభాలకు గురిచేసింది. దానిలో జీడీకే 2 ఇంక్లైన్‌లో మ్యాన్ రైడింగ్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న నాకు త్రిపుల్ మస్టర్ ఇస్తామని సైతం చెప్పారు. కార్మికులు విధులకు హాజరయ్యేందుకు ఇష్టం లేకపోయినా సింగరేణి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక గనుల అధికారులు కార్మికులతో పనిచేయించేందుకు రకరకాలు ప్రయత్నించారు. కొంత మందితో పనిచేస్తే ఆ తరువాత రోజు హాజరుశాతాన్ని పెంచవచ్చు అని అధికారులు భావించినా కార్మికులు చైతన్యమంతంగా ఉద్యమంలో పాల్గొన్నారు.

స్వయం పరిపాలనతో జగిత్యాల అభివృద్ధి

- తొమ్మిదేళ్లలో మారిన రూపురేఖలు
- తీరిన దశాబ్దాల వ్యథలు
- విద్య, వైద్య పరంగా కొత్త పుంతలు
- సాగు విస్తీర్ణం





నవతెలంగాణ- జగిత్యాలటౌన్

సమైక్య రాష్ట్రంలో వెనుకబడిపోయిన జగిత్యాల నియోజకవర్గం, స్వరాష్ట్రంలో అభివృద్ధికి కేరాఫ్‌గా మారింది. స్వయం పాలకుల పరిపాలనతో దశాబ్దాలనాటి కష్టాలు, కన్నీళ్లను దూరం చేసుకొని ప్రగతి సాధించింది. విద్య, వైద్య పరంగా కొత్త పుంతలు తొక్కగా, మెడికల్ కాలేజీ ఏర్పాటుతో వైద్యం మరింత చేరువైంది.

పదేండ్ల వ్యవధిలో జిల్లా కేంద్రంగా ఒక వైపు అభివృద్ధి వెలుగులు విరజిమ్ముతూనే మరో వైపు నియోజకవర్గం సైతం ప్రగతి పథంలో సాగుతున్నది. నియోజకవర్గంలో జగిత్యాల అర్బన్, రూరల్, సారంగాపూర్, రాయికల్, బీర్‌పూర్ మండలాలు ఉండగా రోడ్లు, ఇతర సౌకర్యాలు మెరుగు పడ్డాయి.

జగిత్యాల జిల్లాకు మంజూరైన మెడికల్ కాలేజీతో పాటు సూపర్ స్పెషాలిటీ దవాఖాన సైతం సేవలందిస్తున్నది. వైద్య రంగంతో పాటు, విద్య, వ్యవసాయ రంగాలు బలోపేతమయ్యాయి.

కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత 25 ఎకరాల సువిశాల స్థలంలో 100 కోట్ల వ్యయంతో సమీకృత కలెక్టరేట్‌ను నిర్మించారు. వీటితో పాటు కలెక్టర్ క్యాంపు కార్యాలయం, అదనపు కలెక్టరేట్ భవనాల నిర్మాణాలు పూర్తి చేశారు. 20 ఎకరాల విస్తీర్ణంలో జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం 40 కోట్లతో నిర్మాణం పూర్తి చేశారు.

మున్సిపాలిటీల్లో అభివద్ధి పనులకు విరివిగా నిధులు మంజూరు చేశారు. జగిత్యాల మున్సిపాలిటీలో 50 కోట్లతో రోడ్ల మధ్య డివైడర్లు, చెట్ల పెంపకం, పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ కూడళ్లను అభివద్ధి చేశారు. అలాగే సెంట్రల్ లైటింగ్ పను లు కూడా పూర్తి చేశారు.

మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్న రాయికల్ మండల కేంద్రాన్ని 2018 మున్సిపల్ చట్టం ద్వారా మున్సిపాలిటీగా మార్చివేశారు. మున్సిపల్ కార్యాలయం, రోడ్లు, డివైడర్లు, బైపాస్ రోడ్డు, ఇతర అభివద్ధి పనులు చేశారు.

జిల్లా కేంద్రంలో 550 కోట్లతో మెడికల్ కళాశాల నిర్మాణం ప్రారంభమైంది. దీంతో పాటు జిల్లా దవాఖానలో డయాలసిస్ యూనిట్ ఏర్పాటు చేయడంతో గతంలో ప్రైవేటులో వేలకు వేలు ఖర్చు చేసి కిడ్నీ బాధితులకు ఎంతో మేలు జరుగుతున్నది.

నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో నాలుగు గురుకులాల ఏర్పాటు చేశారు. వీటితో పాటు, ప్రతి మండలంలోనూ మోడల్ స్కూల్ ప్రారంభించారు. జగిత్యాలకు మైనార్టీ బాలికలు, బీసీ బాలుర కళాశాలలు మంజూరయ్యాయి. వీటితో పాటు నియోజకవర్గ పరిధిలో మూడు కస్తూర్బా పాఠశాలలు విద్యనందిస్తున్నాయి. గతంలో మైనార్టీ, బీసీ బాలుర గురుకుల పాఠశాలల్లో పదో తరగతి వరకే బోధన చేయగా, గతేడాది నుంచి వీటిని జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేశారు. మరో మూడు కస్తూర్బాలను కూడా జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేశారు.



శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

మల్లాపూర్ ఎస్ఐ పబ్బ కిరణ్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణ-మల్లాపూర్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మల్లాపూర్ మండల ప్రజలకు ఎస్ఐ పబ్బ కిరణ్‌కుమార్‌గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది దినోత్సవ శుభాకాంక్షలు.



నవతెలంగాణ: భూ సంబంధిత పిటిషన్లను తీసుకుంటున్నారా..?

ఎస్సై: భూ సంబంధించిన సమస్యలు పోలీసు స్టేషన్ పరిష్కరించలేం. అవి కోర్టు పరిధిలోకి వస్తాయి. అందుకే ఫిర్యాదు దారులు కోర్టును ఆశ్రయించాలి.

నవతెలంగాణ: గంజాయి నియంత్రణపై చర్యలు తీసుకున్నారా?

ఎస్సై: గంజాయి నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. ఇటీవల గంజాయిని అమ్మే వారిపై కేసులు నమోదు చేశాం.

నవతెలంగాణ: బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగే వారిపై కేసులు నమోదు చేశారా?

ఎస్ఐ: ప్రతిరోజు బహిరంగ ప్రదేశాలను తనిఖీలు నిర్వహిస్తున్నాం. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేప డుతున్నాం. మద్యం తాగి వాహనం నడిపితే కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటాం.

నవతెలంగాణ: ద్విచక్ర వాహనం మైనర్లు నడు పుతున్నారు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్ఐ: మైనర్లు ద్విచక్ర వాహనాలను నడుపు తున్నట్టు మా దృష్టికి వచ్చింది. మైనర్లకు తల్లి దండ్రులు టెలిఫోన్లు, ద్విచక్ర వాహనాలు ఇవ్వ కూడదు. ఇటీవల జిల్లా ఎస్పీ ఆదేశానుసారం మండలంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాం. అందులో సుమారు పదిమంది లైసెన్సు లేకుండా బండికి నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడపగా, మైనర్లకు ఫైన్ విధించి, వాహనం ఇచ్చిన వారిపై కేసు నమోదు చేశాం. అనంతరం మైనర్లను వారి తల్లిదండ్రులను జగిత్యాల జిల్లా కేంద్రంలో అవ గాహన సదస్సుకు హాజరయ్యేలా చేసాం. మరోసారి పునరావతమైతే కఠిన చర్యలు తీసుకుంటాం.

నవతెలంగాణ: అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకున్నారా?

ఎస్ఐ: గ్రామాల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నాం. గ్రామాల్లో ఎప్పటికప్పుడు పర్యటిస్తున్నాం. ఇసుక రవాణా చేపడితే కఠిన చర్యలు తీసుకుంటాం. అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని తహసీల్దార్ ఎదుట బైండోవరు చేస్తున్నాం.

నవతెలంగాణ: అనుమిత వ్యక్తులను ఎలా గుర్తిస్తున్నారు?

ఎస్ఐ: గ్రామాల్లో ఏదైనా సమస్యలు వాటిల్లుతే 100 సమాచారం అందించాలి. అపరిచిత వ్యక్తులు సంచరించిన స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా పోలీసులకు సమాచారం అందించాలి. బస్టాండ్‌లో వద్ద మహిళలతో విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించిన వారిపై చర్యలు నిఘా కొనసాగుతుంది. గ్రామాలలోని ప్రధాన కోడల వద్ద ప్రతిరోజు సాయంత్రం కానిస్టేబుల్ పర్యవేక్షిస్తున్నారు. ఎటు వంటి ఇబ్బందులు ఏదైనా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.

నవతెలంగాణ: మండలంలో శాంతి భద్రతల ఎలా ఉన్నాయి?

ఎస్ఐ: మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు, మెట్‌పల్లి సీఐ నవీన్ ఆదేశాల మేరకు ప్రతిరోజు గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నం. గ్రామాలలో ఏవరైనా అసాంఘిక కార్యాకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటున్నాం. నాయ్యం కోసం వచ్చిన వారికి అండగా నిలిచి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నాం.

నవతెలంగాణ: పాత నేరస్తులపై నిఘా కొనసాగుతుందా?

ఎస్ఐ :గతంలో నేర చరిత్ర కలిగిన వారిపై ప్రత్యేక నీగా కొనసాగిస్తున్నాం. పాత నేరస్తుల బయోడేటా ప్రత్యేక రిజిస్టర్ ద్వారా ఏర్పాటు చేసి, నేరచరిత్ర కలిగిన వారిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేస్తున్నాం. వారం రోజులకు ఒకసారి లేదా ప్రతి రోజుకు ఒకసారి స్టేషన్‌లో రిజిస్టర్లు సంతకం చేయాలని తెలిపాం. దీని ద్వారా నేర చరిత్ర కలిగిన వారు మార్పు కలిగే అవకాశం ఉంది. వీరిపై ప్రత్యేకంగా ఎప్పుడు కొనసాగుతూనే ఉంది.

నవతెలంగాణ: మండలంలో పేకాట శిబిరాలు కొనసాగుతున్నాయా?

ఎస్ఐ: గోదావరి పరివాహక ప్రాంతాలలో అప్పుడప్పుడు పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుతుంది. ఇటీవల కొంతమంది పేకాట ఆడవారి అరెస్టు చేసి కేసులు నమోదు చేశాం. పేకాటకు దూరంగా ఉండాలని ఆడే వారికి కౌన్సిలింగ్ నిర్వహించాం. డి ద్వారా కొంతైనా మార్పు లభిస్తుందని ఆశిస్తున్నా.

నవతెలంగాణ: ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో అధిక మంది యువత చనిపోతున్నారు ఎందుకు..?

ఎస్ఐ: గ్రామీణ ప్రాంతాలలో యువత ఎక్కువగా ఏ పని లేకుండా చెడు మార్గాల వైపు బానిసలు అవుతున్నారు. ఇంటి దగ్గర తల్లిదండ్రుల పర్యవేక్షణ లేక మద్యం గాంజా సేవించి ద్విచక్ర వాహనాలపై అడ్డు అదుపు లేకుండా ప్రయాణం చేస్తున్నారు. అతివేగంగా ద్విచక్ర వాహనాన్ని నడపడం వలన అదుపుతప్పి పడిపోయి ప్రాణాలు కోల్పోతున్నారు. తల్లిదండ్రులు పిల్లలని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి.

నవతెలంగాణ: .సీసీ కెమెరాలు ఏర్పాటుకు గ్రామాలలో ఎవరైనా ముందుకు వస్తున్నారా?

ఎస్ఐ:గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు ఎన్ఆర్ఐలు ముందుకు రావాలి, ఇప్పటివరకు గ్రామ పెద్దమనుషులు సహకారంతో ఆయా గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసాం. సీసీ కెమెరాల ద్వారా గ్రామాలలో నేరాల నియం త్రణకు సహాయపడుతున్నాయి.

c
m
y
k

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల

తెలంగాణ
రాష్ట్ర అవతరణ దినోత్సవ
ప్రత్యేక సంచిక

08 పేజీలు | ఆదివారం 02 జూన్ 2024 | www.navatelangana.com

దశాబ్ది వేడుకలకు సర్వం సిద్ధం

- జిల్లాల్లో కలెక్టర్లు, పల్లెల్లో ప్రత్యేకాధికారులతోనే జెండా ఆవిష్కరణలు
- ప్రజాప్రతినిధుల్లేకుండా తొలిసారి అధికారిక కార్యక్రమాలు



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

పది వసంతాల తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలు ముస్తాబయ్యాయి. లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అవతరణ దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించి ఆదివారం (జూన్ 2) ఉదయం జాతీయ జెండాలను ఆవిష్కరించాలని కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. గతేడాది మాదిరిగా కాకుండా ఈసారి ఒక్కరోజులోనే ఆవిర్భావ వేడుకలను ముగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉమ్మడి జిల్లాల్లోని అన్ని కార్యాలయాల్లో ఎలాంటి ఆర్భాటాలు లేకుండానే ఉత్సవాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర సాధన క్రతువులో అసువులు బాసిన అమరవీరులకు తొలుత నివాళి అర్పించనున్నారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొనేలా ఏర్పాటు చేస్తున్నారు. అనంతరం సంబంధిత కలెక్టరేట్‌లో జాతీయ జెండాను కలెక్టర్ ఆవిష్కరించి ప్రసంగించనున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను సింగరేణి పరిధిలోని అన్ని ఏరియాల్లో ఘనంగా నిర్వహించాలని యాజమాన్యం నిర్ణయించింది. ఇందులో భాగంగా అనేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటలకు అన్ని రీజియన్లలో జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు.

ఈసారి నేతల్లేకుండానే...

లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజాప్రతినిధుల ప్రసంగాలు లేకుండానే రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ముగియనున్నాయి. నాలుగు జిల్లాల పరిధిలో కలెక్టర్ల ఆధ్వర్యంలో వేడుకలు జరగనున్నాయి. గ్రామపంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన సాగుతున్న నేపథ్యంలో అన్ని గ్రామాల్లో వారే జాతీయ జెండాలను ఆవిష్కరించనున్నారు. ఒక్కో ప్రత్యేకాధికారికి రెండు, మూడు పంచాయతీలు ఉంటే వారి స్థానంలో పంచాయతీ కార్యదర్శి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయనున్నారు.

వినూత్న ఉద్యమకారుడు కొమురయ్య గౌడ్

- రాష్ట్ర సాధన కోసం 150కి పైన నిరసనలు
- విలక్షణ దీక్షలతో ప్రభుత్వాలు, ప్రముఖుల దృష్టికి
- మరణించే వరకు గుర్తించని నమ్ముకున్న పార్టీ
- ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్న గ్రామస్తులు..







నవతెలంగాణ - రుద్రంగి

తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా వినూత్న నిరసనలు, దీక్షలతో తనదైన ముద్రను వేసుకున్నాడు తెలంగాణ రాష్ట్ర వినూత్న ఉద్యమకారులు వెంగళ కొమురయ్య గౌడ్. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన వెంగళ కొమురయ్య గౌడ్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం వినూత్న నిరసనలు దీక్షలతో ప్రభుత్వాల దృష్టికి తెలంగాణ ప్రజల ఆకాంక్షను తీసుకు వెళ్లొచ్చు అని నిరూపించారు.

ఆయన నిరసనలు వినూత్నం:

అరణ్య రోధన:


తెలంగాణ రాష్ట్రం కోసం ప్రజలు చేస్తున్న ఉద్యమాలు నిరసనలు అరణ్య రోధనగా మిగిలిపోతున్నాయనే ఉద్దేశంతో ఉమ్మడి చందుర్తి మండలంలోని అటవీ ప్రాంతంలో అరణ్య రోధన అనే పేరుతో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టాడు.

ఆకాశ దీక్ష పేరుతో నిరాహార దీక్ష:

ఆకాశ దీక్ష పేరుతో చందుర్తి మండలంలోని కట్ట లింగంపేట గ్రామంలో గల మర్రి చెట్టుపై కూర్చొని వినూత్నంగా సుమారు 30రోజులపాటు నిరాహార దీక్షను చేపట్టాడు. దీక్ష అప్పటి పొలిట్ బ్యూరో సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్ దృష్టికి రాగా దీక్షా స్థలానికి వచ్చి మరీ చెట్టుపై ఉన్న కొమురయ్య గౌడ్ దీక్షను విరమింప చేశారు.

చెరువులో దీక్ష:

రుద్రంగి గ్రామంలో గల గంగమ్మ చెరువు (అచ్చయ్య కుంట)లో ట్యూబుపై కూర్చొని నీటిలో మూడు రోజులపాటు నిరాహార దీక్షను కొనసాగించారు.



తాటి చెట్టు పై దీక్ష:

రుద్రంగి గ్రామంలో తాటి చెట్టు పైకి ఎక్కి నిరసన తెలిపారు. ఈ నిరసనను తెలుసుకున్న అధికారులు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కొమురయ్య గౌడ్‌ను దీక్ష విరమింప చేసేందుకు నానా తిప్పలుపడ్డారు.

గోతిలో కూర్చుని నిరసన:-

తెలంగాణ రాష్ట్రం విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని కోరుతూ రుద్రంగి గ్రామంలో కొమురయ్య గౌడ్ గోతి తవ్వుకొని గొంతువరకు పూడ్చుకొని నిరసన తెలిపారు.

తనకు తానే శవ యాత్ర :

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ చేస్తున్న వైఖరికి నిరసనగా తనకు తానే శవయాత్ర నిర్వహించుకొని నిరసన తెలిపి కొమురయ్య గౌడ్ ప్రత్యేకంగా నిలిచారు.

గాడిదపై ఊరేగుతూ నిరసన:

వేములవాడ పట్టణంలో సోనియాగాంధీ వేషధారణలో గాడిదపై తిప్పపూర్ బస్టాండ్ నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు ఊరేగుతూ నిరసన తెలిపారు.

కేసీఆర్‌కు రక్త తిలకం:

హైదరాబాదులోని తెలంగాణ భవన్‌లో చేతిని బ్లేడ్‌తో కోసుకొని టీఆర్ఎస్ అధినేత తెలంగాణ ఉద్యమకారుడు కేసీఆర్‌కు రక్త తిలకం దిద్దారు.

అరగుండు అరమీసంతో నిరసన:

హైదరాబాదులో జరిగిన తెలంగాణ మార్చ్ కార్యక్రమానికి వెళ్తున్న కొమురయ్య గౌడ్‌ను పోలీసులు అడ్డుకోవడంతో అక్కడికక్కడే అరగుండు అర మీసం తీసుకుని నిరసన తెలిపారు.

ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణ సాధన కోసం ఆయన చేపట్టిన నిరసనలు సుమారు 150కి పైన పైనే, దీక్షలు నిరసనలు చేపట్టి ఇటు ప్రభుత్వాల దృష్టికి అటు అధికారుల దృష్టికి తెలంగాణ ఉద్యమాన్ని తనదైన శైలిలో తీసుకువెళ్లారు.

ఇటీవల కొమురయ్య గౌడ్ అనారోగ్యంతో మరణించారు. కుటుంబ సభ్యులు రుద్రంగి గ్రామంలో పెంకుటింట్లో నివాసం ఉంటున్నారు. ఆయనకు ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు కొమురయ్య గౌడ్ తన జీవితమంతా ఉద్యమాలు ప్రజలు అంటూ సమాజం కోసమే పనిచేశారని తాను కోరుకున్న, కలలుగన్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం గడుస్తున్నా నమ్ముకున్న పార్టీ గానీ, ప్రభుత్వం గానీ బతికున్నప్పుడు ఆయనకు గానీ ప్రస్తుతం తమకు ఏవిధంగా ఉపయోగ పడలేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధనలో తనదైన శైలిలో నిరసనలు తెలిపిన కొమురయ్య గౌడ్ కుటుంబాన్ని ప్రస్తుత ప్రభుత్వం గుర్తించి వారికి ఒక పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలి, అలాగే కొమురయ్య కుమారునికి ఉద్యోగం, లేదా ఉపాధి చూపించి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సెస్ సంస్థ రూ.698కోట్ల బకాయి ఉంది..

వినియోగదారుల నుంచి సెస్‌కు రూ.700కోట్లు రావాలి

- టారిఫ్ రేటు రూ.3 చేయాలి
- నవతెలంగాణతో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు ఇంటర్వ్యూ

నవతెలంగాణ - సిరిసిల్ల

దేశంలోనే తెలంగాణ ప్రాంతంలో ఏకైక విద్యుత్ సహకార సంస్థ సిరిసిల్లలో ఉంది. ఈ సంస్థ గతంలో లాభాల బాటలోనే ఉండేది. ప్రస్తుతం నష్టాల బాటలో నడుస్తున్న సెస్‌పై 'నవ తెలంగాణ' సెస్ చైర్మన్ చిక్కాల రామారావుతో ఇంటర్వ్యూ చేసింది. దీంట్లో భాగంగా ఆయన మాట్లాడుతూ గతంలో 2007 నుంచి 2010 వరకు నేను ఈ సెస్ సంస్థకు చైర్మన్‌గా ఉన్న సమయంలో ఎన్పీడీసీఈఎల్‌కు ప్రతినెలా విద్యుత్ బిల్లు చెల్లించడం జరిగింది. ప్రస్తుతం మాత్రం 2020కి సంబంధించిన విద్యుత్ బిల్‌ను ఎన్పీడీసీఈఎల్‌కు చెల్లిస్తున్నాం. సెస్ సంస్థ 698 కోట్లు బకాయి ఉన్నట్లు చూపిస్తున్నారు. కానీ మాకు ప్రభుత్వం నుంచి వినియోగదారుల నుంచి 700కోట్లు రావాల్సి ఉంది. ట్రాన్స్‌కోతో చర్చించి మూడు రూపాయలు టారిఫ్ చేయాలని కోరడం జరుగుతుందని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు నవ తెలంగాణతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడగా వెల్లడించిన వివరాలు....

నవతెలంగాణ: సెస్ పరిధిలో లైన్ లాస్‌ను మీరు ఎలా అధిగమిస్తారు

సెస్ చైర్మన్:లైన్ లాస్ 15నుంచి 20లోపు ఉంది. పది లోపు తీసుకురావడానికి ప్రణాళికలు సిద్ధం చేసాం. వర్క్ ఆర్డర్లు గత పాలకవర్గంకు సంబంధించినవి 2023 జనవరి లో బాధ్యతలు తాము స్వీకరించగా రూ.82 కోట్ల నిధులకు సంబంధించిన వర్క్ ఆర్డర్లు క్లోజ్ చేయలేదు. మా పాలకవర్గం వచ్చిన ఏడాదిలోనే 20కోట్ల వర్క్ ఆర్డర్లను క్లోజ్ చేయడం జరిగింది. వర్క్ ఆర్డర్లు క్లోజ్ చేయకపోవడానికి ప్రధానంగా అప్పటి పాలకవర్గం అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే అని చెప్పవచ్చు. కానీ ఎలాంటి అవకతవకలు మాత్రం జరగలేదు. తాము బాధ్యతలు తీసుకోక ముందు 10 కోట్ల డిమాండ్ మాత్రమే ఉండేది. ఈ ఏడాదిలోనే ఆ డిమాండ్‌ను 20 కోట్లకు తీసుకురావడం జరిగింది. పైలెట్ ప్రాజెక్టుగా తంగళ్ళపల్లి ఇల్లంతకుంట మండలాలను తీసుకోవడం జరిగింది.

నవతెలంగాణ : గతంలో ఎన్పీడీసీఈఎల్‌కు ప్రతి నెలా విద్యుత్తు చార్జి చెల్లించేవారు మీరు ఎందుకు బకాయి ఉన్నారు?

సెస్ చైర్మన్ :ఎన్పీడీసీఈఎల్‌కు సంస్థ రూ.400 కోట్ల బకాయి ఉంది వాస్తవమే. కానీ ఇది గత పాలకవర్గంలో బకాయి బకాయి మాత్రమే. దానికి రూ.298కోట్లు సర్ చార్జ్ వేశారు. రూ.698 కోట్లు బకాయి ఉన్నట్లు చూపిస్తున్నారు. సెస్ సంస్థకు రూ.700 కోట్లు రావాల్సి ఉంది. ట్రాన్స్కోతో చర్చించి టారిఫ్ రేటు రూ.3 చేయాలని కోరాం. విద్యుత్ యూనిట్ ధర పెరగడానికి కారణం ప్రధానంగా 2018లో అప్పటి ఎండి కుట్రపూరితమైన ఆలోచన అని చెప్పవచ్చు. అతను డిస్కంలో కలిపి సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఏర్పాటు చేయాలని ప్రణాళికలు తయారు చేసి తెలంగాణ ఎలక్ట్రిసిటీ నియంత్రణ మండలికి పంపించాడు. గతంలో 90 పైసలకు యూనిట్ విద్యుత్ కొనుగోలు చేసే వారం ఆయన వల్ల ప్రస్తుతం 4.84 పైసలకు యూనిట్ విద్యుత్ కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో 3.96 పైసలు యూనిట్కు పెరిగింది.

నవతెలంగాణ : ఎస్ఎస్ఐ యూనిట్లకు సంబంధించి విద్యుత్ బకాయిలు ఎందుకు వసూలు చేయలేకపోతున్నారు.

సెస్ చైర్మన్ :ఎస్ఎస్ఐ యూనిట్లకు సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోంది. దాంట్లో భాగంగానే వారికి సంబంధించిన బకాయిలు వసూలు చేయడం ఆపేయడం జరిగింది. విద్యుత్ బకాయిలు పెరగడానికి మా పాలకవర్గం వైఫల్యం కాదు గతంలో నేను 2007 నుంచి 2010 వరకు చైర్మన్‌గా ఉన్న సమయంలో ఎన్పీడీసీఈఎల్‌కు అడ్వాన్స్‌గా విద్యుత్ బిల్లులు చెల్లించే వారం మధ్యలో వచ్చిన పాలకవర్గం పూర్తి నిర్లక్ష్యం వహించడంతో విద్యుత్ బకాయలు పెరిగిపోయాయి. ప్రస్తుతం 2020 సంవత్సరానికి సంబంధించిన బిల్లులు కడుతున్నాం. సిరిసిల్ల వేములవాడ ప్రాంతాల్లో విద్యుత్తు చౌర్యంతో పాటు బకాయిలు ఎక్కువగా ఉన్నాయి. విద్యుత్ సిబ్బంది వినియోగదారులతో మాట్లాడుతూ బకాయిలు కట్టించే ప్రయత్నం చేస్తున్నారు. రూ.80 కోట్ల బకాయిలు రావాల్సి ఉంది. ప్రధానంగా సిరిసిల్లలో ఎస్ఎస్ఐ యూనిట్లు కేటగిరి మూడులో ఉండాలి. కానీ కేటగిరి నాలుగులో నడుస్తున్నాయి.

నవతెలంగాణ: సెస్ పరిధిలో విద్యుత్ అంతరాయం బాగా పెరిగిపోయింది.

సెస్ చైర్మన్ :ప్రధానంగా విద్యుత్ వైర్ల కింద హరితహారం మొక్కలు నాటారు. అవి చెట్లుగా పెరిగి విద్యుత్ తీగల తగిలి అనేకసార్లు విద్యుత్ అంతరాయం కలుగుతోంది. ప్రధానంగా 20 ఏళ్ల కింది కండక్టర్లు ఉన్నాయి. వాటిని తొలగించి కొత్తవి వేస్తున్నాం. అండర్ గ్రౌండ్ కేబుల్ వేయడానికి గతంలో ప్రతిపాదనలు వచ్చాయి. ప్రస్తుతం అవి ఆగిపోయాయి. అండర్ గ్రౌండ్ కేబుల్ ఏర్పాటు చేస్తే విద్యుత్ అంతరాయం ఉండదు పాలకవర్గం ఐకమత్యంగా సెస్ అభివృద్ధి కోసం పని చేస్తుంది. కొంతమంది అధికారులు విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిని గాడిలో పెట్టడానికి ప్రయత్నం చేస్తుంది. అయినా వినని వారిపై శాఖాపరమైన చర్యలు తప్ప తప్పడం లేదు.

నవ తెలంగాణ: సెస్ స్టోర్‌కు సంబంధించి స్థలం ప్రభుత్వానికి ఎందుకు ఇచ్చారు.?

సెస్ చైర్మన్ :సెస్ స్టోర్‌కు సంబంధించిన స్థలం అప్పటి పాలకులు ఎలా ప్రభుత్వంకు ఇచ్చారు. నాకు తెలియదు కానీ ప్రస్తుతం సెస్ స్టోర్ కోసం స్థలం అద్దెకు తీసుకోవడం జరిగింది. ప్రతి నెలా రూ.80వేల అద్దె చెల్లించడం జరుగుతుంది. ఇది అదనపు భారంగా మారింది. ప్రస్తుతం ప్రభుత్వానికి ఐదెకరాల భూమి ఇవ్వాలని విన్నపం చేయడం జరిగింది. సెస్ పరిధిలోని రుద్రంగి, వేములవాడ అర్బన్, తంగళ్ళపల్లి, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల్లో 15 గుంటల స్థలం ఇస్తే సెస్ భవనాలు నిర్మాణం చేస్తాం.



ప్రభుత్వ విప్‌తో పాటు వివిధ మండలాల పరిధిలో ఉన్న ఎమ్మెల్యేలను 15 నుంచి 18సబ్ స్టేషన్‌లు అవసరమని చెప్పడం జరిగింది. ఇక వారసత్వ ఉద్యోగాలు మా పాలకవర్గం హయాంలో మరిచిపోవాలి. 2014 నుంచి 2022 నవంబర్ వరకు అక్రమంగా నియామకాలు జరిగాయి. రూల్స్‌కు విరుద్ధంగా వచ్చిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రస్తుతం మాత్రం హెల్పర్ నుంచి ఏఈ వరకు జూనియర్ అసిస్టెంట్ నుంచి జేఏవో వరకు 95శాతం నోటిఫికేషన్ వేసి పారదర్శకంగా నియామకాలు జరుపుతాం ఎవరైనా సెస్ కార్యాలయంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు తీసుకున్న అడిగినా మా దృష్టికి తీసుకురావాలి. ఆలగవర్గం మాత్రం ఉద్యోగాలు ఇవ్వదు గతంలో ఇలా డబ్బులు తీసుకుంటే వాటిని తిరిగి ఇప్పించి తీసుకున్న వారిపై చర్యలు చేపట్టడం జరిగింది అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్ వేయడం జరుగుతుంది.



పదేండ్ల స్వపరిపాలన... ముందున్న సవాళ్లు...

తెలంగాణ రాష్ట్ర సాకారమై పదేండ్లు గడించింది. ప్రస్తుతం పదకొండో యేట అడుగు పెడుతోన్న తరుణంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ సర్కారుకు పదేండ్ల ప్రగతిని మరింత కొనసాగిస్తూ మరింత అభివృద్ధిని అందించాల్సిన తరుణమిదే! దశాబ్దాల ఉద్యమాల ఫలితంగా పురుడుపోసుకున్న రాష్ట్రంలో పదేండ్ల కాలంలో జనం మెచ్చిన పాలనకు, కోరిన మార్పును సమన్వయం చేస్తూ సాగించాల్సిన పాలనాలక్ష్యాలు ఇప్పడున్న సర్కారు ముందున్నవి. ఇన్నేండ్లలో సాగు, తాగునీటిరంగాలు సహా విద్యుత్, విద్య, వైద్య, వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లోని అచీవ్‌మెంట్‌ను కొనసాగిస్తూనే మరింత ముందుకు తీసుకెళాల్సిన బాధ్యతనూ గుర్తెరగాలి. ఈ నేపథ్యంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ సర్కారు పదేండ్ల రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పురస్కరించకుని నేడు దశాబ్ది వేడుకలను ఆదివారం నిర్వహిస్తున్న సందర్భంగా 'నవతెలంగాణ' ప్రత్యేక కథనమిదీ...

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

- 2014 ముందుకంటే మెరుగైన అనేక రంగాలు
- ప్రధానంగా సాగు, తాగునీటి రంగాల రక్షణే ముందున్న ధ్యేయం
- పదేండ్ల పాలనలో మిగిలిన ప్రాజెక్టులనూ పూర్తి చేయాల్సిన అవశ్యం
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచే వరి పండించడంలో ఉమ్మడి జిల్లా టాప్
- యేటా రెండు సీజన్లు కలిపి 12లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం దిగుబడి
- ప్రస్తుతం పలు ఎత్తిపోతల పథకాలు.. ఆగిపోయిన రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టు
- మరిన్ని నిధులూ అవసరంగా ఉన్న కరీంనగర్ 'స్మార్ట్'సిటీ
- అధ్యాత్మిక క్షేత్రాలకూ పదేండ్లుగా హామీలే.. ఆచరణకు అడుగులు వేయాల్సిన తరుణమిదే!
- ఐటీ మరింత వృద్ధిలోకి వస్తేనే.. కరీంనగర్ ఐటీకి మరింత సొబగులు

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం 2014 జూన్ 2న ఏర్పడింది. తొలి సర్కారును బీఆర్ఎస్ చేజిక్కించుకుని పదేండ్లు అప్రహతంగా పాలను కొనసాగించింది. స్థానిక సంస్థలు మొదలుకుని అసెంబ్లీ వరకూ అంతా అధికారాన్ని చేజిక్కిచుకుని ప్రధానంగా సాగు, తాగునీటి రంగాలపై దృష్టిసారించింది. అవేగాకుండా అనేక సంక్షేమాలను తీసుకొచ్చింది. అభివృద్ధి పనులనూ చేపట్టింది. అందులో అన్ని వర్గాల ప్రజలూ తృప్తి చెందక మరింత అభివృద్ధి మార్పును కోరుతూ పదేండ్ల తరువాత కాంగ్రెస్‌కు అధికారాన్ని కట్టబెట్టారు. అయితే మొన్నటి డిసెంబర్‌లోనే కొలువుదీరిన సర్కారు ఈ ఆర్నెళ్ల కాలంలో సగం రోజులూ పార్లమెంట్ ఎన్నికల కోడ్‌తోనే గడిచిపోగా.. అతితక్కువకాలంలో ఆ పార్టీ ఇచ్చిన ఆరుగ్యారంటీల్లో కొన్నింటిని అమలు చేసింది. మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం సహా రూ.500లకే వంటగ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే గృహాలకు ఫ్రీ కరెంటు అమలు చేసింది. మిగిలిన గ్యారంటీల్లో ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా, యువవికాస్, 18ఏండ్లు నిండిన అర్హులైన ప్రతి మహిళకూ నెలకు రూ.2500 ఇవ్వాల్సి ఉంది. ప్రధానంగా బీఆర్ఎస్ ప్రారంభించిన రైతుబంధు పథకాన్ని రైతుభరోసా కింద ఎకరానికి రూ.15వేల పెట్టుబడి ఏడాదికి రెండు సీజన్లకూ ఇవ్వాల్సి ఉంది. వరి పంటకు క్వింటాపై రూ.500బోనస్ అమలు చేయాల్సి ఉంది. ఇక ఆసరా పింఛన్లను రూ.2వేల నుంచి చేయూత పేరుతో రూ.4వేలు పెంచి ఇవ్వాల్సిన తరుణమూ ఉంది.

జిల్లాల ఏర్పాటు.. సౌలభ్యంగా పాలనా పగ్గాలు...

2016 అక్టోబరు 11 నుంచి జిల్లాల విభజన జరిగి ఉమ్మడి కరీంనగర్ కాస్త కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలుగా ఏర్పడ్డాయి.. కొత్త మండలాలు పుట్టుకొచ్చాయి. పరిపాలన ప్రజలకు చేరువవడంతోపాటు సాగునీటి ప్రాజెక్టులు.. పథకాలు నాలుగు జిల్లాల అభివద్ధికి దోహదపడ్డాయి.. సాగు పెరిగింది.. విద్యావకాశాలు పెరిగాయి.. గడిచిన ఈ దశాబ్దకాలంలో ప్రగతిని బేరీజు వేసుకుని పదేళ్ల ప్రణాళికతో అధికార యంత్రాంగం, పాలకులు సాగితేనే మరింత అభివద్ధి, సంక్షేమం సాధ్యమవుతుంది.. ఎన్నో రంగాల్లో అభివద్ధి జరుగుతున్నా.. మరింత ప్రగతి ఉమ్మడి జిల్లావాసుల దరిచేరాల్సి ఉంది.

తక్షణావసరంగా సాగునీటిరంగాల రక్షణ


ప్రస్తుతం కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో గత అనుభవాలు కాళేశ్వరం ప్రాముఖ్యతను గుర్తు చేస్తోంది. అయితే మేడిగడ్డ బ్యారేజీలో కుంగిన పిల్లర్లను వెంటనే బాగు చేసి వచ్చే వానాకాలం నుంచి ఎత్తిపోతలుప్రారంభించాల్సిన అసవరం ఎంతైనా ఉంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎల్లంపల్లి, ఎగువ, మధ్య, దిగువ మానేరు జలాశయాల్లో ఏడాది పొడవునా నీళ్లుంటేనే ఉమ్మడి జిల్లాలో సాగుకు మేలు జరగనుంది. ఈ జలాశయాల మీద ఆధారపడి దాదాపుగా 5వేలకుపైగా పెద్ద చెరువులున్నాయి. వీటిలో నీళ్ల నిండుగా ఉంటేనే వేలాది ఎకరాల ఆయకట్టు సాగవుతుంది. కాకతీయ, వరద కాలువల మరమ్మతులకు దాదాపు రూ.1500 కోట్లు అవసరమని అంచనా. వీటి రూపురేఖల్ని మారిస్తే సజావుగా నీటి ప్రవాహం చివరి పొలం వరకు చేరుతుంది.

పెరిగిన సాగులో ప్రత్యామ్నాయ పంట అవశ్యత...

రాష్ట్రం ఏర్పడ్డ తొలినాళ్లలో కరీంనగర్ జిల్లాలో సాగుకు అవసమైన నీరందక మొత్తం విస్తీర్ణంలో 60శాతం పత్తి పంట పండేది. కాళేశ్వరం ప్రాజెక్టుతో ఎల్ఎమ్‌డి సహా ఇతర రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు సీజన్‌తో సంబంధం లేకుండా అన్ని కాలాల్లోనూ జలకళనే సంతరించుకున్నాయి. ఈ పదేండ్ల కాలంలో ఏకంగా ఏడాదికి రెండు సీజన్లు కలిపి 4లక్షల ఎకరాల్లో సాగైన పంటల విస్తీర్ణం ఏకంగా 6.5లక్షల ఎకరాలకు విస్తరించింది. అందులోనూ పత్తిని వెనకునెట్టి వరి విస్తీర్ణం కూడా అదేస్థాయిలో పెరిగింది. వానాకాలం, యాసంగి కలిపి 2014లో 3లక్షల ఎకరాల్లో వరి సాగైతే.. ఏయేటికాయేడు పెరుగుతూ ఏకంగా ఏడాది మొత్తంలో 5.5లక్షల ఎకరాల్లో వరి పండిస్తున్నారు. రెండు సీజన్లు కలిపి 12లక్షల మెట్రిక్‌టన్నుల దిగుబడిని సాధిస్తున్నారు. ఈ సక్సెస్‌ను కాపాడుకుంటూనే మరింత సాగునీటి వనరులు అందించి ధాన్యం దిగుబడిలో మళ్లీ పంజాబ్‌ను తలదన్నే స్థితికి తేవాల్సిన లక్ష్యమూ ఇప్పటి సర్కారు ముందుందని చెప్పవచ్చు. అయితే ప్రత్యామ్నాయ పంటల మాట పదేండ్లలో బీఆర్ఎస్ ఎన్నడూ లేవనెత్తలేదు. సరికదా.. ఇతర పంటల సాగుకుగానీ, వాటి ప్రోత్సాహమూ చేపట్టలేదు. ఒకప్పుడు పండిన పప్పుదినుసులు, కూరగాయల సాగును అయినా పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఉమ్మడి జిల్లాలో ముందున్న అభివృద్ధి సవాళ్లు...

- కరీంనగర్ స్మార్ట్‌సిటీగా నాలుగేండ్లలోనే రూపురేఖలన్నీ మార్చుకుని సుందరీకరణ దిశగా అడుగులువేసిన ఈ నగరంలో ఇంకా పూర్తి చేయాల్సిన తుది పనులూ మిగిలే ఉన్నాయి. కనీసం మరో రూ.వందకోట్ల పనులు పూర్తికావాల్సి ఉంది.
- రూ.410కోట్లతో చేపట్టిన ప్రపంచస్థాయి మానేరురివర్ ఫ్రంట్ ఇప్పుడు ఆగిపోయింది. రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టులోని ఒక్క కేబుల్‌బ్రిడ్జి మాత్రమే రూ.215కోట్ల వ్యయంతో పూర్తయి అందుబాటులోకి వచ్చింది. కేవలం రివర్‌ఫ్రంట్ పనుల్లో మానేరు నదికి ఇరువైపులా రిటైనింగ్ వాల్ పనుల వద్దనే నిలిచిపోయింది. మిగిలిన పనులు పూర్తి చేసి ప్రపంచస్థాయి పర్యటక క్షేత్రంగా తీర్చిదిద్దుతామని బీఆర్ఎస్ చేపట్టిన ఈ ప్రాజెక్టు కరీంనగర్ ప్రజల కలగా మిగిలిపోకుండా పూర్తిచేయాల్సిన అవసరం ఉంది.
- ఎల్ఎమ్‌డి దిగువన ఉన్న ఐటీ టవర్‌లో ఇంకా కంపెనీలు వచ్చేందుకు ఆసక్తిగా లేవు. ప్రస్తుతం ఐటీ రంగాన్ని ద్వితీయశ్రేణి నగరాలకు విస్తరించేలా చర్యలు చేపడితేగానీ కరీంనగర్ఐటికి పూర్తిస్థాయిలో పరిపూర్ణత రాని పరిస్థితి నెలకొంది.
- ఏళ్లుగా ఊరిస్తున్న కరీంనగర్- వరంగల్, కరీంనగర్-జగిత్యాల జాతీయ రహదారుల విస్తరణకు రాబోయే రెండేళ్లు కీలకమని చెప్పవచ్చు. దాదాపు రూ.4 వేల కోట్లతో నిర్మిస్తున్న వీటితో కరీంనగర్, జగిత్యాల జిల్లాల్లో రహదారి రూపురేఖలు మారిపోనున్నాయి. ఇక పల్లె, పట్టణాల్లో ప్రస్తుతమున్న రహదారుల నిర్మాణానికి భారీగా నిధులు అవసరం. 107 కి.మీ.ల మేర ఉన్న రాజీవ్ రహదారి జాతీయ రహదారిగా మార్చాలన్న డిమాండ్ నెరవేర్చే దిశగా అడుగులు పడాలి. ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల పరిధిలో దాదాపుగా వెయ్యి కి.మీ.ల మేర బీటీ నిర్మాణం జరిగితేనే మారుమూల గ్రామాలకు రవాణా సౌకర్యాలు మెరుగవుతాయి.



రిటైనింగ్ వాల్ పనుల వరకు ఆగిపోయిన మానేరు రివర్‌ఫ్రంట్ పనులు


చందుర్తి మండల ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు...
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
Telangana Formation Day
డా॥ సంపత్
ప్రభుత్వ వైద్యాధికారి-చందుర్తి
రాజన్న సిరిసిల్ల జిల్లా


తంగళ్లపల్లి మండల ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు...
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
మచ్చ శ్రీనివాస్ -తనూజ
కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ యంపిటిసి
మం॥ తంగళ్లపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లా


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
కరీంనగర్ జిల్లా ప్రజలకు, న్యాయవాద మిత్రులకు, అధికారులకు, నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
బిరుదుల ప్రవీణ్ కుమార్
న్యాయవాది
కె.రామ్‌ప్రసాద్ రావు
న్యాయవాది
పడిదెపల్లి సంపత్ కుమార్
న్యాయవాది
మీకు ఏలాంటి లీగల్ సమస్యలు ఉన్న ఈ నెంబరుకు సంప్రదించగలరు. సెల్: 9959840356


వీర్నపల్లి ప్రజలకు, అధికారులకు, నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు...
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
కట్కూరి రాజు
బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు
మం॥ వీర్నపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లా


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
తుడుము రవీందర్
కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు
మం॥ వీర్నపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లా



కరీంనగర్ జిల్లా ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
చేనేత పారిశ్రామికుల సహకార ఉత్పత్తి & విక్రయ సంఘం లి., కొత్తపల్లి
ఊటూరు చేనేత పారిశ్రామికుల సహకార ఉత్పత్తి & విక్రయ సంఘం లి., ఊటూరు


వేములవాడ నియోజకవర్గ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు...
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
దూది శ్రీనివాస్ రెడ్డి
కాంగ్రెస్ పార్టీ నాయకులు
వేములవాడ నియోజకవర్గం



తంగళ్లపల్లి మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు...
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
పూర్మాణి మంజుల-లింగారెడ్డి
జెడ్‌పిటీసి-తంగళ్లపల్లి
రాజన్న సిరిసిల్ల జిల్లా


తంగళ్లపల్లి మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు...
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
జలగం ప్రవీణ్ కుమార్ (టోని)
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు
తంగళ్లపల్లి


సిరిసిల్ల ప్రజలకు, అధికారులకు, నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు...
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
పోచవేణి సత్య ఎల్లయ్య యాదవ్
1వ వార్డు కౌన్సిలర్- సిరిసిల్ల


రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలకు, రైతులకు, అధికారులకు, పాత్రికేయ మిత్రులకు, ప్రజాప్రతినిధులకు మరియు శ్రేయోభిలాషులకు...
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
కత్తెరపాక శ్రీనివాస్
రిపోర్టర్


తంగళ్లపల్లి మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు...
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
మునిగెల రాజు-సింధూజ
యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి
మం॥ తంగళ్లపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లా


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
గన్నేరువరం మండల ప్రజలకు, అధికారులకు, నాయకులకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు...
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
Telangana Formation Day
మీ శ్రేయోభిలాషి
గన్నేరువరం
కరీంనగర్ జిల్లా


సిరిసిల్ల ప్రజలకు, అధికారులకు, నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు...
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
లింగంపల్లి సత్యనారాయణ
9వ వార్డు కౌన్సిలర్- సిరిసిల్ల

పట్టణ అభివృద్ధికి కృషిచేస్తున్నాం

- మౌలిక సదుపాయాల కల్పన
- చొప్పదండి మున్సిపల్ కమిషనర్ కె.నాగరాజు

నవతెలంగాణ - చొప్పదండి

చొప్పదండి మున్సిపాలిటీగా మారినప్పటి నుంచి దినదినాభివృద్ధి చెందుతుంది. చుట్టుపక్కల పలు మండలాలకు వాణిజ్య, వ్యాపార కేంద్రంగా ఉన్న పట్టణంలో ప్రస్తుతం 20వేలకు పైగా జనాభా ఉంది. పట్టణంలో సిబ్బంది 30కి తోడు ఇంకో 20 మంది అవసరం ఉంది. ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ పట్టణ అభివృద్ధికి కృషిచేస్తున్నట్టు చొప్పదండి మున్సిపల్ కమిషనర్ కె.నాగరాజు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పదో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 'నవతెలంగాణ' ముఖాముఖి



నవతెలంగాణ : చొప్పదండి పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు?

మున్సిపల్ కమిషనర్ : పట్టణంలో రూ.33కోట్ల వ్యయంతో సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టాం. మార్కెట్లో వెజ్, నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు 80శాతం పూర్తయ్యాయి.

నవతెలంగాణ : పట్టణంలో ఇంటి పన్ను వసూళ్లు?

మున్సిపల్ కమిషనర్ : మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డులలో ఈ సంవత్సరం రూ.2కోట్లా 10లక్షల పన్నుల వసూలు చేయాల్సి ఉంది. రూ.కోటీ 80లక్షల వరకు ఇంటి పన్ను వసూలు చేశాం. 84శాతం వసూలు అయింది.

నవతెలంగాణ : గుర్తించిన సమస్యలు, పారిశుధ్యం నిర్వహణ?

మున్సిపల్ కమిషనర్ : చొప్పదండి పట్టణంలో డ్రెయినేజీ, శానిటేషన్ పలు సమస్యలను అధిగమించేందుకు కృషి చేస్తున్నాం. మున్సిపాలిటీలో 30 మంది సిబ్బందితో ప్రతినిత్యం పారిశుధ్య పనులను చేస్తుంటారు. పనులకు రెండు ఆటోలు, మూడు ట్రాక్టర్లు వినియోగిస్తున్నాం. పట్టణంలో 20వేలకుపైగా జనాభా ఉంది. ఇంకో 20మంది ఇబ్బంది ఉంటే ఇబ్బంది లేకుండా ఉంటుంది.

నవతెలంగాణ : తాగునీటి సమస్యలు ఉన్నాయా?

మున్సిపల్ కమిషనర్ : పట్టణంలో తాగునీటి సమస్యలు లేవు. మెయిన్ రోడ్ వెంబడి ఉన్న పైప్‌లైన్ సరి చేశాం. మిషన్ భగీరథ నీరు వార్డులకు సరఫరా అవుతున్నది. వేసవిలో తాగునీటి సమస్య లేకుండా ఉండేందుకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, చిల్లవాడ, వెటర్నరీ హాస్పిటల్ వద్ద మూడు బోర్లు వేశాం.

నవతెలంగాణ : అక్రమ లేఅవుట్లు ఏమైనా ఉన్నాయా?

మున్సిపల్ కమిషనర్ : మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటివరకు ఎలాంటి అక్రమ లేఅవుట్ల విషయం తమ దృష్టికి రాలేదు. ఏమైనా ఉంటే గుర్తించి చర్యలు తీసుకుంటాం.

నవతెలంగాణ : సెంట్రల్ లైటింగ్ పనులు ఎప్పుడు పూర్తి చేస్తారు?

మున్సిపల్ కమిషనర్ : 33 కోట్లతో చేపట్టిన సెంట్రల్ లైటింగ్ పనులు బిల్లులు రాకపోవడం వల్ల ఆగాయి. సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపడతాం.

ఉద్యమకారులకు కరువైన సర్కారు భరోసా

- బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ జరగని న్యాయం
- అమలుకు నోచని హామీలు.. ఆవేదనలో ఉద్యమకారులు

నవతెలంగాణ - గంగాధర

తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా కొనసాగిన ఉద్యమంలో భాగస్వాములైన ఉద్యమకారులకు సర్కారు భరోసా కరువైంది. ఎంతోమంది ప్రాణత్యాగాలతో రాష్ట్రం సిద్ధించగా, అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం, ఆనాటి సీఎం కేసీఆర్ హాయాంలోనూ పెద్దగా న్యాయం జరిగిన దాఖలాలు లేవనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామగ్రామాన ఉవ్వెత్తున లేచిన తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది యువకులు భాగస్వాములై లాఠీ దెబ్బలుతిని కేసుల పాలైయ్యారు. నిన్న, మొన్నటి వరకు కోర్టుల చుట్టు తిరిగారు. ఎన్ని ఇబ్బందులైన ఎదుర్కొని ముందుకు సాగిన గ్రామీణ ప్రాంత ఉద్యమకారులకు నాడు చేయూత కరువై, నేడు భరోసా లేక దీనంగా కాలం వెళ్లదీస్తున్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది. 2001లో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఉవ్వెత్తున లేచింది. నీళ్లు, నిధులు, నియామకాల పేరిట రాష్ట్ర సాధన ఉద్యమం సాగగా, రాష్ట్రం సిద్ధిస్తే తమ బిడ్డల బతుకులు బాగుపడతాయని తెలంగాణలోని ప్రజలు రోడ్డెక్కి ధూం ధాం కార్యక్రమాలు, వంటావార్పుతోపాటు అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఇటువంటి ఆందోళన కార్యక్రమాలు ప్రతి ఊళ్లో జరుగగా, గంగాధర మండలంలోనూ రాష్ట్ర సాధన ఉద్యమం ఊపందుకుంది. గులాబీ కండువాలు భుజానేసుకుని ఉద్యమంలో భాగస్వాములైన యువకులు కొందరైతే, స్వచ్ఛందంగా ఉద్యమంలో పాల్గొన్న యువకులు ఎందరో ఉన్నారు. ఊరూరా సాగిన ఉద్యమంలో గర్శకుర్తి, గంగాధర, బూర్గుపల్లి, ఆచంపల్లి, గట్టుభూత్కూర్, కొండన్నపల్లి, వెంకటాయపల్లి, కురిక్యాలతోపాటు ఆయా గ్రామాలకు చెందిన ఎంతో మంది యువకులు చురుకుగా పాల్గొన్నారు. వీరిలో అనేక మందిపై పలు రకాల కేసులు నమోదు కాగా, కోర్టుల చుట్టు తిరిగి తిరిగి వేసారిన తర్వాత కేసులు కొట్టుడుపోయాయి. దీంతో ఉద్యమకారులు ఊపిరి పీల్చుకున్న ఇటువంటి ఉద్యమకారులకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ గుర్తింపు లభించపోగా, ఎటువంటి లబ్ది చేకూరక నిరాశ, నిస్పృహలకు గురౌతున్నారు.



రాష్ట్ర సాధన కోసం నాడు చేపట్టిన ఆందోళన

– ప్రభుత్వంపై ఉద్యమకారుల ఆశలు

గర్శకుర్తి గ్రామంలో తెలంగాణ ఉద్యమ సమయంలో ఫర్నీచర్ ధ్వంసం చేశారనే కారణంతో బీఆర్ఎస్ కండువాలు భుజానేసుకుని ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న 13 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రాష్ట్రం, గ్రామం, తమ బిడ్డలు బాగుపడతారనే ఒకే ఒక కారణంతో వీరంతా గులాబీ జెండాలు పట్టుకుని జై తెలంగాణ అంటూ బందు పిలుపులో భాగస్వాములు అయ్యారు. దీంతో షాపులు మూసివేయని ఓ దుకాణంలోని ఫర్నీచర్ ధ్వంసం చేయగా, కేసు నమోదు అయ్యింది. ఈ కారణంగా సుమారు ఐదేండ్లపాటు 13 మంది కోర్టు చుట్టు తిరిగి తిరిగి వేసారి పోయారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది కాలానికి వీరిపై ఉన్న కేసు కొట్టుడుపోయి ఊపిరి పీల్చుకున్నారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా కేసుల పాలై కోర్టు చుట్టు తిరిగి తీవ్రంగా నష్టపోయిన ఈ 13 మంది ఉద్యమకారులకు నాటి సర్కారు నుండిగాని, నేటి ప్రభుత్వం నుండిగాని పైసా లాభం జరగలేదని ఉద్యమకారులు వాపోయారు. ఆర్థికంగా లేని ఈ ఉద్యమకారులు తమకు ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేసి ఇళ్ల స్థలాలు కేటాయించి ఆదుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వంపై ఆశలు పెట్టుకుని ఎదురు చూస్తున్న తమకు కాంగ్రెస్ ప్రభుత్వమైన న్యాయం చేయాలని కోరారు.

–ఊపిరి ఉన్నంత వరకు ఉద్యమంలో పాల్గొన్నా..

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం మొదలైన నాటి నుండి తుది శ్వాస వదిలే వరకు జై తెలంగాణ అంటూ జెండా పట్టుకుని తిరిగిన ఉద్యమకారుడు చిందం రవీందర్. గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన చిందం రవీందర్ పనులన్నీ పక్కన పెట్టి ఉద్యమంలో పాల్గొన్నాడు. ఉద్యమమే ఊపిరిగా బతికిన రవీందర్ టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి మరణించే వరకు కండువాను వీడలేదు. అయితే అనారోగ్యంతో ఆరేళ్ల క్రితం మరణించగా, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఆ పార్టీ పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వల్ల రవీందర్ కుటుంబం ఆర్థికంగా చితికిపోయింది. అయినా నాటి టీఆర్ఎస్ పాలకులు పట్టించుకోక నేటికి రవీందర్ కుటుంబం ఆర్థికంగా ఎదగలేక అవస్థలు పడుతున్నా పట్టించుకునే దిక్కులేకుండా పోయింది.

–బీఆర్ఎస్ హయాంలో కలిసొచ్చిన నేతలు వీరే

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వల్ల చాలా మంది ఆర్థికంగా నష్టపోగా కొంత మందికి కలిసొచ్చింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పలువురు ఉద్యమకారులకు పదవులు చేజిక్కాయి. ఉద్యమ బాటను ఎంచుకుని పోరు బాట సలిపిన కొందరికి పార్టీలో గుర్తింపు లభించగా, ప్రజల్లోనూ కాస్త ఆదరణ పెరిగింది. దీంతో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బొడిగె శోభ, సుంకె రవిశంకర్‌లు ఏకంగా ఎమ్మెల్యేలుగా ఎన్నికై మాజీలు కాగా, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా ఎన్నిక కాగా, చాలా మందికే నామినేటెట్ పదవులు దక్కాయి. తెలంగాణ రాష్ట్ర సాధన పేరిట 2001లో టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించగా, గులాబీ కండువాలు భుజానేసుకుని రోడ్లపైకి చేరిన ఉద్యమకారులు తక్కువ మందే. అటువంటి ఉద్యమకారులు చాలా మంది ఏదో ఓ పదవిని చేజిక్కించుకున్నారు. కాని గ్రామాల్లో ఉద్యమం పేరిట ఆర్థికంగా నష్టపోయారే తప్ప నేటికి ఎటువంటి పదవులు దక్కకపోగా, నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం ఆసరాగా నిలిచిన దాఖలాలు లేక నేటికి ఏదైన లబ్ది చేకూరకపోతుందా అని ఎదురు చూస్తున్న వారు ఎందరో ఉన్నారు.

ఉద్యమకారులకు సర్కారు అండగా నిలవాలి

-అలువాల శ్రీనివాస్, గర్శకుర్తి, ఉద్యమకారుడు



తెలంగాణ రాష్ట్ర సాధన పోరు బాటలో పాల్గొన్న ఉద్యమకారులకు సర్కారు అండగా నిలవాలి. ఉద్యమంలో తిరగడం వల్ల ఆర్థికంగా నష్టపోయిన తమకు ప్రజల్లో మంచి గుర్తింపుకు ఉంది. ఉద్యమ సమయంలో ఏ పార్టీతో సంబంధం లేకున్నా రాష్ట్ర సాధన కోసం చేపట్టిన ప్రతి ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన్న. తెలంగాణ వస్తదా..సస్తదా..ఎందుకు ఈ ఆందోళనలంటూ తమను ఎందరో ఎగతాళి చేశారు. అవమానాలు, ఛీత్కారాలు ఎదుర్కొన్న తుదకు ప్రత్యేక రాష్ట్రం సిద్ధించింది.

-ఉద్యమకారులకు గుర్తింపేది.?

పెద్దపల్లి జయసింహ, గర్శకుర్తి, ఉద్యమకారుడు



పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఉద్యమకారులకు గుర్తింపు లేకుండా పోయింది. స్వాతంత్ర్య సమరయోధుల తరహాలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడికి పెన్షన్లు, ఇండ్ల స్థలాలు, ఇళ్లు కటించి ఇవ్వాలి. ఉద్యమంలో పాల్గొని కేసుల పాలై జైలుకు వెళ్లి కోర్టుల చుట్టు తిరిగాం. రాష్ట్రం కోసం ఎంతో తిప్పలు పడ్డం. రాష్ట్రం వచ్చిన పదేళ్ల తర్వాత కూడా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరం.

విద్యార్థి దశ నుండి పోరాటాలు

సుమారు 51 కేసులు నమోదు

జెడ్పీటీసీగా డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ సేవలు



కేయూ సమావేశంలో కేసీఆర్, ప్రొఫెసర్ జయశంకర్‌తో డాక్టర్ శ్రీరామ్ శ్యామ్

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ మంచి విద్యావేత్త, ప్రజాసేవే తన లక్ష్యం అంటూ చిన్నప్పటినుండి పేద విద్యార్థులకు, ప్రజలకు తన వంతు సాయం చేసుకుంటూ వస్తున్నారు. గ్రామస్థాయి నుండి యూనివర్సిటీ, రాష్ట్రస్థాయి లీడర్‌గా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమే లక్ష్యం అంటూ వేలాదిమంది విద్యార్థులను ఏకం చేసి ఉద్యమంలో పాల్గొన్నారు. శ్రీరామ్ శ్యామ్‌పై తెలంగాణ ఉద్యమ కాలంలో సుమారు 51 కేసులు నమోదు అయ్యాయి. చాలా సార్లు జైలు జీవితాన్ని అనుభవించారు. 2001 నుండి తెలంగాణ మలిదశ ఉద్యమంలో జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటకు చెందిన ఇంటర్ చదువుతున్న శ్రీరామ్ శ్యామ్ ఆనాడే చురుకుగా పాల్గొన్నారు. 2001లో టిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడిగా, 2003 నుండి 2006 వరకు మండల అధ్యక్షుడిగా పనిచేశారు. 2006నుంచి 2007 వరకు టిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2008లో కాకతీయ యూనివర్సిటీ టీఆర్ఎస్వీ అధ్యక్షుడిగా, 2009 కాకతీయ యూనివర్సిటీ టీఆర్ఎస్వీ ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహించారు. 2009 హుజురాబాద్ సాధారణ ఎన్నికల్లో తెలంగాణ వాదాన్ని విద్యార్థులతో కలిసి గ్రామ గ్రామాన వివరించారు.

2009లో కాకతీయ యూనివర్సిటీలో జేఏసీ కన్వీనర్ గా ఎన్నికయ్యారు. నవంబర్ 29న కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా నవంబర్ 18 జేఏసీ ఏర్పాటు చేసిన విద్యార్థుల సభలో ప్రారంభ ఉపన్యాసం చేశారు. 2009 నవంబర్ 23 అలుగునూర్ క్రాస్ రోడ్డు వద్ద కేసీఆర్‌ను అరెస్టు చేసి ఖమ్మం జైలుకు తరలిస్తున్న సందర్భంలో కేయు రెండవ గేటు వద్ద ధర్నా రాస్తారోకో చేసి కేటీఆర్‌తో సహా అరెస్టు అయ్యారు. 2010 ఫిబ్రవరి 7న కాకతీయ యూనివర్సిటీలో లక్షలాది మంది విద్యార్థులతో పొలికేక సభకు అధ్యక్షునిగా వ్యవహరించారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఇంపీరియల్ గార్డెన్‌లో జరిగిన తొమ్మిదవ వార్షికోత్సవ సభలో తెలంగాణ అమరులు శ్రీకాంతచారి విగ్రహాన్ని హైదరాబాద్ ఎల్బీనగర్ చౌరస్తాలో ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటనను అడ్డుకునే ఘటనలో డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ తీవ్ర గాయాలపాలయ్యారు. 2010లో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఉప ఎన్నికల్లో పాల్గొన్నప్పుడు హుజురాబాద్ నియోజకవర్గంలో బస్సు యాత్రకు నాయకత్వం వహించారు. 2010 డిసెంబర్ 16న వరంగల్‌లో జరిగిన మహాగర్జనకు హుజురాబాద్ నుండి హనుమకొండకు పాదయాత్ర చేశారు. 2011 నుండి తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. 2012 తెలంగాణ జేఏసీ కమిటీలో రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు చేపట్టారు. 2012 అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిని రాయినిగూడెంలో అడ్డుకునే సందర్భంలో ప్రముఖ పాత్ర పోషించడమే కాకుండా సెల్ టవర్ ఎక్కారు. 2013 విద్యార్థులను ఏకంచేసి తెలంగాణ వాదాన్ని గ్రామ గ్రామాన వినిపించేలా కాలేజీ టు విలేజి ప్రోగ్రాములు నిర్వహించారు. 2013లో నారా చంద్రబాబు నాయుడుని పాలకుర్తి సభలో అడ్డుకోవడమే కాకుండా గాయాల పాలయ్యారు. 2019లో జమ్మికుంట జెడ్పీటీసీగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలుపొంది, మండల అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తున్నారు.

ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరే..

- ఉద్యమస్ఫూర్తే ముందుకు నడిపిస్తుంది
- 60ఏండ్లలో చేపట్టని అభివృద్ధి చేశా
- కేసీఆర్ దిశా, నిర్ధేశమే శిరోధార్యం
- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

నవతెలంగాణ - గంగాధర

లాఠీ దెబ్బలు, కేసులు, జైలుకెళ్లడం ఉద్యమకారుడిగా తనకు కొత్తమి కాదు. తెలంగాణ వస్తుందా.. సత్తుందా.. పోలీసోల్ల దెబ్బలెందుకు తింటారంటూ ఎందరో ఎగతాళి చేశారు. అవేమి పట్టించుకోకుండా నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజలతో మమేకమై తెగించి కొట్లాడాం. పోరు సలిపితే పోలీసోల్ల దెబ్బలు, కేసులు తప్పా పోయేదేముందంటూ ముందుకు సాగాం. అదే విజయంగా మారి తెలంగాణ రాష్ట్ర సాధనతో ప్రజల కల సాకారం అయ్యిందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమిస్తే.. నేడు ప్రజా సమస్యలపై పోరు బాట కొనసాగిస్తానంటూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తన ఉద్యమ ప్రస్థానం, ఎమ్మెల్యేగా ఎదిగిన అనేక అంశాలపై మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ 'నవతెలంగాణ' చేసిన ఇంటర్వ్యూలో అనేక విశేషాలు వెల్లడించారు.

నవతెలంగాణ : ఉద్యమకారుడిగా ఎలా గుర్తింపు తెచ్చుకున్నారు ?

సుంకె రవిశంకర్ : ఆంధ్ర పాలకుల కబంధ హస్తాల్లో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడానికి అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టాం. పోలీసుల లాఠీ దెబ్బలు, కేసులకు వెరవకుండా ఉద్యమస్ఫూర్తితో ముందుకు సాగాం. వేళ్లపై లెక్కపెట్టే వ్యక్తులమే గులాబీ కండువాలు భుజానేసుకుని ఉద్యమం చేపట్టిన రోజులవి. తెలంగాణ వస్తుందా ? చస్తుందా ? ఎందుకి ఆందోళనలంటూ ఎందరో ఎగతాళి చేసినా పట్టించుకోక ముందుకు కదిలాం. తాము రగిలించిన ఉద్యమస్ఫూర్తితో ప్రజల్లో చైతన్యం ఏర్పడి ఉవ్వెత్తున ఉద్యమం ఎగిసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం, ప్రజల్లో, పార్టీలో ఉద్యమకారుడిగా మంచి గుర్తింపు లభించింది.

నవతెలంగాణ : మీకు తొలుత పార్టీలో ప్రాధాన్యత ఇచ్చినట్టు లేదే?

సుంకె రవిశంకర్ : నిజమే.. ఉద్యమం ద్వారా పార్టీలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు ఉన్నా తనకంటే ముందు ఓ మహిళగా బొడిగె శోభకు పార్టీ అధిష్టానం తొలి ప్రాధాన్యతను ఇచ్చి అసెంబ్లీ టిక్కెట్టు ఇచ్చింది. తద్వారే రాష్ట్ర ఆవిర్భావంతో తొలి ఎమ్మెల్యేగా శోభ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. నాకు కూడా పార్టీ అధిష్టానం తక్కువ చేయకుండా రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్ష పదవిని కట్టబెట్టింది. ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో అసెంబ్లీ టిక్కెట్టు కేటాయించడం, నేను ఎమ్మెల్యేగా గెలిచారు.

నవతెలంగాణ : ఎమ్మెల్యేగా తోటి ఉద్యమకారులకు ఎటువంటి పదవులు కట్టబెట్టారు, మీరిచ్చిన గౌరవం ఏంటి ?

సుంకె రవిశంకర్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ఉద్యమించిన తోటి సహోదరులకు తగిన పదవులు కల్పించాను. ఏఎంసీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, రైతుబంధు సమితి మండలాధ్యక్షులు, టీఆర్ఎస్ పార్టీ పదవులు కట్టబెట్టాం. ఏది సాధ్యపడితే ఆ పదవిని ఉద్యమకారులకే తొలి ప్రాధాన్యతను ఇస్తూ గౌరవించాం.

నవతెలంగాణ : పార్టీ గుర్తింపు లేక ఎంతో మంది ఉద్యమకారులు నిరాశలో ఉన్నవారిపై?



సుంకె రవిశంకర్ : బీఆర్ఎస్ పార్టే ఉద్యమకారుల పార్టీ. అటువంటప్పుడు ఉద్యమకారులకు పార్టీలో గుర్తింపు లేకపోవడమనే సమస్య లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎందరో ఉద్యమకారులకు పదవులు వచ్చాయి. ఉద్యమంలో అసువులు భాసిన ఉద్యమకారుల కుటుంబ వీధిన పడకుండా ఆయా కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఉద్యమకారులు ఎవ్వరు బాధపడాల్సిన పని లేదు. పార్టీ అధినేత కేసీఆర్ ప్రతి ఉద్యమకారుడి కుటుంబానికి బాసటగా నిలిచేలా ఇప్పటికి ప్రాధాన్యత ఇస్తున్నరు.

నవతెలంగాణ : ప్రభుత్వ మార్పుపై మీ అభిప్రాయం?

సుంకె రవిశంకర్ : ప్రభుత్వ మార్పుతో పదేండ్ల కిందటి సమైక్యా పాలనే మళ్లీ మొదలైంది. అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలుకు నోచకపోగా, నీళ్లు లేక పంటలు పండక మళ్లీ కరువు పరిస్థితులే మొదలైనయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జీవనదిలా ప్రవహించిన వరద కాలువలు వట్టిపోగా, ప్రాజెక్టుల్లో నీళ్లు లేక మళ్లీ కరువు చాయలు కమ్ముకుని ప్రజలు బాధపడే కాలం వచ్చింది.

నవతెలంగాణ : చొప్పదండి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా చేపట్టిన అభివృద్ధి పనులు?

సుంకె రవిశంకర్ : 60ఏండ్ల చరిత్రలో చొప్పదండి నియోజక వర్గంలో ఏ ఎమ్మెల్యే చేపట్టలేని అభివృద్ధి తన హయాంలో జరిగింది. చొప్పదండి నియోజకవర్గంలో సుమారు 1800కోట్ల రూపాయల నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపట్టా. 243కోట్లతో మోతె రిజర్వాయర్ మంజూరు చేయించా. 15 చెక్‌డ్యాంలతో కూడిన ప్రాజెక్టు పనులు పూర్తి అవుతే 30వేల ఎకరాల ఆయకట్టుకు నీరందుతుంది. చొప్పదండి మున్సిపాల్టి పరిధిలో సెంట్రల్ లైటింగ్ సిస్టం, మంచినీటి పథకాలు, రోడ్లతోపాటు పలు రకాల పనులు అభివృద్ధి పనులు చేపట్టడానికి 74 కోట్లు మంజూరు చేయించా. కొండగట్టు అంజన్న సన్నిధిలో సుమారు 50 కోట్ల రూపాయల నిధులతో కొత్తగా కోనేరు నిర్మాణం చేపట్టి నీటి వసతి కల్పించాం. భక్తులకు వసతుల కల్పన, శ్రీఘ్ర దర్శనం, క్యూలైన్ల నిర్మాణాలతోపాటు అనేక రకాల సౌకర్యాలు చేపట్టాం. గర్శకుర్తిలో చేనేత, పవర్ లూమ్స్ కార్మికులు ఆకలి చావులు, ఆత్మహత్యలకు పాల్పడకుండా బతుకమ్మ చీరల ఉత్పత్తులతో ఉపాధి అవకాశాలు మెరుగు పరిచాం. ఇంతకుముందు నియోజకవర్గ ప్రజలు కోర్టు పనులకు వేములవాడకు వెళ్లేవారు, నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే గంగాధరకు మున్సిప్ కోర్టు మంజూరు చేయించాను. ఇవే కాదు.. ఎన్నో రకాల అభివృద్ధి పనులు నా హయాంలో చేపట్టా.

సమస్యలు లేకుండా ప్రత్యేక అధికారుల పాలన

చొప్పదండి మండల పంచాయతీ అధికారి రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ - చొప్పదండి



చొప్పదండి మండలంలో ఏ సమస్యల్లేకుండా ప్రత్యేక అధికారుల పాలన కొనసాగిస్తున్నామని మండల పంచాయతీ అధికారి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. గ్రామాల్లో ఉదయం 8 గంటల నుండి పంచాయతీ సెక్రెటరీతో ఎంపీడీవో నిరంతరం గ్రామాల పర్యవేక్షణ, అన్ని గ్రామాలలో 100శాతం ఇంటి నల్ల పన్నులు వసూలు చేస్తూ, జీతాలు అందిస్తూ, పారిశుధ్య పనుల పర్యవేక్షణ చేస్తున్నామని, తాగునీటి సమస్య లేకుండా నిరంతరం కృషి చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నవతెలంగాణకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎంపీఓ రాజగోపాల్‌రెడ్డి తెలిపారు.

నవతెలంగాణ : మండలంలో ప్రత్యేక అధికారుల పాలన ఎలా ఉంది?

ఎంపీఓ : మండలంలో ఎక్కడా ఏ సమస్య లేకుండా గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగిస్తున్నాం. మండలంలో కాట్నపల్లి, సాంబయ్యపల్లె, భూపాలపట్నం గ్రామాలలో ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహిస్తున్నాను. ఎంపీడీవో ఆర్నకొండ, కొలిమికుంట గ్రామాలలో ప్రత్యేక అధికారిగా సమస్యలను పరిష్కరిస్తున్నం.

నవతెలంగాణ : ఇంటి పన్నుల వసూళ్లు?

ఎంపీఓ : మండలంలో ప్రతి గ్రామంలో ఇంటి పన్ను, నల్ల పన్ను 100శాతం వసూలు చేస్తూ, సిబ్బందికి జీతాలను ఇస్తున్నాం.

నవతెలంగాణ : మండలంలో తాగునీటి సమస్య ఉందా?

ఎంపీఓ : మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికి మిషన్ భగీరథ తాగునీటిని ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా అవుతుంది. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, డీఈ సహకారంతో వేసవిలో నీటి సమస్యను పరిష్కరించాం.

నవతెలంగాణ : పారిశుధ్యం నిర్వహణ, సిబ్బంది కొరత ఉందా?

ఎంపీఓ : మండలంలో ప్రతి గ్రామాల్లో సెక్రటరీలకు లొకేషన్ మ్యాప్‌తో ఉదయం ఎనిమిది గంటల నుండి పారిశుధ్య పనులను కొనసాగిస్తు, సిబ్బంది కొరత ఉంటే 500 ఇచ్చి జీవో నెంబర్ 51 ప్రకారం కూలీలను పెట్టి పనులు చేయిస్తున్నాం. గ్రామాలలో ఉపాధి హామీ పనులను ఉదయాన్నే ముగించేలా చూస్తున్నాం.

నవతెలంగాణ : మండలంలో అక్రమ లేఅవుట్లు ఉన్నాయా?

ఎంపీఓ : మండలంలో ఇప్పటివరకు అక్రమ లేఅవుట్లు లేవు. ఏమైనా ఉంటే మా దృష్టికి వస్తే చర్యలు చేపడతాం.

నవతెలంగాణ : నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం?

ఎంపీఓ : సాంబయ్యపల్లి, ఆర్నకొండ గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవనాలు పూర్తి అయ్యాయి. కోనేరుపల్లెలో స్థలం సమస్యతో పెండింగ్‌లో ఉంది. గుమ్లాపూర్, వెదురుగట్టు గ్రామాలలోని భవనాలు స్లాబ్ లెవల్‌లో ఉన్నాయి. ఎన్నిక కోడ్ అనంతరం పూర్తి చేస్తాం.

విద్యార్థి ఉద్యమాలు, బలిదానాల వల్లనే స్వరాష్ట్రం ఏర్పాటు

తెలంగాణ మలిదశ విద్యార్థి ఉద్యమ నాయకుడు అన్నం ప్రవీణ్

నవతెలంగాణ - ఇల్లందకుంట



విద్యార్థి ఉద్యమాలు, బలిదానాల వల్లనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిందని తెలంగాణ ఉద్యమకారుడు అన్నం ప్రవీణ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థి ఉద్యమ నాయకులు అన్నం ప్రవీణ్‌ను నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పలు విషయాలు పంచుకున్నారు.

ఉమ్మడి జమ్మికుంట మండలం ప్రస్తుతం ఇల్లందకుంట మండలం పాతర్లపల్లి గ్రామానికి చెందిన అన్నం ప్రవీణ్ తండ్రి అన్నం బీరయ్య మాజీ సర్పంచ్. తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో ప్రవీణ్ తండ్రి బీరయ్య సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఆ సమయంలో తెలంగాణ ఉద్యమంలో తెలిసి తెలియని వయసు 9వ తరగతిలో ఉన్న ప్రవీణ్ కేసీఆర్ హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సింహగర్జన సభలో పాల్గొన్నారు. బస్సులో ప్రయాణం చేస్తున్న సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడిన మాటలు విన్న ప్రవీణ్ తెలంగాణకు జరిగే అన్యాయం తెలుసుకున్నాడు. 2009 సంవత్సరంలో ఇంటర్మీడియట్ చదువుతున్న రోజుల్లో ఉస్మానియా విద్యార్థి ఉద్యమకారుడు కాసోజు శ్రీకాంతచారి ప్రత్యేక రాష్ట్రం కోసం నవంబర్ 29వ తేదీన ఆత్మహుతికి యత్నించగా యావత్ తెలంగాణ ప్రజలు పరాయి పాలనపై భగ్గునా మండిపడింది. అప్పుడు ఆకర్షితుడైన అన్నం ప్రవీణ్ ఎలాగైనా తెలంగాణ ఉద్యమ సాధనలో తనవంతు పాత్ర పోషించాలని తెలంగాణ ఉద్యమాన్ని సాధించాలని నిర్ణయించుకొని విద్యార్థి లోకాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి ఉద్యమాలు చేయడం మొదలు పెట్టాడు.. 2011 సంవత్సరంలో టీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు రైలు రోకో కార్యక్రమంలో పాల్గొన్నారు. 2011 నుండి 2013 వరకు తెలంగాణ విద్యార్థి విభాగం ఉమ్మడి జమ్మికుంట మండల అధ్యక్షుడిగా ప్రవీణ్ అనేక ఉద్యమాలు చేశారు. తెలంగాణ ఉద్యమం ఉధృత రూపం దాల్చిన క్రమంలో అన్నం ప్రవీణ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులపైన అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గండ్ర వెంకటరమణరెడ్డి దిష్టిబొమ్మను పాతరపల్లి గ్రామంలో దహనం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వ్యతిరేకంగా మాట్లాడుతూ పూర్తిగా సమైక్యాంధ్ర మద్దతు తెలుపుతున్న సమైక్యాంధ్ర పార్టీ ఉనికిని తెలంగాణలో కనిపించకుండా చేయాలని 2012లో విద్యార్థి ఉద్యమకారులను అందరిని కలుపుకొని టిడిపి, వైఎస్ఆర్సిపి జెండా గద్దెలను కూల్చి వేశారు. ఈ ఘటనతో ఒక్కసారిగా మండలం మొత్తం యుద్ధ వాతావరణం నెలకొంది. జమ్మికుంటలో పోలీసులు ఉద్యమకారులపై వీరంగం సృష్టించి అనేక కేసులు పెట్టి అన్నం ప్రవీణ్, అతనితో ఉన్న



నాటి తెలంగాణ ఉద్యమ పోరాటంలో అన్నం ప్రవీణ్

విద్యార్థులను లాటిలతో చితకబాది ఏడు రోజులపాటు వివిధ కేసుల్లో జైల్లో పెట్టారు. విషయం తెలుసుకున్న అప్పటి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నియోజకవర్గానికి చేరుకొని ఉద్యమకారులకు అండగా పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జేఏసీ ఇచ్చిన సకలజనుల సమ్మె పిలుపుమేరకు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జమ్మికుంటలో వంటావార్పు, ధర్నాలు, రాస్తారోకోలు, బందులు దిష్టిబొమ్మ దహనాలు, నిరాహార దీక్షలు, నిరసన దీక్షలు, చేపట్టి పార్లమెంట్లో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టాలని అనేక రకాలుగా అప్పటి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో విద్యార్థి ఉద్యమ నాయకులదే పాత్ర పోషించారని తెలిపారు. 2013 సంవత్సరంలో ప్రత్యేక రాష్ట్ర బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టాలని అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని 5000 మందితో జమ్మికుంటలో భారీర్యాలీ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను పోరాటపటిమను చూసిన అప్పటి కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ప్రకటించింది. అనేకమంది. తెలంగాణ ప్రజలు, ఉద్యమకారులు, విద్యార్థి ఉద్యమాల ద్వారానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 ఏళ్లపాటు కేసీఆర్ కుటుంబం ఉద్యమకారులను అణిచివేసిందని అన్నం ప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేశారు. పది సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉద్యమకారులందరినీ అక్కున చేర్చుకుందని ప్రవీణ్ అన్నారు.


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
తెలంగాణ రాష్ట్రం ఏర్పాటే సమయంలో మాయావతి గారు తన 16 మంది ఎంపీలతో మద్దతు పలికారు
గసికంటి అరుణ్
బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ
వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు
రుద్రంగి, రాజన్న సిరిసిల్ల జిల్లా


కోనరావుపేట మండల పజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు మిత్రులకు, శేయోభిలాషులకు...
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
Telangana Formation Day
తహసీల్దార్
మరియు
కార్యాలయ
సిబ్బంది
కోనరావుపేట
రాజన్న సిరిసిల్ల జిల్లా


రామడుగు మండల ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, శ్రేయోభిలాషులకు
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
జవ్వాజి హరీష్
ఎంపీపీ-రామడుగు
(ఎంపీటీసి-వన్నారం) కరీంనగర్ జిల్లా



02 june
Happy Wedding Anniversary
యువ దంపతులు
గడ్డం సంజీవ్ కుమార్ - సంధ్యారాణి గార్లకు
వివాహ వార్షికోత్సవ మరియు
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
పురుషోత్తం సతీష్
నవతెలంగాణ పబ్లిషింగ్ హౌజ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి
సెల్: 8897430904


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
నక్క శ్రీనివాస్
కాంగ్రెస్ పార్టీ వీర్నపల్లి మండల కో-ఆర్డినేటర్,
మండల కార్యదర్శి, రాజన్న సిరిసిల్ల జిల్లా


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
పెడతానపల్లి చంద్రమౌళి
కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు
గ్రా॥ & మం॥ వీర్నపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లా


మే నెల వివాహ వార్షికోత్సవ సంబరాలు జరుపుకునే
కాశ్మీర్ గడ్డ వాకర్స్ మిత్రులందరికీ
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు


వేములవాడ అర్బన్ మండల ప్రజలకు, అధికారులకు, నాయకులకు, రైతు సోదరులకు,మిత్రులకు, మరియు శ్రేయోభిలాషులకు
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
బూర వజ్రమ్మ - బాబు
ఎంపిపి - వేములవాడ అర్బన్, గ్రా॥ మారుపాక


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలకు, అధికారులకు, నాయకులకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు...
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
Telangana Formation Day
సుదర్శన్ రెడ్డి
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
ఇల్లంతకుంట, ముస్తాబాద్,
తంగళ్ళపల్లి, గంభీరావుపేట
రాజన్న సిరిసిల్ల జిల్లా


తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు,
చొప్పదండి నియోజకవర్గ ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు,
అధికారులు, మహిళా సోదరీమణులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
దూలం లక్ష్మి - శంకర్ గౌడ్
ఎంపీటీసీ సభ్యురాలు-బూర్గుపల్లి
మం॥ గంగాధర
సాగి మహిపాల్ రావు
ఏఎంసీ మాజీ చైర్మన్-గంగాధర

దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ - కరీంనగర్

జూన్ 2 తెలంగాణ ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఉత్సవాలను దశాబ్ది ఉత్సవాలుగా జరుపుకోవాలని కోరుతున్నానని అన్నారు. 10 సంవత్సరాల తర్వాత ప్రజలు కోరుకున్న, ప్రజలు ఆకాంక్షించిన తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. మీ ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ప్రభుత్వం నడుస్తుందని, తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న అని చెప్పారు. తెలంగాణ వేడుకలు ప్రతి గ్రామాన ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలన్నారు. తెలంగాణ ఏర్పాటు దీర్ఘకాలిక ఆకాంక్ష నెరవేర్చిన సోనియా గాంధీకి ధన్యవాదాలు చెప్పాలని కోరారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కాంగ్రెస్ పక్షాన, ప్రభుత్వం పక్షాన తెలంగాణ ప్రతి పౌరుడికి విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు.

అగ్గి దూకుతోంది...



- 47డిగ్రీల ఉష్ణోగ్రతలుదాటి రెడ్‌జోన్‌లోకి ఉమ్మడి కరీంనగర్ జిల్లా
- తీవ్ర అస్వస్థతో ఆస్పత్రుల్లో చేరుతున్న జనం
- ఠారెత్తిస్తున్న ఎండలతో మధ్యాహ్నం11గంటలకే రోడ్లన్నీ ఖాళీ

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి/ భగత్‌నగర్

అగ్గి దూకుతున్న తీరుగా పగటి ఎండలు దంచికొడుతున్నాయి. ఏకంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 47డిగ్రీలు ఉష్ణోగ్రత దాడటంతో రాష్ట్రంలోని ఇక్కడి నాలుగు జిల్లాలనూ రెడ్‌జోన్ ప్రకటించారు. రానున్న మరో రెండురోజులూ తీవ్రమైన ఎండలు ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే వడదెబ్బకారణంగా వృద్ధులు పిట్టల్లా రాలిపోతున్నారు. శుక్రవారం ఏకంగా నలుగురు వృద్ధులు మరణించగా శనివారం మరో వృద్ధుడు తీవ్ర అస్వస్థతో మరణించాడు. ఇక ఎండవేడిమికి ఓ మెకానిక్ షెడ్డులోని 20బైక్‌లు రెండు రోజుల కిందటకాలిపోయాయి. ఠారెత్తిస్తున్న ఎండలతో మధ్యాహ్నం 11గంటలకే గరిష్ఠ ఉష్ణోత్రలు 40డిగ్రీలు దాటుతుండటం. సాయంత్రానికి 47డిగ్రీలుగా నమోదుఅవుతుండటం గమనార్హం.

శుక్ర, శనివారాల్లో ఉమ్మడి జిల్లాలో ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే రాజన్నసిరిసిల్ల జిల్లాలో 44.7, 43.5, పెద్దపల్లి జిల్లాలో 47.1, 46.2 జగిత్యాల జిల్లాలో 46.4, 45.5 కరీంనగర్ 46.1, 44.5 డిగ్రీలుగా నమోదయ్యాయి. రోహిణి కార్తె ప్రవేశించడంతో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. భానుడి భగభగలతో జనం విలవిలలాడుతున్నారు. ఉదయం ఏడు గంటలకే సూరీడు సుర్రుమంటున్నాడు. రాత్రి ఏడు దాటినా ఉక్కపోత, సెగలు తగ్గడం లేదు. ఉదయం పది గంటలు దాటితే బయటకు వెళ్లేందుకు జంకుతున్నారు. మధ్యాహ్నం అయితే చాలు, ప్రధాన రహదారులు, కూడళ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. కరీంనగర్, రామగుండం లాంటి నగరాలు, మిగిలిన 14 మున్సిపల్ పట్టణాలు సహా ఏ మండల కేంద్రాన్ని చూసినా శుక్ర, శనివారాలు ఇదే పరిస్థితి కనిపించింది. బయటకు వచ్చినవారు ఉపశమనానికి శీతల పానీయాలు, కొబ్బరిబొండాలు తాగుతూ కనిపించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణాలు సాగించేవారు వడదెబ్బ బారినపడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అత్యధిక మండలాల్లో 45 నుంచి 47 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ ఉష్ణోగ్రతలు శుక్రవారం నమోదయ్యాయి. కనిష్ఠ ఉష్ణోగ్రతలూ ఒక్కసారిగా పెరగడంతో జనం ఉక్కిరిబిక్కిరి అయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. ఎండలకు మూగజీవాలు తాళలేకున్నాయి. చెరువులు కుంటలు ఎండిపోవటంతో దాహార్తి తీర్చుకోవడానికి పశువులు అల్లాడుతున్నాయి.



రాజన్నజిల్లా మినహా మిగిలిన మూడు జిల్లాలూ రెడ్ జోన్‌లోనే...

రెండ్రోజులుగా ఉమ్మడికరీంనగర్ జిల్లాలోని వివిధ మండలాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల నుంచి 47 డిగ్రీల సెల్సియస్‌కు పైగా నమోదవుతున్నాయి. ప్రభుత్వం రెడ్ జోన్ హెచ్చరికలను జారీచేసింది. ఉష్ణోగ్రతలు 35 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా ఉంటే పెద్దగా ప్రమాదం లేని వాతావరణం (గ్రీన్ జోన్)గా పరిగణిస్తారు. రాజన్నసిరిసిల్ల జిల్లా మినహా కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లోని మండలాన్నీ రెడ్ జోన్‌లోనే ఉండగా... సిరిసిల్ల జిల్లాలో కొన్ని మండలాలు దాని చేరువులో ఉండటంతో ప్రజల్లో ఆందోళన రేకెత్తుతోంది. అయితే రాష్ట్రంలో రెండు రోజులతరువాత వాతావరణం చల్లబడే అవకాశం ఉందని వాతావరణశాఖ తన బులిటెన్‌లో చెప్పినప్పటికీ కొన్ని జిల్లాలకు ఎండల తీవ్రత కొనసాగే అవకాశం ఉన్నట్టు పేర్కొంది. అందులోనూ నాలుగు అయిదు రోజులపాటు మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని చెప్పింది. హైదరాబాద్ సహా పలు జిల్లాలకు రెండురోజుల తరువాత ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాలకు మాత్రం ఇంకా ఆరెంజ్ జోన్ తప్పదని సూచించింది. ఇందులో ఆసిఫాబాద్,మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్, హనుమకొండ, భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, వరంగల్ జిల్లాల్లో ఎండల ప్రభావం ఉండే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు రుతు పవనాలు వేగంగా కదులుతున్నాయని పేర్కొనడం కొంత ఉపశమనంగా కనిపిస్తోంది.

కరీంనగర్ వీక్లీ మార్కెట్ వెలవెల..
బేరాలు లేక వ్యాపారుల విలవిల





కరీంనగర్ వీక్లీ మార్కెట్ ప్రతి శనివారం వందలాది మంది చిరువ్యాపారులు.. వేలాది మంది కొనుగోలుదారులతో కళకళలాడుతుంది. జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి వ్యాపారులు, కొనుగోలుదారులు ఇక్కడికి వస్తారు. కూరగాయలు, చేనేత వస్త్రాలు ఇలా ఒకటేమిటి.. వినియోగదారుల, వ్యాపారులతో సందడిగా ఉంటుంది. ఇలాంటి వారసంత భానుడి విశ్వరూపంతో శనివారం నిర్మానుష్యంగా మారింది. భానుడి భగభగలకు భయపడి కొనుగోలుదారులు రాకపోవడంతో వ్యాపారాలు వెలవెలబోయాయి. అవసరమైతే తప్ప ప్రజలు రోడ్ల మీదికి రాకపోవడంతో రోడ్లన్నీ ఖాళీగా దర్శనమిచ్చాయి.

అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వినతి

జిల్లా అధికారికి వినతి



వినతిపత్రం అందిస్తున్న అంబేద్కర్ యూత్ సభ్యులు

నవతెలంగాణ - కరీంనగర్

అనుమతి లేని విద్యాసంస్థలను మూసివేసి, యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కరీంనగర్ డీఈఓకు కరీంనగర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కరీంనగర్ అంబేద్కర్ యూత్ సభ్యుడు పులిపాక సాయికుమార్ మాట్లాడుతూ.. అనుమతిలేని పాఠశాలను గుర్తించి వాటిని మూసివేసి, పాఠశాల యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కరీంనగర్‌లో పలు విద్యాసంస్థలు ప్రభుతవ్వ అనుమతి లేకుండానే పాఠశాలలను నడిపిస్తున్నారని, అడ్మిషన్స్ పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తూ విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. బుక్స్, యూనిఫామ్ పేరిట డబ్బులను తీసుకుంటున్నారని, అడ్మిషన్ ఆఫర్ల పేరుతో తల్లిదండ్రులను మభ్యపెడుతున్నారని విమర్శించారు. కరీంనగర్‌లో పలు కార్పొరేట్ స్కూల్స్ మాత్రం ఒక పర్మిషన్‌తో అనేక బ్రాంచ్‌లు పెట్టి పాఠశాలలు నడిపిస్తున్నారని తెలిపారు. విద్యను వారి వ్యాపారం కోసమే విచ్చలవిడిగా పాఠశాలలను నడుపుతున్నారని అన్నారు. కరీంనగర్‌లో ఏ పాఠశాలపైన కూడా చర్య తీసుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. తల్లిదండ్రులను మోసం చేస్తున్న పాఠశాలకు ప్రభుత్వ అధికారులు వత్తాసు పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పర్మిషన్ లేని విద్యాసంస్థలను గుర్తించి తగిన చర్యలు తీసుకోకపోతే కరీంనగర్ డీఈఓ ఆఫీస్‌ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గసికంటి దీపక్, కొమ్మల కరుణాకర్, తాండ్ర రాకేష్, గసికంటి శ్రవణ్, ఆసంపల్లి సాయికిరణ్, కట్టుకూరి శ్రీకృష్ణ, గసికంటి నవీన్, దాసరపు వంశీ, తదితరులు పాల్గొన్నారు.

చెరువు కట్టను రక్షించండి

మత్స్యకారుల నిరసన



నిరసన తెలుపుతున్న మత్స్య కార్మికులు

నవతెలంగాణ - గన్నేరువరం

మండలంలోని మైలారం గ్రామంలో చెరువు కట్టను జేసీబీతో తొలగించి చెరువు కట్ట స్థలాన్ని కబ్జా చేస్తున్నారని.. వీరి నుండి చెరువు కట్టను రక్షించాలని కోరుతూ గ్రామ మత్స్యకారులు శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మత్స్యకారుడు గువ్వ రాజు మాట్లాడుతూ చెరువు కట్టను జేసీబీతో తవ్వడంతో కట్ట బలహీనంగా తయారైందని, వర్షాకాలం చెరువు నిండితే గండిపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చెరువును నమ్ముకుని చేపల పెంపకం చేపడితే గండిపడి నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి చెరువు కట్టను శిథిలం చేసి కబ్జా చేస్తున్న వారిపై వెంటనే చర్యలు చేపట్టి, చెరువు కట్టను మరమ్మతు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షాన ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు గువ్వ మల్లయ్య, ఉపాధ్యక్షుడు గువ్వ కనకయ్య, మత్స్యకారులు గువ్వ శ్రీనివాస్, రంగనవేణి కుమార్, గువ్వ రామస్వామి, బల్ల సుమన్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

పారమిత ఎన్‌సీసీ కేడేట్ల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు

నవతెలంగాణ - కరీంనగర్

నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సీహెచ్.సాయి వీక్షిత్ పటేల్, రాచమల్ల త్రిదేవ్, దుగ్గ సాహిత్ జూన్ 1 నుంచి 10వ తేదీ వరకు పది రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలోని గజ్వేల్‌లో జరుగనున్న థల్ సైనిక్ గ్రూప్ ఫైరింగ్ పోటీలకు అర్హత సాధించారని పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాజీ తెలిపారు. ఇటీవల ఎన్‌సీసీ 9 తెలంగాణ బెటాలియన్ కరీంనగర్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో నిర్వహించిన బెటాలియన్ పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి యూనిట్‌లోని గజ్వేల్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి ఇంటర్ గ్రూప్ ఫైరింగ్ పోటీలలో ఎన్‌సీసీ 9 తెలంగాణ బెటాలియన్ కరీంనగర్ తరపున ఫైరింగ్ విభాగంలో పారమిత పాఠశాలకు చెందిన 9వ తరగతి చదువుతున్న ముగ్గురు ఎన్‌సీసీ కాడెట్స్ ప్రాతినిధ్యం వహించ నున్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన కాడెట్ లను పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినంధించారు. పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, రమణ, యుపీఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, 9వ తెలంగాణ బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ డానియల్ లాట్జమ్, ఎన్‌సీసీ ఆఫీసర్ ప్రశాంత్, ఎక్స్ సర్వీస్ మెన్ రమేష్, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

బడిబాటలోపే ఉపాధ్యాయుని నియమించండి..

ముఖ్యమంత్రికి టీఆర్టీఎఫ్ విజ్ఞప్తి

నవతెలంగాణ - కరీంనగర్

మూసిన ప్రతి పాఠశాల తెరవాలని, ప్రతి గ్రామ పంచాయతీలలో, తండాలలో కచ్చితంగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలన్న ప్రభుత్వ ఉద్దేశం సఫలీకృతం కావాలంటే బడిబాట ప్రారంభంలోపే ఆ పాఠశాలల్లో ఒక ఉపాధ్యాయున్ని లేక తక్షణం విద్యా వాలంటీర్‌నైనా నియమించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి అశోక్ కుమార్ విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. ప్రతి పాఠశాలలో పాఠశాల ప్రారంభానికి ముందే స్కావెంజర్ నియమించాలని, పాఠశాల నిర్వహణ గ్రాంట్ 50 శాతం జూన్ మాసంలోనే పాఠశాలలకు కేటాయించాలని వారు కోరారు.

ఆత్మగౌరవంతో ఆటలు..

సందబోయిన ప్రసాద్ యాదవ్



సందబోయిన ప్రసాద్ యాదవ్

నవతెలంగాణ - కరీంనగర్

యాదవ కురుమల ఆత్మగౌరవంతో ప్రభుత్వాలు ఆటలాడుతున్నాయని టీజీజీఎంపీవీఎస్, తెలంగాణ గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం కరీంనగర్ జిల్లా నియోజకవర్గ అధ్యక్షుడు సందబోయిన ప్రసాద్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో గొల్ల కురుమలకు జరిగిన అన్యాయాన్ని ఏసీబీ కేసుల వైపు దృష్టి మళ్లించి, ఈ ప్రభుత్వం కూడా కేసుల ప్రచారంతో గొల్ల కురుమలకు మొండి చేయి చూపెడుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటై ఆరు మాసాలు గడుస్తున్నా పశుసంవర్ధక శాఖ మినిస్టర్, గొర్ల మేకల కార్పొరేషణ్ చైర్మెన్, యాదవ కుర్మా కార్పొరేషన్ చైర్మెన్‌ను నియమించకపోవడం బాధాకరం అన్నారు. గొల్ల కురుమల సమస్యలు ఎవరితో విన్నవించుకోవాలో తెలియని అయోమయం, గొర్రెలు మేకల స్కాంలో ఎవరు ఉన్న అధికారులు కానీ కుల సంఘ పెద్దలు గానీ, ప్రజా ప్రతినిధుల అనుచరులు ఉన్న ఎవర్ని ఉపేక్షించవద్దు అన్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరికీ శిక్ష పడాలన్నారు. అలాగే గొర్ల కాపరులకు త్వరగా న్యాయం జరిగేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ప్రాథమిక గొర్ల మేకల పెంపకం సహకార సంఘాల ద్వారా లబ్ధిదారులకు నగదు బదిలీ జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. లేకుంటే జూన్ 15వ తేదీన జిల్లా కలెక్టరేట్ ఎదురుగా యాదవ కురుమల నిరసనలు చేపడుతామని తెలిపారు.

గురుకుల విద్యాలయానికి కలర్స్ అందజేసిన ప్రభు

నవతెలంగాణ - జమ్మికుంట

కరీంనగర్ అలుగునూర్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సొసైటీ సెంట్రల్ ఆఫ్ ఎక్సెన్స్ (సిఓఈ) విద్యాలయం సుందరీకరణ కోసం కలర్స్ కావాలని ప్రిన్సిపాల్ దేవేందర్‌రెడ్డి కోరారు. శనివారం సుమారు రూ.5వేల కలర్స్‌ను వైస్ ప్రిన్సిపాల్ రామ్ సింగ్‌కు తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ (ప్రభు) అందజేశారు.

హనుమాన్ జయంతి ఉత్సవాల్లో డిప్యూటీ మేయర్



నవతెలంగాణ - కరీంనగర్

హనుమాన్ జయంతి సందర్భంగా నగరంలో రామ్‌నగర్‌లోని శ్రీరామ సహిత సత్యనారాయణ స్వామి, శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి హరిశంకర్ ప్రత్యేక పూజలు చేశారు. ఆంజనేయ స్వామికి పాలాభిషేకం చేసి, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వడదెబ్బతో వృద్ధురాలు మృతి



మృతిచెందిన చిందం అన్నవ్వ

నవతెలంగాణ - గంగాధర

గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన చిందం అన్నవ్వ అలియాస్ అన్నమ్మ (86) అనే వృద్ధురాలు శనివారం తెల్లవారుజామున వడదెబ్బతో ప్రాణం వదిలింది. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న అన్నమ్మ రేకులషెడ్డులో ఉంటుంది. భానుడి భగభగకు రేకులు వేడెక్కి వడగాలులకు అల్లాడింది. కాని చేసేది లేక రేకుల షెడ్డులోనే ఉంటుండగా ఎండవేడికి తాళలేక వాంతులు చేసుకుని తెల్లవారుజామున మృతిచెందింది. ఇంకా నిద్రలేస్తలేదని రేకుల షెడ్డులోకి వెళ్లి చూడగ మరణించిందని మృతురాలి కుటుంబ సభ్యులు వివరించారు.

భూసార పరీక్ష ఫలితాల కార్డులు అందజేత



కార్డులు అందజేస్తున్న అధికారులు

నవతెలంగాణ - తిమ్మాపూర్

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్ 8వ డివిజన్లో రైతులకు భూసార పరీక్ష ఫలితాల కార్డులను వరంగల్ కళాశాల విద్యార్థి యాసీన్ పాషా, వ్యవసాయ విస్తరణ అధికారి పున్నం చందర్ అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో రైతులు ఇచ్చిన మట్టి నమూనాలు సేకరించి పరీక్ష చేసి పలితాలు అందజేసినట్లు చెప్పారు. భూసార పరీక్షల వల్ల ఎరువుల వాడకం తగ్గించుకోవచ్చని, భూసారని కాపాడుకోవచ్చు అని, నాణ్యమైన పంటలు పండించవచ్చని చెప్పారు. రైతులు కొనే విత్తనాలకి సంబంధించిన రసీదు తీసుకోవాలని, విత్తనాలని లైసెన్సు కలిగిన డీలర్ వద్దనే కొనుగోలు చేయాలని చెప్పారు. తీసుకున్న బిల్లు మీద విత్తన కంపెనీ పేరు, విత్తన రకం బ్యాచ్ నెంబర్ ప్లాట్ నెంబర్ రేటు ఉండేలా చూసుకోవాలని కోరారు. అలాగే విత్తన ప్యాకెట్ మీద తయారైన తేది, కాలం ముగిసిన తేది చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోరంల సహకార సంఘం డైరెక్టర్ గోపు మల్లారెడ్డి, మామిడి నరేందర్‌రెడ్డి, శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

పదేండ్లుగా ధ్యాన ముద్రలోనే ప్రధాని..

కరీంనగర్ డీసీసీ ఉపాధ్యక్షుడు మల్యాల సుజిత్ కుమార్



మల్యాల సుజిత్ కుమార్

నవతెలంగాణ - కరీంనగర్

నరేంద్రమోడీ 2014లో ప్రధాని పదవి చేపట్టినప్పటి నుంచి అసలు భారతీయుల గోడు వినకుండా పది సంవత్సరాలు ధ్యానముద్రలో ఉన్నట్టుగానే ప్రవర్తించారని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మల్యాల సుజిత్ కుమార్ ఎద్దేవా చేశారు. నరేంద్రమోడీ ఏ రోజు కూడా సామాన్య భారత ప్రజలు ఏం ఆశిస్తున్నారో, వాళ్ల అవసరాలేంటో వినకుండా పైగా చిత్ర విచిత్ర నిర్ణయాలు తీసుకుంటూ దేశప్రజలందరినీ కష్టపెడుతూ వచ్చారని విమర్శించారు. దేశంలో నిరుద్యోగం విపరీత స్థాయికి చేరుకుంటున్నా, ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతున్నా, మహిళలపై, దళితులపై అత్యాచారాలు పెరుగుతున్నా, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా, సైనిక స్థావరాలపై శత్రు మూకలు దాడులు చేస్తున్నా ధ్యాన ముద్రలో ఉన్నట్టుగానే ప్రవర్తించారని విమర్శించారు.

రూ.10వేలు ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ -కొడిమ్యాల

కొడిమ్యాల మండలంలోని డబ్బు తిమ్మాయ్యపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఒడ్నాల రాజయ్య భార్య మల్లవ్వ కొద్ది రోజుల క్రితం మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఏలేటి కమలాకర్‌రెడ్డి శనివారం కుటుంబాన్ని పరామర్శించి పదివేలు ఆర్థిక చేయూతను అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ముత్యంరెడ్డి, గోల్కొండ రాజు , చందు ,మహిపాల్ ఉన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

విత్తనం భద్రమేనా?

- మార్కెట్లోని సీడ్స్‌పై అనుమానాలు
- భారీగా నకిలీ విత్తనాల చలామణి
- పంట చేతికి రాకపోతే ఎవరిది బాధ్యత..?
- ప్రారంభమైన ఖరీఫ్ సాగు
- ఫర్టిలైజర్ షాపుల్లో వ్యవసాయ అధికారుల తనిఖీలు
- స్టాక్, రసీదులపై ప్రత్యేక దృష్టి
- గ్రామాల్లో రైతులకు అవగాహనా సదస్సులు

నవతెలంగాణ-వెల్గటూర్

ఉమ్మడి వెల్గటూర్ మండల వ్యాప్తంగా ఖరీఫ్ సాగుకు రైతులు సిద్ధం అయ్యారు. వానాకాలం సాగుకు సంబంధించి సుమారు 30వేల ఎకరాల విస్తీర్ణంలో పంటల సాగుకు చేయనున్నట్లు అధికారులు అంచనాలు వేశారు. అందులో ఎక్కువగా 22వేల వరకు వరి సాగు చేపట్టాగా వర్షధారం పంటలుగా 4వేల ఎకరాల్లో పత్తి సాగు ఇతర పంటలు 4వేల ఎకరాల్లో సాగు చేస్తున్నారు.

ఇందుకు అవసరమైన ఎరువులు, విత్తనాల కొరత తలెత్తకుండా రైతులకు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధం సిద్ధం చేస్తున్నారు.

విత్తనం భద్రమేనా..?

మార్కెట్లో అనేక రకాల కంపెనీలకు చెందిన విత్తనాలు అందుబాటులో ఉంటాయి. ప్రతి యేటా కొత్త కొత్త కంపెనీలు వెలుగులోకి వస్తాయి. అయితే పుట్టగొడుగుల్లా ఏర్పడుతున్న ఫర్టిలైజర్ దుకాణాల్లో ఒక్కో రకమైన కంపెనీకి సంబంధించిన విత్తనాలను అమ్ముతుంటారు. అందులో ఏ విత్తనాలు నాణ్యమైనవో ఏ విత్తనాలు వేస్తే పంట చేతికి వస్తుందో తెలియక రైతులు ఇబ్బందులు పడే అవకాశం ఉంది. అయితే ఫర్టిలైజర్ షాప్ వారు చెప్పిన దాన్ని బట్టి రైతులు విత్తనాలు కొనుగోలు చేస్తుంటారు. దాంతో ఆ విత్తనాలు ఏ మేరకు భద్రం అనే అనుమానాలు కల్గుతున్నాయి. విత్తనాలు బాగుంటే సరే కానీ విత్తనాలు బాగాలేక పంట దిగుబడి తగ్గితే మాత్రం రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది.

మార్కెట్లోకి నకిలీ విత్తనాలు

ప్రతీ సీజన్‌లో మార్కెట్లోకి భారీగా నకిలీ విత్తనాలు వస్తుంటాయి.



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

అమాయక రైతులను ఆసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు రైతులకు నకిలీ విత్తనాలను అమ్ముతుంటారు. ముఖ్యంగా మండలంలో విత్తనాల అమ్మకం జోరుగా సాగు తుంది. ఈ విత్తనాలను ఇతర రాష్ట్రాల నుంచి తీసుకొస్తారని జోరుగా వినికిడి వినిపిస్తుంది.. నకిలీ విత్తనాలను తెచ్చి మండలాల్లో అమ్ముతుం టారు. వ్యాపారుల మాటలు నమ్మి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రతీ సంవత్సరం పెద్ద మొత్తంలో నకిలీ విత్తనాలతో రైతులు నష్టపోతున్నారు. అయితే నకిలీ విత్తనాలపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. దుకాణాల్లో వ్యవసాయశాఖ, పోలీస్ శాఖ వారు కలిసి దాడులు నిర్వహిస్తూ నకిలీ విత్తనాలు దొరికేతే లైసెన్స్ రద్దుతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరింస్తున్నారు. ..



అవగాహన కల్పిస్తున్న అధికారులు



ఫర్టిలైజర్ షాపుల్లో వ్యవసాయఅధికారుల తనిఖీలు

నకిలీ విత్తనాల విక్రేతలను గుర్తించి కఠిన చర్యలు తీసుకునేందుకు ఏవో కరుణ, ఎస్సై ఉమసాగర్ ఫార్టిలైజర్ దుకాణాల్లో తనిఖీలు చేస్తున్నారు. గడువు ముగిసిన విత్తనాలను, లైసెన్స్ లేకుండా విక్రయించే వాటిని, ఒక ప్రాంతంలో లైసెన్స్ కలిగి ఉండి, వేరే చోట విక్రయాలు జరిపేవారి పైనా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఫర్టిలైజర్ షాపులల్లో వ్యవసాయ శాఖ అధికారులు ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు. షాపుల్లో విత్తనాలు, స్టాక్, రైతులకు ఇచ్చే రసీదులకు సంబంధించిన వాటిని పరిశీలిస్తున్నారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు కూడా తీసుకుంటమన్నారు. అయితే ఈ తనిఖీలు మరింత విస్తృతంగా చేయాలని, పూర్తిగా నకిలీ విత్తనాలకు అడ్డుకట్ట వేయాలని రైతులు కోరుతున్నారు.

గ్రామాల్లో అవగాహనా సదస్సులు

ఉమ్మడి మండల వ్యాప్తంగా గ్రామాల్లో వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నారు. వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో ఈ సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో పాల్గొని రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా విత్తనాలు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నకిలీ విత్తనాలపై అవగాహన, పంటల సాగులో చేపట్టాల్సిన అంశాలపై రైతులను సలహాలు, సూచనలు చేస్తున్నారు. అధికారులు సూచనలు పాటిస్తూ అధిక దిగుబడులు పొందాలని వ్యవసాయ అధికారులు రైతులను సమయత్తం చేస్తున్నారు. లైసెన్స్ పొందిన కంపెనీలా విత్తనాల కొనుగోలు చేపట్టినప్పటికీ పంట దిగుబడి రాకుండా నష్టపోయిన రైతుల నష్ట పరిహారం కంపెనీల ద్వారా ఇచ్చేలా చర్యలు తీసుకోవచ్చు.

ఘనంగా హనుమాన్ జయంతి



స్వామి వారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే



పట్టువస్త్రాలు తీసుకొస్తున్న ప్రవీణ్‌కుమార్ దంపతులు



హాజరైన భక్తులు

నవతెలంగాణ-మల్యాల

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో పెద్ద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం రాత్రి నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో మాల విరమణ కోసం క్యూ లైన్లలో బారులు తీరారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఎంపీపీ రవళి ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. అలాగే ఆంజనేయ స్వామిని హనుమాన్ జయంతి సందర్భంగా దర్శించుకొని, సికింద్రాబాద్ గణపతి ఆలయ చైర్మెన్ తెలంగాణ పద్మశాలి సంఘం కార్యదర్శి ఎస్ఎస్ జయరాజ్ ఆధ్వర్యంలో నేసిన పట్టు వస్త్రాలను ఎమ్మెల్యే సమర్పించారు. భక్తులు పెద్దఎత్తున తరలి రావడంతో సింహద్వారం గుండా భక్తులను గర్భాలయంలోకి పంపించడానికి స్థానిక సీఐ నీలం రవి, ఎస్సై రోహిం పోలీసుల సహాయంతో భక్తులను అదుపు చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలలో ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పణ

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అంతరాలయంలోని స్వామివారికి శనివారం జిల్లా వైశ్య సంఘ నాయకుడు పోచమల్ల ప్రవీణ్ కుమార్ దంపతులు పట్టు వస్త్రాలు అందజేశారు. సికింద్రాబాద్‌కు చెందిన నేత కార్మికులు వారం రోజుల నుంచి మగ్గంపై ప్రత్యేకంగా నేసిన వస్త్రాలను స్థానిక హరిత హోటల్ నుంచి ఊరేగింపుగా తీసుకెళ్లి స్వామివారికి సమర్పించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. జయంతి సందర్భంగా స్వామివారికి వస్త్రాలను సమర్పించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం హనుమాన్ పెద్ద జయంతికి పట్టు వస్త్రాలు బహుకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాత్విక్, జయరాజ్, పురెళ్ల సరోజ, రోషిని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల కళ్యాణం

నవతెలంగాణ-మల్లాపూర్:

మండలంలోని సాతారం గ్రామంలో పూర్వా ఆంజనయస్వామి దేవాలయం వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా సీతారాముల కళ్యాణం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు శివకుమార్ శర్మ అభిషేకం, హోమం, సీతారాముల కళ్యాణం, రథోత్సవం, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామప్రజాలు పాల్గొన్నారు.



పాల్గొన్న భక్తులు

ఘనంగా పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-మల్లాపూర్:

మండలంలోని రేగుంట హనుమాన్ దీక్షా పీఠం ఆధ్వర్యంలో పెద్ద హనుమాన్ జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామికి జలాభిషేకం పంచామృత అభిషేకం నిర్వహించి హనుమాన్ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహచారు.ఈ కార్యక్రమంలో అర్చకులు గోపి కృష్ణ హనుమాన్ దీక్షా పీఠం గురు స్వామి గనవేని మల్లేష్ యాదవ్

ఎనగందుల రాములు, దండికే రవి, బొమ్మేన మహేష్,సార్ల జితేందర్,ఇట్టేడి జనార్ధన్, కుందేళ్ల ప్రమోద్,ఎద్దండి సుమన్, హరికృష్ణ,ముడంపల్లి వెంకటేష్, రిషి హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక డంపులు పట్టివేత

నవతెలంగాణ-మల్లాపూర్:

మండలంలోని వాల్గొండ గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన పది ఇసుక డంపులను తహసీల్దార్ వీర్ సింగ్ ఆదేశాల మేరకు పట్టుకున్నట్టు ఆర్ఐ సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టుకున్న ఇసుకను ఈనెల 3వతేదీన వేలం పాట నిర్వహించినట్లు తెలిపారు ఆసక్తిగల వారు ఈ వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

వెల్గటూర్‌లో దొంగల బీభత్సం

తాళం వేసిన ఐదు ఇండ్లలో చోరీకి యత్నం

4తులాల బంగారం, 15తులాల వెండి, రూ.5వేల అపహరణ

నవతెలంగాణ-వెల్గటూర్

మండల కేంద్రంలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు బీభత్సం సృష్టించారు. ఒకే రోజు నాలుగు ఇండ్లలో చోరికి ప్రయత్నం చేశారు. ఓ ఇంట్లో చొరబడి బంగారం, వెండి, నగదు దొంగిలించుకుపోయారు. ఎస్సై ఉమసాగర్ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం అర్ధరాత్రి సమయంలో వెల్గటూర్ గ్రామానికి చెందిన గుమ్మల నరేష్ ఇంట్లోకి చొరబడ్డారు. లోపల ఉన్న బీరువా పగలగొట్టి 4 తులాల బంగారం, 15 తులాల వెండి,5వేల రూపాయల నగదు దొంగిలించుకుపోయారు. దొంగిలించిన వస్తువుల విలువ సుమారు రూ. 20 లక్షలుగా అంచనా వేస్తున్నారు. అదే రాత్రి, మరో నాలుగు ఇళ్లలో దొంగతనానికి ప్రయత్నించినట్లు తెలుస్తోంది. వెంకటేశ్వర ఆటో స్టోర్, జోగం చిలుకలయ్య ఇల్లు, తూప్కారి శివాజీ ఇల్లు, ధర్మాజీ లింగయ్య ఇల్లు, మారుపాక విష్ణు ఇళ్లలోచోరీకి యత్నించారు. ఈ ఘటనపై బాధితుడి సోదరుడు రాజు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రజలు రాత్రిపూట ఇళ్లకు తాళాలు వేసి, విలువైన వస్తువులను జాగ్రత్తగా దాచుకోవాలని, ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.



భీమారంలో అమరవీరులకు నివాళి

నవతెలంగాణ మేడిపల్లి

భీమారం మండలంలోని అమరవీరుల స్థూపం వద్ద బీఆర్ఎస్ నాయకులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. సీనియర్ నాయకులు ఎంపీటీసీ సభ్యులు పల్లి అర్జున్, అంగడి ఆనంద్ కుమార్ ,స్థానిక నాయకులు రఘు, మధుకర్ రావు , కుడుత శ్రీనివాస్, మంథని రాజేందర్, చెన్నమనేని రాకేష్ రావు, ఎండి. రాజబోస్, మహమ్మద్ నజీర్, కట్ట శేఖర్, స్వామి, దువాస నారాయణ, పింజరి శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఆత్మగౌరవం ఇప్పుడు గుర్తొచ్చిందా?

1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

రాష్ట్ర గీతం సంగీతం కూర్పు పైనా, రాష్ట్ర చిహ్నం మార్పు చేర్పులపైన విమర్శలు చేస్తున్న కొందరు మేధావులకు ఆత్మ గౌరవం ఇప్పుడు గుర్తొచ్చిందా? అని 1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘ జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది హరి అశోక్ కుమార్ ప్రశ్నించారు. శనివారం ఆయన జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ.. అశేష తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం రాష్ట్ర గీతం ప్రకటించాలని గత పదేళ్ళుగా ఎన్నడూ కోరని ఈ మేధావులు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయాలను విమర్శించడం సమంజసమేనా? వారు ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. కాకతీయుల స్వాగత తోరణం, చార్మినార్ తెలంగాణ సమాజానికి పాక్షిక ప్రతిభింబాలే కానీ పరిపూర్ణం కానేరవన్నారు. చెరువులు తవ్వించి, నీటి వసతులు కల్పించినంత మాత్రాన దయా ప్రభువులు కారని, సమ్మక్క, సారక్కను హతమార్చిన రక్తచరిత్ర కూడా వారిదేనన్నారు. నిజాం పరిపాలన మొత్తం నియంతృత్వ, దౌర్జన్యాలతో కూడినదేనని వారు మరచి పోయారా? గత దశాబ్ద కాలంగా నోరు తెరవని వారు వ్యూహాత్మక వైఖరిని అవలంబించి ఇప్పుడు ప్రస్తుత ప్రభుత్వ హయాంలో గౌరవ, మర్యాదల గురించి మాట్లాడితే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించిన మాలాంటి తెలంగాణ వాదులం చింతిస్తున్నామన్నారు. జిల్లా ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం, వెలముల ప్రకాష్‌రావు, జనార్ధన్, నర్సయ్య, పబ్బా శివానందం, తది తరులున్నారు.

విద్యుత్ బిల్లుకు డిజిటల్ మొబైల్ స్కానర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-జగిత్యాల

జగిత్యాలలో విద్యుత్ బిల్లుల వెరీఫేషన్ సదుపాయాన్ని సంబంధితశాఖ అధికారులు ప్రారంభించారు. ఎలక్ట్రిసిటీ బిల్లుకు డిజిటల్ మొబైల్ స్కానర్‌ను విద్యుత్ శాఖ ఏఈ భూమయ్య ఆవిష్కరించారు. ఈ కొత్త ఆలోచన రావడం పట్ల వినియోగదారులు భూమయ్యను అభినంది స్తున్నారు. మొబైల్ స్కైనింగ్ ద్వారా వాణిజ్య వినియోగదారులకు ఆన్‌లైన్ బిల్లులు జారీ చేస్తూ ప్రజలకు కొత్త సదుపాయాన్ని కలిగించారు. ఈ సదుపాయాన్ని వారు ఉన్నచోటే మొబైల్ ద్వారా బిల్లు కట్టుకోవచ్చు అని తెలిపారు. జగిత్యాలలో శనివారం ఈ సదుపాయాన్ని వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఏఈ.భూమయ్య, సబ్ ఇంజనీర్ దయాకర్, రమేష్, లైన్ ఎగ్జిక్యూటివ్స్ రాజమల్లు, మధుసూదన్, ప్రకాష్, ప్రసాద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ సేవాదళ్ జగిత్యాల జిల్లా కార్యదర్శిగా గడ్డం సాయికృష్ణ

నవతెలంగాణ-కోరుట్ల :



కాంగ్రెస్ సేవాదళ్ జగిత్యాల జిల్లా కార్యదర్శిగా కోరుట్ల పట్టణానికి చెందిన గడ్డం సాయికృష్ణను నియమించారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ అందె మారుతి బాపూజీ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో కోరుట్ల పట్టణ ఎన్ఎస్‌యుఐ. కార్యదర్శిగా పని చేసి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్న గడ్డం సాయికృష్ణ సేవలను గుర్తించి కాంగ్రెస్ సేవాదళ్ జగిత్యాల జిల్లా కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి, కృతజ్ఞతలు తెలిపారు.

రైతు బీమా నామిని వివరాలు సేకరణ



వివరాలు సేకరిస్తూ అధికారులు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో అంకతి రాజన్న అదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. రైతు బీమా వివరాలను వ్యవసాయ విస్తారణ అధికారి శనివారం నామిని మల్లవ్వ ఆధార్‌కార్డ్, బ్యాంకు ఖాతా తదితర వివరాలను సేకరించారు. మృతుడి కుటుంబానికి ఇన్సూరెన్స్ డబ్బులను అందించేందుకు ఉన్నతాధికారులకు పత్రాలను పంపనున్నట్లు ఏఈఓ హరీష్ తెలిపారు. వారి వెంట ఇక్కడ సహకార సంఘ చైర్మన్ అంకతి రాజన్న, గుమ్మల రమేష్, అరె రమేష్ ఉన్నారు.

భౌతిక కాయానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి కొప్పుల




నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

నవతెలంగాణ-వెల్గటూర్

మండలంలోని కప్పారావు పేట గ్రామానికి చెందిన గంధ్ర వెంకటేశ్వరరావు తల్లి గంధ్ర ఆనంద బాయి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం మరణించారు. ఆమె మరణ వార్త విన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, వారి మరణానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాజీ మంత్రి వెంట పలువురు స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు ఉన్నారు.

ఆలయానికి రూ.10వేలు విరాళం అందజేత



విరాళం అందిస్తున్న సుధాకర్

నవతెలంగాణ-పెగడపల్లి

పెగడపెల్లి మండల పరిధిలోని రాంబద్రునిపల్లి గ్రామంలో శ్రీవిజయ గణపతి సాయిరామ ఆలయానికి వెండి హారం చేపించడం కోసం బొమ్మెన కర్ణలత సుధాకర్ దంపతులు ఆలయ కమిటీ సభ్యులకు రూ.10,116వేల ఆర్థిక సాయం శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కోరుకంటి రాజేశ్వర్‌రావు, మెరుగు శ్రీనివాస్, వెంకట్‌రావు, గంగారెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ - రుద్రంగి

మండల కేంద్రంలోని తూర్పువాడ మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా ఆకుల గంగాధర్, ఉపాధ్యక్షులుగా బైరెడ్డి కనకయ్య,ప్రధాన కార్యదర్శిగా ఆకుల భూంరెడ్డి, సభ్యులుగా కోల లచ్చిరెడ్డి,కోల కిషన్, అలువాల నారాయణలను ఎన్నుకున్నట్టు సంఘ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ఆకుల గంగాధర్ మాట్లాడుతూ మున్నూరుకాపు సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఆకుల గంగారాం, పిప్పరి మోహన్, పుప్పాల భాస్కర్,ఎంగల మల్లేశం, బింగిశెట్టి వెంకటేష్, ఆకుల గంగాధర్, లోక గణేష్ పాల్గొన్నారు.

పభుత్వ పాఠ్యపుస్తకాలు వచ్చేశాయ్



నవతెలంగాణ - ముస్తాబాద్

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అందరికీ మండలంలోని 22గ్రామాలకు పార్టీ అపుస్తకాలు వచ్చినట్టు మండల విద్యాధికారి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు.

రాజీమార్గమే సత్వర పరిష్కారం

జాతీయ లోక్ ఆదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా జడ్జి ఎన్. ప్రేమలత



నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్

రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకునేందుకు జూన్ 8న నిర్వహించే జాతీయ లోక్అదాలత్ ని , కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయమూర్తి ఎస్ ప్రేమలత సూచించారు. శనివారం జిల్లా కోర్ట్ లోని తన ఛాంబర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా జడ్జి మాట్లాడారు. రాజీయే రాజ మార్గమని, రాజీ కాదగ్గా కేసులను పరిష్కరించుకునేందుకు జాతీయ లోక్ అదాలత్ చక్కటి వేదికని, కక్షిదారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీనివల్ల కాలం వృథా కాకుండా, ఆర్థికంగా కూడా కక్షిదారులకు మేలు జరుగుతుందన్నారు. పెండింగ్ లో ఉన్న సివిల్ క్రిమినల్ కుటుంబ తదితర, రాజీ పడే కేసులను పరిష్కరించు కోవాలన్నారు. జిల్లాలో 510 క్రిమినల్, 68 సివిల్ తదితర కేసులు ఉన్నాయని, కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, కేసులు పరిష్కరించుకోవాలని ఆమె కోరారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైశ్వాల్, లోక్ అదాలత్ సభ్యుడు చింతోజు భాస్కర్ ఉన్నారు.

చట్టం.. అమలుకు దూరం

అనుమతి లేని నిర్మాణాలపై పట్టింపు ఏది?



నవతెలంగాణ - సిరిసిల్ల

జిల్లాలోని పురపాలికల్లో గృహ వ్యాపార వాణిజ్య నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. వీటిలో ఎన్నింటికి అనుమతులు ఉన్నాయంటే చెప్పడం ఎవరికీ సాధ్యం కావడం లేదు. శాఖాపరమైన పర్యవేక్షణ కొరవడటమే అందుకు కారణం గతంలో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మించి ఉంటే దానిపై అదనపు అంతస్తులు వేస్తున్నారు. మరి కొంత మంది అసలు అనుమతులే తీసుకోకుండా పనులు కొనసాగిస్తున్నారు. గత ప్రభుత్వం పురపాలకల్లో చట్టం అమల్లోకి తీసుకువచ్చింది. భవన నిర్మాణాల అనుమతులను పూర్తిగా ఆన్లైన్ చేసింది. వీటి పరిశీలనకు పురపాలకల్లో టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేయాలి. ఈ కమిటీ అనాధికార నిర్మాణాలపై దృష్టి సారించి అక్రమాలను గుర్తించి చర్యలు చేపట్టాలి. జిల్లాలో అసలు ఈ కమిటీ ఒకటుందనే ఊసే లేదు. పట్టణాల్లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి. ఫలితంగా ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయం గండి పడుతుంది.

జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ రెండు పురపాలక సంఘాలు ఉన్నాయి. వీటి పరిధిలో 67వార్డులు ఉంటాయి. సుమారు 70 వేల పైన నివాస గృహాలు ఉన్నాయి. వ్యాపార వాణిజ్య సముదాయాలు 8వేల వరకు ఉంటాయని అంచనా సిరిసిల్ల వేములవాడ పట్టణాల్లో 12గ్రామాలు విలీనమయ్యాయి. పట్టణాల్లోనే కాదు విలీన గ్రామాల్లోని లెక్కకు మించిన అనాధికారిక నిర్మాణాలు ఉన్నాయి. ఏ పురపాలక దస్త్రాల్లోనూ వాటిని చూపడం లేదు. జిల్లాలో స్థిరాస్తి వ్యాపారం అందుకుంది. వందలాది వెంచర్లు ఏర్పాటయ్యాయి. కొనుగోలుదారులు శరవేగంగా నిర్మాణాలు చేపడుతున్నారు. పాత పట్టణాల్లోనూ పనులు ఊపందుకున్నాయి. కొన్ని సందర్భాల్లో కొలతలు ఆస్తి పన్ను మదింపుల్లోని వార్డుల వారీగా రాజకీయ ఒత్తిళ్లతో అధికారులు వెనకడుగు వేస్తున్నారు అనే ఆరోపణలు ఉన్నాయి

కాగితాల్లోనే టాస్క్ ఫోర్స్ కమిటీ..

టీఎస్ బీపాస్‌లో సూచించినట్లు నిబంధనలకు లోబడి ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయా లేదా అనే దానిపై విచారించి చర్యలు తీసుకునే అధికారం జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీకి ఉంది. ఇందులో ఆర్డీవో నేతృత్వంలో నీటిపారుదల అగ్నిమాపక పోలీస్ పురపాలక శాఖల అధికారులతో కమిటీని ఏర్పాటు చేయాలి.

జిల్లాలోని రెండు పురపాలికల్లో ఈ కమిటీల ఏర్పాటు అనేది కాగితాలకే పరిమితమైంది. ఎక్కడ తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. చాలా చోట్ల స్థానిక నాయకుల జోక్యంతోనే నిబంధనలు అధిక్రమించే నిర్మాణాలు చేస్తున్నట్లు తేలింది. పురపాలక చట్టం ప్రకారం ఇంటి నిర్మాణం విలువ లేదా భూమి ధరలో 25శాతం జరిమానా విధించాలని కలెక్టర్‌కు సిఫార్సు చేసే అధికారం టాస్క్ ఫోర్స్ కమిటీలకు ఉంది. అధికారులు నిర్మాణాలపై సర్వేలు కానీ అక్రమాలను గుర్తించి చర్యలు తీసుకోవడంలో మీనా మేషాలు లెక్కిస్తున్నారు

నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కూల్చివేస్తున్నాం : అన్సార్, జిల్లా పట్టణ ప్రణాళిక అధికారి

మా సిబ్బంది దృష్టికి వచ్చిన అనుమతి లేని నిర్మాణాలపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నాం. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కూల్చి వేస్తున్నాం. ఇంకా ఎక్కడైనా పురపాలక సిబ్బంది గుర్తింపులో జాప్యం జరిగిన ఇతర అంశాలపై ఫిర్యాదు చేస్తే పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

నకిలీ విత్తనాలు అమ్మినా, రవాణా చేసినా కఠిన చర్యలు



నవతెలంగాణ - డెస్క్

నకిలీ విత్తనాలు అమ్మినా, రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలోని అన్ని గ్రామాలలో ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ దుకాణాలను అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నకిలీ విత్తనాల అక్రమ రవాణా, విక్రయాలను అడ్డుకోవడానికి, పోలీస్, వ్యవసాయ అధికారులతో ప్రత్యేక నిఘా పెట్టినట్టు తెలిపారు. గతంలో నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని, నకిలీ విత్తనాలు కలిగి ఉన్నా, అమ్మినా పీడీ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. రైతులు సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ షాప్ నుండి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందులు అమ్ముతున్నారని సమాచారం ఉంటే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఆయన వెంట ఎస్సై ఆంజనేయులు ఉన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు: ఎస్సై రమేష్



నవతెలంగాణ - వీర్నపల్లి

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రమేష్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో ఫర్టిలైజర్ షాపులను శనివారం తనిఖీ చేసి చేసి రికార్డ్‌లను ఎస్సై జిల్లెల రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ఫర్టిలైజర్ షాపులు తనిఖీ చేశామన్నారు. ఫర్టిలైజర్స్ షాపుల యజమానులు తప్పనిసరిగా నిబంధనల ప్రకారం విత్తనాలు అమ్మాలన్నారు. లూజు విత్తనాలను, నకిలీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఎఈఓ శ్రీధర్ రెడ్డి ఉన్నారు.

పొలంలో మంటలు.. రైతుకు గాయాలు



నవతెలంగాణ - కొనరావుపేట

ప్రమాదవశాత్తు పంట పొలంలోని మంటలు చెలరేగి రైతుకు గాయాలైన ఘటన కొనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు జవ్వాజి మల్లయ్య తన పొలంలో మంటలు చెలరేగుతున్నాయని తెలవడంతో హుటాహుటిన పంట పొలానికి వెళ్లాడు. మంటలు ఆర్పడానికి ప్రయత్నించగా నిప్పులు చెలరేగి కాళ్లకు తీవ్ర గాయాలు.. మల్లయ్యను స్థానికులు చికిత్స నిమిత్తం వేములవాడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో పంట పొలంలో ఉన్న మోటారు పైపులు అంటుకొని సుమారు లక్ష రూపాయల నష్టం వాటిల్లింది గ్రామస్తుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ ఇంజన్ సిబ్బంది మంటలు ఆర్పి వేశారు. నష్టపోయిన రైతుకు పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని రైతుల కోరారు.

మరో నాలుగు రోజులు ఎండ తీవ్రత

- 50డిగ్రీలకు చేరువలో ఉష్ణోగ్రతలు
- రాజన్న సిరిసిల్ల జిల్లాకు ఎల్లో హెచ్చరిక
- ఉదయం పూటే పనులకు వెళ్లాలి
- కాటన్ దుస్తులను ధరించాలి
- ప్రజలకు వైద్యాధికారి సంపత్ సూచనలు



ప్రస్తుతం ఉష్ణోగ్రతలు రోహిణినిలో రోళ్లు పగులుతాయి అనే సామెతను గుర్తు చేస్తున్నాయి. జూన్ మొదటి వారంలో ఎండలు దంచి కొడుతున్నాయి. మరో నాల్గు రోజులు ఎండల ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. అందుకు ప్రజలు ఉదయం పూట పనులకు వెళ్లి ఉదయం పది గంటల వరకు ఇంటికి రావాలని ప్రభుత్వ వైద్యాధికారి సంపత్ నవతెలంగాణతో తెలిపారు.

- నవతెలంగాణ, చందుర్తి

నవతెలంగాణ : అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

వైద్యాధికారి :

ఏప్రిల్, మే నెలల్లో తీవ్రమైన ఎండలు ఉంటాయి. 48 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు ఉంటున్నాయి. గ్రామాల్లోని ప్రజలు, వ్యవసాయదారులు, ఇతర వ్యాపారులు ఉదయం 6గంటల నుండి 10 గంటల వరకు పనులు ముగించుకొని ఇంటికి తిరిగి రావాలి.

నవతెలంగాణ : ఉపాధి కూలీలు, వ్యవసాయ కూలీలు తప్పనిసరై పనులకు వెళ్తున్నారు. వారికి మీరు ఇచ్చే సూచనలు..?

వైద్యాధికారి :

కూలీలు పనులకు వెళ్లినప్పుడు వారు కాటన్ దుస్తులు దరించాలి. శరీరం డీ హైడ్రేషన్‌కు గురి కాకుండా ప్రతి 30నిమిషాలకొకసారి నీరు తాగాలి. వైద్యారోగ్య సిబ్బందితో కూడా ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచుతున్నాం.

నవతెలంగాణ : ఎండకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు?

వైద్యాధికారి :

వేడిగా ఉన్న రోజుల్లో గొడుగు ఉపయోగించాలి. తెలుపు రంగు కాటన్ వస్త్రాలు ధరించాలి. తప్పనిసరై బయటకు వెళ్లినపుడు తలపాగా, టోపీలు, రుమాలు వంటివి తలకు చుట్టుకోవాలి. ఎండ నుంచి వచ్చిన తర్వాత ఉప్పు కలిపిన మజ్జిక, గ్లూకోజ్ కలిపిన నీరు లేదా నిమ్మకాయ ఉప్పు కలిపిన రసం తాగాలి.

నవతెలంగాణ : వడదెబ్బకు గురైన వారికి ఎలాంటి ప్రథమ చికిత్స అందించాలి.?

వైద్యాధికారి :

వడదెబ్బ తగిలిన వారిని తడి బట్టతో శరీరం మొత్తం రుద్దాలి. లేదంటే శరీరం 101ఫారన్ హీట్ డిగ్రీల వరకు వచ్చే వరకు చల్లని నీటితో శరీరం మొత్తం తుడుస్తూ ఉండాలి. చల్లటి ప్రదేశంలో పడుకో బెట్టాలు. పరిస్థితి తీవ్రంగా ఉంటే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావాలి.

3నుంచి పదో తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు

అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



నవతెలంగాణ - సిరిసిల్ల

ఈ నెల 3వ తేదీ నుంచి పదో తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. పదో తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్లో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడారు. ఆయా పరీక్షలకు జిల్లా నుంచి మొత్తం 120 విద్యార్థులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వెంకంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరీక్షలు ఈ నెల 3 వ తేదీన మొదలై 11వ తేదీ దాకా కొనసాగనున్నట్లు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మంచినీరు, టాయిలెట్లు సక్రమంగా ఉండేలా చూడాలని, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే సరిచూసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాలకు ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతిలేదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచేలా చర్యలు చేపట్టాలని అన్నారు. సెస్ అధికారులు విద్యుత్ సరఫరాలో లోపం లేకుండా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పరీక్షలకు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఎండా కాలం నేపథ్యంలో పరీక్ష కేంద్రం లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు ఉండాలని సూచించారు. సమావేశంలో డీఈఓ రమేష్ కుమార్, పర్యవేక్షకులు వేణు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లావ్యాప్తంగా 587 అంగన్వాడీ కేంద్రాలు

జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం



నవతెలంగాణ - సిరిసిల్ల

జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీలు పునః ప్రారంభం అయ్యాయని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మే ఒకటో తారీకు నుంచి మే 31 వరకు అంగన్వాడి కేంద్రాలలో ఒక పూట బడి నిర్వహిస్తూ ఆయాకు 15 రోజులు టీచర్కు 15 రోజులు చొప్పున సెలవులు ప్రకటించడం జరిగింది. ఆయా సెలవుల్లో ఉన్నప్పుడు టీచర్ సెలవులో ఉన్నప్పుడు ఆయాతో విధులు నిర్వహింప చేయడం జరిగింది.. అలాగే ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగా పెరుగుదల పర్యవేక్షణ కూడా నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా సెక్టార్ మీటింగ్లు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చెక్కపల్లి సెక్టర్ లో అంగన్వాడీ టీచర్లకి ఓరియంటేషన్ నిర్వహించడం జరిగింది. అంగన్వాడి బడిబాట కుటుంబ సర్వే పెరుగుదల పర్యవేక్షణ పూర్వ ప్రాథమిక విద్య పాలు గుడ్లు బియ్యం పప్పు నూనె పోపు దినుసులు కురుకురే బాలామృతం నిలువల గురించి పరిశీలించడం జరిగింది. అలాగే తంగళ్ళపల్లి మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో స్థానిక వైద్యాధికారి దీప్తి పాల్గొని మహిళలకు సంబంధించి వస్తున్నటువంటి గర్భాశయ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. అలాగే జీవనశైలి వ్యాధులు బీపి, షుగర్ లాంటివి ఏ విధంగా నియంత్రించుకోవాలి మంచి ఆహార పదార్థాలు ఏ విధంగా తీసుకోవాలి అనే విషయం గురించి కూలంకషంగా వివరించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో బేటి బచావో బేటి పడావోలో భాగంగా ఆడపిల్లలు నిష్పత్తి పెంచడానికి సంస్థాగత డెలివరీలు పెంచడానికి త్రైమాసిక పరీక్షలు చేయించుకోవడం గురించి వివరించడం జరిగింది.. చెక్కపల్లి లో జరిగిన కార్యక్రమంలో సూపర్వైజర్ నిర్మల సిరిసిల్ల ప్రాజెక్టులోని తంగళ్ళపల్లిలో జరిగిన కార్యక్రమంలో సిడిపిఓ అలేఖ్య, మెడికల్ ఆఫీసర్ దీప్తి ,సూపర్వైజర్ సుస్మిత, డిహెచ్ కోఆర్డినేటర్ రోజా, జండర్ స్పెషలిస్ట్ దేవిక తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ - సిరిసిల్ల

అనుమతి లేకుండా విధులకు గైర్హాజరవుతున్న జూనియర్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ అనురాగ్ జయంతి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని జిల్లా పంచాయతీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ మందాటి శ్రీశైలం ఉన్నతాధికారులకు ఎలాంటి సమాచారం లేకుండా మార్చి 30 నుంచి విధులకు హాజరు కావడం లేదు. నిబంధన ప్రకారం మందాటి శ్రీశైలంపై కలెక్టర్ సస్పెన్షన్ వేటు వేశారు.

ఆర్యవైశ్య సంఘాల ఆత్మీయ సమ్మేళనం..

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్..



ఆది శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

నవతెలంగాణ - వేములవాడ

వేములవాడ పట్టణంలో శ్రీ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న దాన సత్ర సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్యవైశ్య సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాతలతో కలసి పాల్గొన్నారు.. ప్రభుత్వ విప్‌ను వాసవి నిత్యాన్న సత్ర సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ రాజ రాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న సత్ర సంఘం వారు మరో వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. దివంగత కోటగిరి వెంకటేశం, ఏగిని మురళి ఆర్యవైశ్య సంఘానికి అందించిన కృషిని మరవ లేనిదన్నారు. సమాజంలో ఆర్యవైశ్యుల పాత్ర మరువలేనిదన్నారు. ప్రభుత్వపరంగా ఆర్యవైశ్యులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని చెప్పారు. ఆర్యవైశ్యులకు ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి, వైస్ చైర్మన్ బింగి మహేష్ ఆర్యవైశ్య సంఘ సభ్యులు తదితులున్నారు.

ముగిసిన నాటక కళోత్సవాలు

నవతెలంగాణ - చందుర్తి : మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో మూడు రోజులుగా నిర్వహించిన చిరుతల రామాయణం నాటక కళోత్సవాలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ కనుమరుగు అవుతున్న కళలను కాపాడాలని నేటి తరం ఆసక్తి చూపాలన్నారు.

తరచూ నకిలీ విత్తనాల విక్రయ కేసులు నమోదైతే పీడీ యాక్ట్

- నియంత్రణకు పోలీస్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు
- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



నవతెలంగాణ - సిరిసిల్ల : నకిలీ విత్తనాల అక్రమ రవాణాలను, విక్రయాలను అడ్డుకోవడానికి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీల చేస్తున్నామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. పట్టణంలోని పెద్ద బజార్‌లో గల విత్తన దుకాణాల్లో శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఎలాంటి విత్తనాలు అమ్ముతున్నారు. బిల్ రసీదులను, విత్తన సంచులను పరిశీలించి మొదలగు అంశాలపై ఎస్పీ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో నకిలీ విత్తనాల అక్రమ రవాణా, విక్రయాలను అడ్డుకోవడానికి, పోలీస్, వ్యవసాయఅధికారులచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందిన్నారు. గతంలో నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించడం జరుగుతుందన్నారు. నకిలీ విత్తనాలు కలిగి ఉన్నా, అమ్మినా వ్యక్తులపై పీడీ యాక్ట్ చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. రాబోవు నెల రోజులు చాలా కీలకమని జిల్లాలో ఒక్క రైతుకు కూడా నకిలీ విత్తనాలతో మోసపోకుండా చూసే బాధ్యత వ్యవసాయ అధికారులు పోలీసు అధికారులుపై ఉంటుందని, జిల్లాలో ఉన్న ఫర్టిలైజర్ షాప్, సీడ్స్ షాప్స్ పై నిఘా ఉంచి నకిలీ విత్తనాల విక్రయాలను, రవాణాను అరికట్టడం జరుగుతుందన్నారు. రైతులు సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ షాప్ నుంచి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. జిల్లా ప్రజలకు, రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందులు అమ్ముతున్నారని సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా పోలీస్ వారికి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. ఎస్పీ వెంట డీఎస్పీ నాగేంద్రాచరి, సీఐ రఘుపతి, సిబ్బంది ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
పెద్దపల్లి
ఆదివారం | జూన్ 2, 2024 | www.navatelangana.com

పలు దేవాలయాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-సుల్తానాబాద్
హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని శాస్త్రీనగర్ ఆంజనేయస్వామి ఆలయంతో పాటు సుద్దాల గ్రామంలోని ఆలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆలయాల కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి విఘాతం కలిగిస్తున్న గ్యాస్ పైప్‌లైన్ నిర్మాణాలు

25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు



నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం కార్పొరేషన్‌లో ఇండియన్ గ్యాస్ పైప్‌లైన్ నిర్మాణాలతో రోడ్లన్నీ పగలగొడుతూ అభివృద్ధికి విఘాతం కలిగిస్తున్నారని 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత- రాజు ఆరోపించారు. మంచినీటి పైప్‌లైన్లు, డ్రైనేజీ పైప్‌లైన్లను పూర్తిగా ధ్వంసం చేస్తూ గ్యాస్ పైప్‌లైన్లు వేస్తున్నారన్నారు. పర్మిషన్ ఇచ్చే ముందు వారితో ఉన్న అగ్రిమెంటు ప్రకారం ఎక్కడైతే రోడ్డు గానీ ఇంకా ఏదైనా డ్యామేజ్ అయితే వారే భరించుకునే విధంగా పర్మిషన్ ఇచ్చే పరిస్థితులు ఉంటాయని అన్నారు. రామగుండం కార్పొరేషన్‌లో మాత్రం అవినీతికి చేతులు చాపి ఇష్టరాజ్యంగా పర్మిషన్ ఇస్తున్నారని ఆరోపించారు. వెంటనే వారికి ఇచ్చిన పర్మిషన్ రద్దుచేసి, ప్రజలకు ఇబ్బంది కాకుండా కార్పొరేషన్ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు.

పారిశుధ్య వృత్తిని స్వీకరించేవారిని గౌరవించుకోవాలి

రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్



కార్మికురాలిని సన్మానిస్తున్న నగర పాలక సంస్థ కమిషనర్

నవతెలంగాణ-గోదావరిఖని:
ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో ప్రధాన పాత్ర పోషించే పారిశుధ్య వృత్తిని స్వీకరించేవారిని గౌరవించుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ అన్నారు. సుదీర్ఘ కాలం రామగుండం నగర పాలక సంస్థ పారిశుధ్య విభాగంలో పబ్లిక్ హెల్త్ వర్కర్లుగా పని చేసి పదవీ విరమణ పొందిన పర్శ బతుకమ్మ, రాసకట్ల వెంకటమ్మలకు శనివారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎక్కువ మంది అయిష్టత వ్యక్తం చేసే పారిశుధ్య వృత్తిని స్వీకరించి పని చేయడం గొప్ప విషయమని అన్నారు. పారిశుధ్య వర్కర్‌లకు సాధ్యమైనంత త్వరగా పదవీ విరమణ ప్రయోజనాలు అందజేస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన పర్శ బతుకమ్మను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు, అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు, సూపరింటెండెంట్ మనోహర్, వర్కర్స్ యూనియన్ నాయకులు యాకయ్య, మురళీధర్ రావు, మంథని లింగయ్య, వేల్పుల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జీఎం



నవతెలంగాణ-గోదావరిఖని:
సింగరేణి ఆర్జీ-1 ఆధ్వర్యంలో నిర్వహించనున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సంబంధించి స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో చేపట్టిన ఏర్పాట్లను జీఎం చింతల శ్రీనివాస్, వివిధ డిపార్ట్‌మెంట్ అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్-2 సాయంత్రం జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఫుడ్ కోర్ట్ స్టాల్స్, ప్రముఖ కళాకారులచే ధూంధాం, కనుల విందు చేసే తెలంగాణ కల్చరల్ షో నిర్వహించబడుతుందని, కార్యక్రమం విజయవంతం చేసేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జీఎం రాం మోహన్, ఏజీఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మీనారాయణ, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, డీజీఎం సివిల్ వర ప్రసాద్, ప్రభాకర్, డీజీఎం ఏరియా వర్క్స్ షాఫ్ జితేందర్ సింగ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బంగారు సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

మరణించినా..ఇద్దరికి చూపునిచ్చాడు

- వృద్ధాప్యంతో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి మృతి
- మృతుని నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులు



నవతెలంగాణ-మంథని
కమాన్‌పూర్ మండల జూలపల్లి గ్రామానికి చెందిన బుద్దుల ఐలయ్య (85)అనే సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి,వృద్ధాప్యంతో మృతి చెందగా, అయిలయ్య నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపును ప్రసాధించవచ్చని, కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు,సదాశయ ఫౌండేషన్ జాతీయ గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణా రెడ్డి అవగాహన కల్పించారు. దీంతో స్పందించిన కుటుంబ సభ్యులు ఐలయ్య నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. టెక్నీషియన్ అరిఫ్ సహకారంతో సేకరించిన నేత్రాలను,హైదరాబాద్ లోని వాసన్ ఐ బ్యాంక్‌కు తరలించారు.ఇంటి పెద్దను కోల్పోయిన విషాదంలో కూడా ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి నేత్రదానం చేసిన మృతుని భార్య లక్ష్మి, కొడుకులు-కోడళు పర్శరాములు-కమల,తిరుపతి-లావణ్య, రవీందర్-శోభారాణి,కూతురు-అల్లుడు రేణుక-వెంకటస్వామిలను కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి,కార్యదర్శి నల్లవెల్లి శంకర్,సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ తదితరులు అభినందించారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండలం పారుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి శనివారం పురోహితులు సంతోష్ శర్మ, గౌడ సంఘం నాయకులుతో పాటు వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘ నాయకులు మాట్లాడుతూ గౌడ కులస్తులకు ఎంతో ఆరాధ్య దైవమైన ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణం చేపట్టడం గర్వంగా ఉందని, గుడి నిర్మాణానికి పార్టీలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఒడ్నాల రాజు, గౌడ సంఘం నాయకులు బోడ రత్నాకర్ గౌడ్, ఎల్లయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కుమార్ గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, సమ్మయ్య గౌడ్‌తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంపత్ తదితరులున్నారు.

నిషేధిత బీటీ-3 నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

- ముగ్గురు నిందితుల అరెస్ట్
- రూ.15లక్షల విలువచేసే 5 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు స్వాధీనం
- అరెస్ట్ వివరాలను వెల్లడించిన రామగుండం పోలీస్ కమిషనర్



వివరాలు వెల్లడిస్తున్న సీపీ ఎం. శ్రీనివాస్

నవతెలంగాణ-గోదావరిఖని:
నిషేధిత బీటీ-3 నకిలీ పత్తి విత్తనాలు సీపీ టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు శనివారం రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అరెస్ట్ వివరాలను తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ నేన్నాల్ మండలం బొప్పారం గ్రామంలోని కర్నకొండ చంద్రశేఖర్ తన ఇంటి ఆవరణలో నిషేధిత బీటీ-3 నకిలీ పత్తి విత్తనాలు అక్రమంగా నిల్వ చేసి అమాయక రైతులకు మాయమాటలు చెప్పి అమ్ముతున్నాడనే సమాచారం మేరకు సీపీ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సంజయ్, ఎస్సై లచ్చన్న, సిబ్బందిలతో కలిసి ఇంటి ఆవరణలో తనిఖీ చేయగా, సుమారు 15 లక్షల విలువైన 05 క్వింటాళ్ల ప్రభుత్వ నిషేధిత బీటీ-3 నకిలీ విత్తనాలు గుర్తించడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం అతడిని విచారించగ విత్తనాలు రజాక్ బైంసా, జానీ మందమర్రి అనేవారి వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసినట్లు, పత్తి విత్తనాలు సొల్లు పెద్దయ్య, ఏ.సురేష్ అక్రమంగా రవాణా చేసి తనకు అందించారని, ఈ పత్తి విత్తనాలు రైతులకు ఎక్కువ ధరకు అమ్ముకునేందుకు నిల్వ ఉంచినట్లు తెలిపారు.5 క్వింటాళ్లలలో సూరం దిలీప్, కల్లూరి వెంకటేశంలకు కూడా భాగం ఉందని, వీరిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. కర్నకొండ చంద్రశేఖర్, సూరం దిలీప్, కల్లూరి వెంకటేశంలను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వీరి వద్ద నుంచి ఒక మొబైల్‌ఫోన్ కూడా స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితులు నకిలీ పత్తి విత్తనాలను స్వాధీన పర్చుకొని, నిందితులను నేన్నాల్ పోలీస్ వారికి అప్పగించడం జరిగిందని తెలిపారు.



పట్టుకున్న నకిలీ విత్తనాలు

వానాకాలం పంట సీజన్‌కు సమృద్ధిగా విత్తనాలు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్
రాబోయే వానాకాలం పంట సీజన్‌కు మన జిల్లాలో సమృద్ధిగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, అన్ని రకాల పంటలకు సంబంధించి విత్తనాల స్టాక్ డీలర్ల వద్ద ఉందని, రైతులు అనవసరపు ఆందోళనలు చెందవద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో వానాకాలం విత్తనాల లభ్యతను వివరిస్తూ రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మన జిల్లాలో రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, వచ్చే వానాకాలం పంటకు ఎక్కడా విత్తనాల కొరత రాకుండా పటిష్ట చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో ఉన్న 353 విత్తన డీలర్ల ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు సరఫరా చేస్తున్నామని తెలిపారు.జిల్లాలో ప్రతి పంటకు సంబంధించి అవసరానికి మించి 50 శాతం అదనంగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ఎక్కడా విత్తనాల కొరత లేదని, ఎక్కడైనా విత్తనాల రవాణా, తదితర అంశాలలో చిన్న, చిన్న ఇబ్బందులు వచ్చి ఒకటి, రెండు రోజులు రైతులకు చేరడంలో ఆలస్యం కావచ్చని, విత్తనాల స్టాక్‌కు ఎక్కడ కొరత లేదని కలెక్టర్ తెలిపారు. పోలీసు శాఖ సహకారంతో నకిలీ విత్తనాల విక్రయాలపై గట్టి నిఘా ఏర్పాటు చేశామని, రైతులు ప్రభుత్వం గుర్తించిన లైసెన్స్ విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను



కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా బిల్లు రశీదు తీసుకోవాలని, సీల్డ్ ప్యాకెట్లను మాత్రమే రైతులు కొనుగోలు చేయాలని కలెక్టర్ సూచించారు. విత్తనాల లభ్యతపై రైతులకు ఉన్న అపోహలు తొలగించేందుకు కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని, రైతులకు అపోహలు సందేహాలు ఉంటే కాల్ సెంటర్ నెంబర్ 9573951060 కు ఫోన్ చేయాలని కలెక్టర్ కోరారు.

సింగరేణి సీఎండీ బలరాంకు ఐఐఐఈ పెర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు

- సింగరేణి సంస్థ కూడా అత్యుత్తమ పనితీరు అవార్డు బహూకరణ
- ముస్సోరిలో జాతీయ స్థాయి సీఈవోల సమావేశంలో ప్రధానం



నవతెలంగాణ-గోదావరిఖని:
సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాంకు జాతీయ స్థాయి ట్రిపుల్ ఐఈ (ఇండియన్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్) సంస్థ వారు ప్రతిష్టాత్మక పెర్ఫార్మెన్స్ ఎక్సెన్స్ అవార్డు 2024ను ప్రకటించారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ముస్సోరీలో శుక్రవారం రాత్రి జరిగిన 24వ జాతీయ స్థాయి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సమావేశంలో ఈ అవార్డును ప్రధానం చేశారు. సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరాం తరఫున డైరెక్టర్ ఆపరేషన్స్, పర్సనల్ ఎన్‌వికె.శ్రీనివాస్ ఈఅవార్డును స్వీకరించారు.

ఎన్.బలరాం సింగరేణి సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఉత్పత్తి, ఉత్పాదకతల పెంపునకు నిత్యం సమీక్షలు నిర్వహించారు. గనుల వారీగా లక్ష్యాల సాధనకు దిశా నిర్దేశం చేశారు. ఆయన చూపిన చొరవతో 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ తన చరిత్రలోనే అత్యధికంగా 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని, బొగ్గు రవాణాను సాధించి సరికొత్త రికార్డు నెలకొల్పింది. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ నుంచి జనరల్ మేనేజర్ (ఎంఎస్) టి.సురేష్ బాబు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్‌ఎన్ భాస్కర, డీజీఎం (ఐఈ) సిహెచ్ సీతారాంబాబు, ట్రిపుల్ ఐఈ గౌరవ కార్యదర్శి ఏవీవీ ప్రసాద్ రాజు పాల్గొన్నారు. సింగరేణి సంస్థలోని ఉద్యోగులు, అధికారుల సమష్టి కృషి వల్లనే లక్ష్యాలు సాధించగలిగామని, సింగరేణికి లభించిన అవార్డులు సింగరేణి సంస్థ ఉద్యోగులకు చెందుతాయని, ఈస్ఫూర్తితో మరింతగా పనిచేస్తూ ఉన్నత లక్ష్యాలు సాధించాలని సీఎండీ ఎన్.బలరాం ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

మండుతున్న కూరగాయల ధరలు

- కొనేందుకు జంకుతున్న సామాన్యులు



నవతెలంగాణ-మంథని
ఎం కొనేటట్టు లేదు... ఎం తినేటట్టు లేదు అనే చందంగా ఉంది. సామాన్యుడి పరిస్థితి... మార్కెట్‌లో కూరగాయల ధరలు అమాంతం పెరిగిపోవడంతో సామాన్యుడు కూరగాయలు కొనేందుకు జంకుతున్నాడు. కనీసం 5 వందల రూపాయలు తీసుకెళ్తే 5 కిలోల కూరగాయాలు ఇంటికి రావడం లేదని సామాన్యుడు అవేధన వ్యక్తం చేస్తున్నాడు. చాలీచాలని జీతాలలో కాలం వెళ్లదీస్తున్న సామాన్యుడి పరిస్థితి మరి దారుణంగా మారింది. ఓవైపు పప్పులు కొనలేని పరిస్థితి..కనీసం కూరగాయలు అయినా తినాలనుకుంటే వాటి ధరలు ఆకాశం అంటుతున్నాయి. టమాట కిలో 40 రూపాయలకు నుంచి దిగనంటుంది. పచ్చిమిర్చి వందకు చేరింది. కాకర రూ.100 రూపాయలతో కొరకొర చూపులు విసురుతుంది. బీర ,చిక్కుడు100 రూపాయలతో కత్తులు నూరుతున్నది. బీట్రూట్ అబ్బో క్యా రేటు?.అంటూ ముందుకు కదిలితే..ఎల్లి,అల్లం కంటతడి పెట్టిస్తున్నది. ఆకుకూరల ధరలు సైతం కనికరం చూపడం లేదు. ఎండల్లో కూరగాయల సాగుబడి తగ్గి పంటల ఉత్పత్తి లేని కారణంగా వినియోగదారుల డిమాండ్‌కు తగ్గట్టు స్టాక్ రాకపోవడంతో మంథనిలో కూరగాయల ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ప్రధానమైన అన్ని రకాల కూరగాయల ధరలు కేజీకి రూ.80నుండి100 రూపాయల వరకు పలుకుతుండడం,కనీసం పావు కేజీ కొందామన్న రూ.30వరకు చెల్లించాల్సి వస్తుందని వినియోగదారులు వాపోతున్నారు. మల్హర్ మండలంతో పాటు మంథని డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుండి రైతులు కూరగాయలను తీసుకుని వచ్చి మంథని మార్కెట్‌లో విక్రయిస్తారు. కూరగా యల సాగు తగ్గుముఖం పట్టడంతో కరీంనగర్,గోదావరిఖని ఇతర జిల్లాల నుంచి తదితర పట్టణాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొనడంతో దళారులు ఇష్టారాజ్యంగా అధిక ధరలకు విక్రయిస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు. మరోవైపు కంది,మినప, పెసర,శనగ,పప్పు ధరలు సామాన్యుడి ఆశలపై నీళ్లు చల్లుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుని సామాన్యుడికి అందుబాటులో కూరగాయలు, నిత్యావసర ధరలు అదుపులో పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని మంథని ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

నేత్రదానం..

నవతెలంగాణ-గోదావరిఖని:
వడదెబ్బతో చనిపోయి ఇద్దరికీ చూపునిచ్చాడు ఓ యువకుడు. పుట్టెడు దు:ఖంలోనూ ఆయన కుటుంబ సభ్యులు నేత్రాలను దానం చేసి ఉదారత చాటుకున్నారు. ఎన్టీపీసీలోని అన్నపూర్ణ కాలనీకి చెందిన ఈదునూరి కిషోర్ (37) శుక్రవారం కొండగట్టు దేవస్థానంకు వెళ్లడం కోసం హనుమాన్ మాలధారణ భక్తులతో కలిసి కాలి నడకన బయలుదేరారు. ధర్మారం మండలం రాజారాంపల్లి గ్రామ సమీపంలోకి చేరుకోగానే ఎండదెబ్బతో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. వెంటనే గోదావరిఖనిలోని జీజీహెచ్ ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందాడు. కిషోర్ నేత్రాలను దానం చేస్తే, మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ అవగాహన కల్పించారు.మృతుని తల్లిదండ్రులు ఉమ్మయ్య, శంకరమ్మ, సోదరులు అశోక్, కిరణ్, సోదరి లలిత, బావ శంకర్ వెంటనే కిషోర్ నేత్రాలను దానం చేయడానికి అంగీకారం తెలిపారు. సమాచారం తెలుసుకున్న సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి సూచనతో, శనివారం ఎల్వి ప్రసాద్ ఐబ్యాంకు టెక్నీషియన్ నరేందర్ సహకారంతో ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కేఎస్.వాసు, పట్టణ కార్యదర్శి బోళ్ల చంద్రశేఖర్, ప్రతినిధి అనుమాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించారు. నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులను ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సీహెచ్.లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడు సానా రామకష్ణా రెడ్డి, సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, తదితరులు అభినందించారు.



ఈదునూరి కిషోర్ (ఫైల్‌ఫొటో)

అన్నదాన కార్యక్రమం



నవతెలంగాణ-సుల్తానాబాద్
సుల్తానాబాద్ పట్టణానికి చెందిన యువ సంకల్ప ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పద్మశాలి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ నిశాంత్ పుట్టినరోజు సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ మా యువ సంకల్ప ఫౌండేషన్ వెన్నుముకగా వ్యవహరిస్తున్న నిశాంత్ పుట్టినరోజు ప్రతి సంవత్సరం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటున్న వ్యక్తి తుమ్మ నిశాంత్ అని ఎవరికీ ఆపద ఉన్న వారి భుజం తట్టి నిలిచే వ్యక్తి నిశాంత్ అని ఆయన పుట్టినరోజును దివ్యాంగుల మధ్యన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని పుట్టినరోజులు అంటే ఎలాంటి అంగులు ఆడంబరాలు చేసుకోకుండా ఆకలితో కడుపునిండా అన్నం పెడితే పుణ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోశాధికారి. తుమ్మ వెంకటేశం, ఆషాడపు క్రాంతి కుమార్, దేశెట్టి రమేష్, వెనగంటి వరుణ్ తేజ్,భగవాన్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

నవతెలంగాణ-సుల్తానాబాద్
శుక్రవారం సుల్తానాబాద్ పట్టణంలోని రాజీవ్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇందిరానగర్‌కు చెందిన నసీమా తీవ్ర గాయాలయ్యాయి, వెంటనే కరీంనగర్ ఆసుపత్రి తరలించగా కరీంనగర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలు పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది.

ఎరువుల దుకాణంలో ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-పెద్దపల్లిటౌన్
పెద్దపల్లి పట్టణంలోని శాంతినగర్‌లో గల గ్రోమోర్ ఎరువుల దుకాణాన్ని శనివారం పెద్దపల్లి వ్యవసాయ అధికారిని అలివేణి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలోని విత్తన ప్యాకెట్లు, రికార్డులను పరిశీలించారు. అనంతరం అలివేణి మాట్లాడుతూ మండలంలో విత్తనాల కొరత లేదని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచన మేరకు మంచి విత్తనాలను కొనుగోలు చేయాలని అన్నారు. నల్లరేగడి భూములలో పత్తి దిగుబడి ఎక్కువగా వస్తుందని, రసాయన ఎరువులను తగ్గించి, పచ్చి రొట్ట ఎరువులు లేదా జీవన ఎరువులను వాడాలని సూచించారు. పచ్చి రొట్ట ఎరువులు, జీవన ఎరువులు వాడటం వల్ల భూసారం పెరిగి, పెట్టుబడి తగ్గుతుందని, దిగుబడి పెరుగుతుందని అన్నారు.

అస్తవ్యస్తంగా ఎస్సారెస్పీ కాలువ

- పిచ్చి మొక్కలతో నిండిన వైనం
- కాలువకు గండ్లు పడినా పట్టించుకోని అధికారులు



ఎస్సారెస్పీ కాలువలో పెరిగిన పిచ్చి మొక్కలు

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండలం సర్వారం గ్రామం నుంచి మైదంబండ, పోతారం, హరిపురం, కేశనపల్లి, ముత్తారం, అడవీ శ్రీరాంపూర్ వరకు విస్తరించున్న ఎస్సారెస్పీ కాలువ అస్తవ్యస్తంగా మారింది. కాలువ మొత్తంగా పిచ్చి మొక్కలు, చెత్తా చెదారంతో నిండిపోయింది. హరిపురం వద్ద కాలువకు గండి పడ్డ కారణంగా ఆయ కట్టు చివరి వరకు సాగునీరు అందని పరిస్థితులు ఎదురవుతున్నాయి. దీంతో రైతులు సాగు సమయంలో నీటి కోసం ఇక్కట్లు పడుతున్నారు. సాగుకు సన్నద్ధమవుతున్న తరుణంలో ఎస్సారెస్పీ కాలువ అస్తవ్యస్తంగా ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలులోని పిచ్చి మొక్కలు, చెత్తా చెదారం తొలగించి గండ్లు పడిన చోట మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు.



హరిపురం వద్ద కాలువకు పడ్డ గండి

హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-ముత్తారం:
హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ముత్తారం మండలం ఓడేడు, ముత్తారం, అడవీ శ్రీరాంపూర్, కేశనపల్లి, లక్కారంతోపాటు పలు గ్రామాల్లో గల హనుమాన్ ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో ఎంపీటీసీ గీతారాణి బాలాజీ దంపతులు హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు పండ్లు పంపిణీ చేశారు.అలాగే మండలంలోని పలు గ్రామాల్లో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.స్వామివారి మూలవిరాట్‌ను వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చి పూజలు, అభిషేకాలు చేయించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

మంత్రి పొన్నంకు ఘన స్వాగతం..

నవతెలంగాణ - కరీంనగర్

అమెరికా పర్యటన పూర్తి చేసుకొని శనివారం హైదరాబాద్‌కు విచ్చేసిన రాష్ట్ర రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పడాల రాహుల్, యువజన కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఫహాద్, అనిల్ ముదిరాజ్, నియోజవర్గ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, జిల్లా బృందం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


మంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

మండల అధ్యక్షుడు ఇంగిలే రామరావు

నవతెలంగాణ - ఇల్లందకుంట



అనేకమంది తెలంగాణ ఉద్యమకారులు, తెలంగాణ ప్రజలు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటాలు చేస్తే వారి ఆత్మ గౌరవాన్ని గౌరవించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ద్వారానే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు అన్నారు. జూన్ 4న రాబోయే ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ కూటమి ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఎగరేపోతుందని అన్నారు. కరీంనగర్ ఎంపీగా వెలిచాల రాజేందర్‌రావు భారీ మెజారిటీతో గెలుస్తారని అన్నారు. ఇల్లందకుంట దేవస్థానం అభివృద్ధి కోసం రెండు లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చినందుకు మండల ప్రజల పక్షాన వెలిచాల రాజేందర్‌రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఇల్లందకుంట దేవస్థానంలో ఘనంగా హనుమాన్ జయంతి

భారీగా తరలివచ్చిన భక్తులు





నవతెలంగాణ - ఇల్లందకుంట

అపర భద్రాద్రిగా పేరుగాంచిన మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భారీ ఎత్తున భక్తులు ఆలయానికి భక్తులు వచ్చారని ఆలయ కార్యనిర్వహణ అధికారి కందుల సుధాకర్ తెలిపారు. 2500 మంది సీతారాముల ఆలయంలో మాల విరమణ చేసినట్లు తెలిపారు. సుమారు పదివేల మంది మొక్కలు చెల్లించుకున్నారని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు సుధాకర్ తెలిపారు. హనుమాన్ జయంతి ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించినందుకు ఆలయ అర్చకులకు, ఆలయ సిబ్బందికి ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.

పరీక్షకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ - కరీంనగర్

ఈ నెల 3నుంచి పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్ష రాయబోయే విద్యార్థుల తల్లిదండ్రులు, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు సకాలంలో పరీక్షకు విధిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షకు హాజరు కావాలని, పరీక్షకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడమైనదని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ - హుజురాబాద్



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని అహల్యనగర్‌లో నివాసం ఉంటున్న ముగ్దంపురం అనిల్ కుమార్ (33) పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల కథనం మేరకు.. హుజురాబాద్‌లోని ఒక దుకాణంలో పనిచేస్తున్న అనిల్ కుటుంబ కలహాలతో క్షణికావేశంలో రెండు రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. కరీంనగర్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతు పరిస్థితి విషమించి శుక్రవారం రాత్రి మృతిచెందాడు. మృతుడికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నారుమల్ల కు సిద్ధమవుతున్న రైతులు



నవతెలంగాణ - హుజురాబాద్

ఎర్రగాలు వేయడానికి రైతులు నారుమడిని సిద్ధం చేస్తున్నారు. ఎర్లీ క్రాప్‌లో భాగంగా హుజురాబాద్ మండలంలోని పలువురు రైతులు సన్నరకం విత్తనాలను వేయడానికి నారుమడిని సిద్ధం చేస్తున్నారు. హుజురాబాద్ మండలంలో 25వేల ఎకరాలు సాగు అవుతుండగా ఎర్రగాలులో మాత్రం 10శాతం మాత్రమే రైతులు వేస్తారు. మండలంలో సుమారు 1500 ఎకరాలలో సాగు చేస్తారు. ఎక్కువ శాతం రైతులు సన్నరకం వేస్తుండగా కొద్దిమంది మాత్రం దొడ్డు రకం విత్తనాలను నాటుతున్నారు. ఈ సమయంలో పొలాలలో ఉన్న కొయ్యకాలను చాలామంది రైతులు కాలుస్తున్నారు. దీనివల్ల అనేక ప్రమాదాలు ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు వివరిస్తున్నారు. ఇవి కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం పేరగడమే కాకుండా కులాలలో ఉన్న పైపులు వైర్లు సైతం మంటల్లో కాలిపోయి ఆస్తి నష్టం జరుగుతుంది. కొయ్యకాలను కాల్చకుండా వాటిని అదే మడిలో కలియ దున్నడం వల్ల పొలానికి బలం వస్తుందని వారు అంటున్నారు. కొంతమంది రైతులు జీలుగు విత్తనాలను తమ పొలాల్లో వేస్తున్నారు. జీలుగు వల్ల పొలానికి జీవ సంబంధ ఎరువు లభించినట్లు అవుతుంది. రైతులు విస్తృత ప్రయోజనాలను ఆలోచించి కొయ్యకాలను కాల్చరాదని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. సన్న రకం నాటు వేసే రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు సలహాలు పాటిస్తే ప్రయోజనం ఉంటుందని, ఇంతేకాక యాజమాన్య పద్ధతులను పాటించాలని కోరుతున్నారు.

కరీంనగర్‌లో 70కిలోల గంజాయి స్వాధీనం

ముగ్గురిపై కేసు


అరెస్టు చూపుతున్న పోలీసులు



నవతెలంగాణ - కరీంనగర్ క్రైమ్

కరీంనగర్ వన్‌టౌన్ పోలీసులు శనివారం బైపాస్ వద్ద భారీగా గంజాయిని పట్టుకున్నారు. వాహన తనిఖీల్లో ఏపీ 31 బీహెచ్ 2925 నెంబర్ గల స్విఫ్ట్ కారులో 70 కిలోల గంజాయి గుర్తించినట్లు కరీంనగర్ టౌన్ ఏసీపీ నరేందర్ తెలిపారు. కారులో ఉన్న ముగ్గురి నిందితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా ఒడిశా నుండి మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు తెలిపారన్నారు. నిందితుల్లో ఇద్దరు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు కాగా ఒకరు మహారాష్ట్రకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. ఏ-1 విశాఖ జిల్లా కొమ్మాదికి చెందిన రామకృష్ణ, ఏ-2 కాకినాడ జిల్లా కిర్లంపూడికి చెందిన దొడ్డి మణికంఠ, ఏ-3 మహారాష్ట్ర జిల్లా పబ్బని భీమ్‌నగర్‌కు చెందిన ధర్మేంద్ర కుమార్ అలియాస్ సల్మాన్ అన్సారీగా గుర్తించి వారిపై ఎన్‌డీపీఎస్ యాక్ట్ 1985 ప్రకారం 8(సీ) ఆర్/డబ్ల్యూ 20(ఎ) (ii)(సీ) సెక్షన్ల కింద కేసు నమోదు చేసారు. ఈ గంజాయి పట్టివేతకు కృషిచేసిన వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ సరిలాల్, ఎస్ఐ స్వామితో పాటు సిబ్బందిని టౌన్ ఏసీపీ అభినందించారు.

ఎస్‌యూలో అవినీతిపై విచారణ చేయించాలి

కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సంఘం అధ్యక్షుడు డాక్టర్ పెంచాల శ్రీనివాస్

నవతెలంగాణ - భగత్‌నగర్

శాతవాహన యూనివర్సిటీలో జరిగిన అవినీతి, అవకతవకలపై విచారణ జరిపించాలని కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సంఘం అధ్యక్షుడు డాక్టర్ పెంచాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం శాతవాహన విశ్వవిద్యాలయ ఇన్‌చార్జి ఉపకులపతి సురేంద్రమోహన్‌ను కలిసి సిబ్బంది సమస్యలతో సహా, యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలకుపై ఫిర్యాదు చేశారు. మే 31న పరిపాలన భవనంలో మాయమైన ఫైళ్లపై సీసీ కెమెరాల రికార్డు పరిశీలించి విచారణ చేపట్టాలని కోరారు. అనంతరం పెంచాల శ్రీనివాస్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా నియమించిన ఫైనాన్సు ఆఫీసర్ ఎం.రవీందర్‌ను తొలగించి నిధులను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయంలోని పలు అవినీతి అధికారుల కార్యకలాపాలపై విచారణ, అక్రమ నియామకాలు, అక్రమ ప్రమోషన్లు, 12-బి తప్పుడు నివేదిక, బిల్డింగ్ నిర్మాణంలో అవకతవకలు, పరీక్ష జవాబు పత్రాల స్కానింగ్‌లో అవినీతి లాంటి పలు సమస్యలని ఇన్‌చార్జి వీసీ దృష్టికి తీసుకురాగ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.


ఇన్‌చార్జి వీసీ సురేంద్రమోహన్‌ను కలిసి సమస్యలను వివరిస్తున్న పెంచాల శ్రీనివాస్


యూనివర్సిటీ గేట్ బయటే పాత్రికేయులను అడ్డగించిన సెక్యూరిటీ

మీడియాను అడ్డుకున్న సిబ్బంది

శాతవాహన యూనివర్సిటీలో జరుగుతున్న అవకతవకలపై వస్తున్న ఆరోపణలపై సంబంధిత అధికారుల వివరణ కోరేందుకు మీడియా ప్రతినిధులు యూనివర్సిటీకి వెళ్లగా సిబ్బంది అడ్డగించారు. వారికి లోపలికి అనుమతి లేదని తెలిపారు. దీనిపై సెక్యూరిటీ ఇన్‌చార్జిని వివరణ కోరగా వీసీ ఆదేశాలతోనే అనుమతించడం లేదని తెలిపారు.

'ఎమ్మెల్యే కవ్వంపల్లిని విమర్శిస్తే ఖబర్దార్'

నవతెలంగాణ - మానకొండూర్

మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను విమర్శిస్తే ఊరుకునేది లేదని, ఖబర్దార్ అంటూ బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు కొండ్ర సురేష్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులు కనుకుంట్ల అభిలాష్, అడప శ్రీనివాస్‌కు లేదన్నారు. మానకొండూరు చెరువు కట్ట అభివృద్ధి పేరుతో కోట్లాది రూపాయలను బీఆర్ఎస్ నాయకులు దండుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో మానకొండూరు మండలంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను వందరోజుల్లో నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఇక ముందు ఎమ్మెల్యే కవ్వంపల్లిని, కాంగ్రెస్ పార్టీ నేతలపై బీఆర్ఎస్ నాయకులు విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సమావేశంలో కాంగ్రెస్ యూత్ నాయకులు బుర్ర శ్రీకాంత్, సహదేవ్, నల్ల శ్రీనివాస్, కనుకుంట్ల అజయ్, కనకం రాజేష్, నాగరాజ్, బుర్ర అజిత్, కార్తీక్, సుభాష్, మనోహర్,తిరుపతి, సాయిచరణ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సురేష్

టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ ఆదర్శనగర్ శివాలయం, శ్రీరాజరాజేశ్వర శ్రీఅభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి మహోత్సవం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ కార్పొరేటర్, వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్ దంపతులు పాల్గొని పూజారి విశ్వపతి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు మెతుకు కనకయ్య, కార్యదర్శులు భూమిరెడ్డి, ఓం మల్లయ్య, రమణ మనోహర్, మహిళా కమిటీ సభ్యులు జయలక్ష్మి, స్వాతి, సుజాత, శ్రీవేణి, లత, వినోద, సరిత, వీణ, రమ, భారతి, సుజాత పాల్గొన్నారు.



'శ్రీ చైతన్య' అధ్యాపకురాలికి డాక్టరేట్


అధ్యాపకురాలుని అభినందిస్తున్న రమేష్‌రెడ్డి

నవతెలంగాణ - తిమ్మాపూర్

మండలంలోని శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ కళాశాలలో మ్యాథమెటిక్స్ విభాగంలో అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తున్న ఉషాభవానికి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టాను అందించినట్లు కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.."ఎక్సిస్టెన్సీ ఆఫ్ ఫిక్స్ పాయింట్ తీరం ఫర్ వేరియస్ కాంట్రాక్టివ్ మ్యాపింగ్ ఇన్ మెట్రిక్ స్పేసెస్ విత్ అప్లికేషన్స్' అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ పట్టాను అందజేసినట్లు చెప్పారు. ఈ పరిశోధనను నల్గొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం గైడ్ డాక్టర్ ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా అధ్యాపకురాలికి కళాశాల చైర్మన్ రమేష్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎ.ప్రసాద్ రాజు, విభాగాధిపతి గుర్రం శ్రీనివాస్, అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.

మహా అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట పట్టణం 24వ వార్డులోని శ్రీ సంజీవని ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. అభిషేక కార్యక్రమం, హనుమత్ మహాయాగం అనంతరం వార్డు కౌన్సిలర్ సాయిని రమకుమార్‌స్వామి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, టీపీసీసీ ప్రచార కమిటీ మెంబర్ సాయిని రవి, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవం

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట మున్సిపాలిటీ మారుతి నగర్‌లోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలను ఆలయ కమిటీ అధ్యక్షుడు పొనగంటి మల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొత్తపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో శేషం వరప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ తరఫున జమ్మికుంట రైల్వే స్టేషన్ దగ్గర వాయుపుత్ర హనుమాన్ గుడిలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అన్ని దేవాలయాల్లో ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో మామిడి ఐలయ్య, రాజేందర్, వట్టపెల్లి ప్రకాష్, శెట్టి రాజమౌళి, బొద్దుల రవీందర్, సుబ్బారావు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సజ్జద్ అలీ

నవతెలంగాణ - జమ్మికుంట

యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జమ్మికుంటకు చెందిన సజ్జద్ అలీని నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బీవి శ్రీనివాస్ నియామక ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా సజ్జద్ అలీ మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి ఎన్ఎస్‌యూఐ కార్యకర్తగా, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా, కాంగ్రెస్ పార్టీకి నికార్సైన కార్యకర్తగా పనిచేస్తున్నానని తెలిపారు. తన పనిని గుర్తించి యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించడం చాలా సంతోషకరమని తెలిపారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పదవులు అందుతాయని, అధిష్టానం గుర్తిస్తుందని తెలిపారు. తన నియామకానికి కృషిచేసిన ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీవి శ్రీనివాస్, స్టేట్ ప్రెసిడెంట్ శివసేనారెడ్డి, మజీద్ ఖాన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎరువు అమ్మకంతో రాగంపేట జీపీకి ఆదాయం


ఎరువును అమ్మి రసీదును అందజేస్తున్న ఎంపీఓ, సెక్రెటరీ

నవతెలంగాణ - చొప్పదండి

మండలంలోని రాగంపేట గ్రామంలో యూనిసెఫ్ బృందం సభ్యులు శనివారం కంపోస్ట్ షెడ్డును పరిశీలించారు. గ్రామంలో క్వింటల్ ఎరువును అమ్మగా రూ.1500 ఆదాయం పంచాయతీకి సమకూరింది. అనంతరం రేవెల్లె, పెద్దకుర్మపల్లె గ్రామాలలో కంపోస్ట్ షెడ్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాలరావు, ఎంపీఓ రాజగోపాల్‌రెడ్డి, యూనిసెఫ్ కోఆర్డినేటర్ కిషన్‌స్వామి, రమేష్, వేణు, పంచాయతీ సెక్రెటరీ శ్రీకాంత్ పాల్గొన్నారు.